# శ్రీ మహావాక్య రత్న ప్రభావళి

## శ్రీ వెంపటి అమ్మన్నశాస్త్రి

(శ్రీ సదానందేంద్ర సరస్వతీ స్వామి)

సంపాదకులు :

**వెంపటి విశ్వేశ్వర రావు**

**డా॥ హరి శివ కుమార్**

1988



సంస్కరణ, శ్రీముఖము, అనుబంధములు, పునర్ముద్రణ :

**నారాయణ**


**శ్రీ సీతారామ సేవాసదన్**

మంథని.

<table>
<tr><td>1.</td><td>8<br>ప్రకృతులు</td><td colspan="2">1<br>ప్రకృతి</td><td colspan="2">2<br>బుద్ధి</td><td colspan="2">3<br>అహంకారము</td><td colspan="2">4<br>శబ్దము</td><td colspan="2">5<br>స్పర్శ</td><td colspan="2">6<br>రూపము</td><td colspan="2">7<br>రసము</td><td colspan="2">8<br>గంధము</td></tr>
<tr><td>2.</td><td>16<br>వికారములు</td><td>1<br>మనస్సు</td><td>2<br>చెవులు</td><td>3<br>చర్మము</td><td>4<br>కన్నులు</td><td>5<br>నాలుక</td><td>6<br>ముక్కు</td><td>7<br>ముఖము</td><td>8<br>చేతులు</td><td>9<br>కాళ్లు</td><td>10<br>జనన ఇంద్రియములు</td><td>11<br>పీఠము</td><td>12<br>ఆకాశము</td><td>13<br>వాయు</td><td>14<br>తేజము</td><td>15<br>నీరు</td><td>16<br>భూమి</td></tr>
<tr><td>3.</td><td>పురుషుడు</td><td colspan="16">పురుషుడు<br>శుద్ధ చైతన్య అవ్యయ స్వరూపము</td></tr>
</table>

**పురుషుడు మరియు 24 తత్త్వములు**

## బ్రహ్మవిద్య-ఉపనిషత్తులు-వ్యాఖ్యాతలు-ఆచార్యులు

బ్రహ్మ విద్యను దర్శించి, వ్యవస్థీకరించి, బోధించిన పురాతన ఆచార్యులు కాశకృత్స్న, ఔడులోమి, బాదరి, బాదరాయణ, ఆశ్మరథ్య, కార్ష్ణాజిని, జైమిని, ఆత్రేయ మొదలైన ఆచార్యులు. వారు నిర్గుణ, నిర్గుణ–సగుణ, సగుణ బ్రహ్మతత్త్వాన్ని మనకు తెలియచేసిన వేదాంత మార్గ నిర్మాతలు.

ముక్తికోపనిషత్తులో శ్రీరామచంద్రుల వారు ఇలా అన్నారు. "ఆంజనేయా ! ముముక్షువులు జీవన్ముక్తులగుట కొరకు మాండూక్యోపనిషత్తు ఒకటయే చాలును. అప్పటికిని జ్ఞానసిద్ధి కలుగనిచో మొదటి పది ఉపనిషత్తులు పఠించవలెను. ఇంకను మొదటి 32 ఉపనిషత్తులు అధ్యయనము, అభ్యాసము వలన సర్వబంధ విముక్తి కలుగును. మొత్తము 108 ఉపనిషత్తుల వలన విదేహముక్తి కలుగును.

శ్రీ గౌడపాదాచార్యుల వారు మాండూక్యోపనిషత్తు పై కారిక వ్రాసినారు. శ్రీ ఆది శంకరాచార్యుల వారు దశోపనిషత్తులపై, ఐదు రుద్ర ఉపనిషత్తులపై, నృషింహతాపినీ ఉపనిషత్తులపై వ్యాఖ్యానము చేసినారు. శ్రీ శంకరానందులవారు, సదాశివ బ్రహ్మేంద్రులవారు, స్వయం ప్రకాశానందులవారు 32 ఉపనిషత్తులపై మరియు శ్రీ విద్యారణ్య స్వాముల వారు 108 ఉపనిషత్తులపై వ్యాఖ్యానము చేసినారు.

శ్రీ రామచంద్రుల వారు తమ మహాభక్తుడైన ఆంజనేయుల వారికి జ్ఞానవైరాగ్యమందించునవి, వాసనాత్రయమును మసిచేయునవి అయిన 108 ఉపనిషత్తుల గూర్చి భోదించినారు. వాని వివరములు ముక్తికోపనిషత్తులో గలవు.

ఆ 108 ఉపనిషత్తుల నుండి 1008 మహావాక్యములను రత్నములను ఏరి పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ రామచంద్రేంద్ర సరస్వతి వారు "మహావాక్య రత్నావళి"గా కూర్చినారు. వేదాంత తత్వమును వెలిగింపచేయు ఆ మహావాక్య రత్నావళికి శ్రీ సదానందేంద్ర సరస్వతి వారు (శ్రీ వెంపటి అమ్మన్న శాస్త్రి గారు) ప్రకాశమానమైన "మహావాక్య రత్న ప్రభావళి" అనే అద్భుత వ్యాఖ్య వ్రాసినారు.

ఈ అనుబంధములలో 108 ఉపనిషత్తుల అన్నింటి సారసంగ్రహ లఘువాక్య మీకు అందించునందులకు ఆనందము అనుభూతి అవుతున్నది.

నమస్తే

**నారాయణ**

# మహావాక్య రత్నావళి సర్వ ప్రకరణ సార మహావాక్యములు

**1. విధి వాక్య ప్రకరణము**

*(3) 1.3. ఆత్మావా అరే ద్రష్టవ్య శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః (10.బృహదారణ్యక-అ 4-4)

*గమనిక : ఈ ఉపనిషత్తులు/వాక్య సంఖ్యలు ప్రార్థనా గాన ప్రచార సంఘము వారి ఉపనిషత్ కల్పతరువు ప్రకారము వున్నాయి. కొన్ని చోట్ల ఇవి శ్లోక సంఖ్యలు కాక, పేరా (Paragraph) సంఖ్యలు కావచ్చును.

**2. బంధమోక్ష వాక్య ప్రకరణము**

*(78) 2.12. మమేతి బధ్యతే జంతుర్నిర్మమేతి విముచ్యతే (61.మహా-అ 4-13)

**3. అవిద్యన్నిందా వాక్య ప్రకరణము**

*(100) 3.3. కర్తృత్వాద్యహంకార భావనారూఢో మూఢః (34.నిరాలంబ-10)

**4. జగన్మిథ్యా వాక్య ప్రకరణము**

*(143) 4.25. గగనే నీలిమాసత్త్వే జగత్సత్యం భవిష్యతి (37.తేజోబిందు-అ 6-76)

(144) 4.26. మాసాత్పూర్వం మృతో మర్త్యోహ్యాగతశ్చే జ్జగద్భవేత్ (37.తేజోబిందు-అ 6-80)

**5. ఉపదేశ వాక్య ప్రకరణము**

*(152) 5.1. స య ఏషోఽణిమైతదాత్మ్య మిదం సర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో (9.ఛాందోగ్య)

*(155) 5.4. తత్త్వమసి త్వంతదసి (59.పైంగల-అ 3-1)

**6. జీవబ్రహ్మైక వాక్య ప్రకరణము**

*(211) 6.6. అహం బ్రహ్మాస్మి (10.బృహదారణ్యక-3-4-1)

*(233) 6.28. సకారః ఖేచరీ ప్రోక్తః త్వంపదంచేతి నిశ్చితం

*(234) 6.29. హకారః పరమేశ స్స్యాత్ తత్పదంచేతి నిశ్చితం (46.యోగచూడామణి-18)

**7. మనన వాక్య ప్రకరణము**

*(248) 7.5. యథా ఫేనతరంగాది సముద్రా దుత్థితం పునః

*(249) 7.6. సముద్రే లీయతే తద్వ జ్జగన్మయ్యను లీయతే (90.దర్శన 10-1)

**8. జీవన్ముక్తి వాక్య ప్రకరణము**

*(378) 8.96. యస్య నాహంకృతో భావో బుద్ధిర్యస్య నలిప్యతే

*(379) 8.97. కుర్వతోఽకుర్వతోవాఽపి సజీవన్ముక్త ఉచ్యతే (98.వరాహ-అ 4-4)

**9. స్వానుభూతి వాక్య ప్రకరణము**

*(428) 9.27. కేవలాఖండబోధోఽహం స్వానందోఽహం నిరంతరః (సామ; 74-కుండిక)

*(429) 9.28. సత్యంజ్ఞానమనంతం యత్పరం బ్రహ్మాహమేవ తత్ (98.వరాహ 3-1)

**10. సమాధి వాక్య ప్రకరణము**

*(520) 10.1. జీవాత్మపరమాత్మైక్యావస్థా త్రిపుటిరహితా పరమానందస్వరూపా శుద్ధచైతన్యాత్మికా సమాధిః (58.శాండిల్య-అ 1-40)

# మహావాక్య రత్నావళి సర్వ ప్రకరణ సార మహావాక్యములు

*(3) **1.3.** ఓ మైత్రేయీ ! ఆత్మయే మిథ్యారూప జగన్నిరసన పూర్వకమగు జ్ఞానదృష్టిచే చూడ దగినది, వేదాంత వాక్యములచే వినదగినది, యుక్తులచే మననము చేయదగినది, ధ్యానముచే పొందదగినది. *(విధి వాక్యము)*

---

*(78) **2.12.** మనుష్యుడు నాదియని బంధింపబడుచున్నాడు, నాదికాదని బంధము నుండి విడువబడుచున్నాడు. మమకారముచే జీవుడు అగును. మమకారము లేకపోవుట చేత అద్వితీయమైన పరమాత్మ యగును. *(బంధమోక్ష వాక్యము)*

---

*(100) **3.3.** చేయుట మొదలగు పనులందు నేనను వృత్తిపైని ఎక్కినవాడు మూఢుడు. *(అవిద్యన్నిందా వాక్యము)*

---

*(143) **4.25.** ఆకాశమందు నీలిమ యొక్క యునికి గలుగు చుండగా జగత్తు కాలత్రయ మందు బాధింపబడనిది కాగలదు. నెలదినములకు ముందు చనిపోయిన మనుష్యుడు వచ్చినవాడగునేని జగత్తు కాలత్రయమందు బాధింపబడనిది అగును (జగత్తు మిథ్యయగుట) *(జగన్మిథ్యా వాక్యము)*

---

*(152) **5.1.** ఎవడు ఈ యణుస్వరూపుడో (అణు ధర్మము, అణిమ-జగత్తునకు కారణ స్వరూపుడే యీ యణు రూపుడైన ఈ యాత్మ)వాడే సద్రూపమైన బ్రహ్మము. ఈ ప్రపంచమంతయును ఈ ఆత్మస్వరూపమే. ఆ బ్రహ్మము కాలత్రయమందు బాధింపబడనిది, ప్రత్యగాత్మ. ఓ శ్వేతకేతూ! ఆబ్రహ్మము నీవు అగుచున్నావు.

*(155) **5.4.** ఆ పరబ్రహ్మము నీవు అగుచున్నావు, నీవు ఆ పరబ్రహ్మము అగుచున్నావు. *(ఉపదేశ వాక్యము)*

---

*(211) **6.6.** నేను బ్రహ్మము అగుచున్నాను.

*(233) **6.28.** హృదయకాశమున పక్షివలె దిరుగునని చెప్పబడు సకారము జీవుడు, త్వం పదమని నిశ్చయింపబడినది.

*(234) **6.29.** హకారము బ్రహ్మము యగును. తత్పదమని (హకారము) నిశ్చయింపబడినది. *(సోఽ హం=నేను బ్రహ్మము అగుచున్నాను.) (జీవబ్రహ్మైక్య వాక్యము)*

---

*(248) **7.5.** ఏ ప్రకారము సముద్రము నుండి పుట్టిన నురుగు, కెరటము మొదలైనవి మరల

*(249) **7.6.** సముద్రమునందు లయించుచున్నవో అట్లే (నాయందు పుట్టిన) జగత్తు నాయందు లయించుచున్నది. *(మనన వాక్యము)*

---

*(378) **8.96.** కర్మను చేయుచున్నట్టియు, కర్మమును చేయనట్టియు ఎవని యొక్క భావము

*(379) **8.97.** అహంకారము లేనిదగునో, ఎవని యొక్క బుద్ధి కర్మలచే నంటబడదో వాడు జీవన్ముక్తుడని చెప్పబడుచున్నాడు. *(జీవన్ముక్తి వాక్యము)*

---

*(429) **9.28.** నేను కేవలము నఖండమైన జ్ఞానమునే, నేను పరమానందస్వరూపుడను, అంతరము లేనివాడను. ఏది సత్యజ్ఞానానంతమైన పరబ్రహ్మమో, ఆ పరబ్రహ్మమే నేను. *(స్వానుభూతి వాక్యము)*

---

*(520) **10.1.** జీవాత్మపరమాత్మలిర్వురకు నైక్యమగు నవస్థయు-ధ్యానము, ధ్యేయము, ధ్యాత యను త్రిపుటిలేనిదియు-ఉత్కృష్టానందమే స్వరూపముగా గలదియు, శుద్ధచైతన్య స్వరూప మైనదియు సమాధి యనబడును. *(సమాధి వాక్యము)*

**11. నానాలింగ స్వరూప వాక్య ప్రకరణము**

*(570) 11.1. శ్రోత్రస్య శోత్రం మనసో మనో యద్వాచోహ వాచం స ఉ ప్రాణస్య ప్రాణః (2.కేన-1.2)

---

**12. పుంలింగ స్వరూప వాక్య ప్రకరణము**

*(603) 12.2. నాంతః ప్రజ్ఞం నబహిః ప్రజ్ఞం నోభయతః ప్రజ్ఞం నప్రజ్ఞానఘనం
నప్రజ్ఞం నాప్రజ్ఞాం అదృశ్య మవ్యవహార్య మగ్రాహ్య మలక్షణ
మచింత్య మవ్యపదేశ్య మైకాత్మ ప్రత్యయసారం ప్రపంచోపశమం
శాంతం శివమద్వైతం చతుర్థం మన్యన్తే స ఆత్మ స విజ్ఞేయః
(6.మాండూక్య-7, రామోత్తరతాపనీ, నృసింహోతాపనీ)

---

**13. స్త్రీలింగ స్వరూప వాక్య ప్రకరణము**

*(633) 13.2. భావాభావ కలావినిర్ముక్తా చిద్విద్యా బ్రహ్మసంవిత్తిః,
సచ్చిదానందలహరీ మహాత్రిపురసుందరీ బహిరంతరనుప్రవిశ్య స్వయమేకైవ విభాతి
(107.బహ్వృచ-2)

---

**14. నపుంసకలింగ స్వరూప వాక్య ప్రకరణము**

*(657) 14.14. అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథాఽరసం నిత్య మగంధవచ్చ యత్
(108.ముక్తిక-అ 2-16, యోగకుండలీ) (కఠ-అ 1,3, పైంగల-అ 3)

---

**15. ఆత్మ స్వరూప వాక్య ప్రకరణము**

*(683) 15.1. ఆకాశోహవై నామ నామరూపయోర్నిర్వహితా తే
యదంతరా తద్బ్రహ్మ తదమృతం స ఆత్మా (9.ఛాందోగ్య-ప్ర-8-14-1)

---

**16. సర్వ స్వరూప వాక్య ప్రకరణము**

*(726) 16.4. అత్మైవాధస్తాత్ ఆత్మోపరిష్టాత్ ఆత్మాపశ్చాత్ ఆత్మాపురస్తాత్
ఆత్మాదక్షిణతః ఆత్మోత్తరతః అత్మైవేదం సర్వం (9.ఛాందోగ్య-7-25-2)

*(727) 16.5. అత్మైవేద మమృతమిదం బ్రహ్మైదం సర్వం (10.బృహదారణ్యక-4-5-9)

---

**17. బ్రహ్మ స్వరూప వాక్య ప్రకరణము**

*(764) 17.2. అయమాత్మా బ్రహ్మ (6.మాండూక్య-2-2, నృసింహపూర్వతాపినీ-2)

*(765) 17.3. సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ (7.తైత్తిరీయ-ఆనందవల్లి-2-1-1)

*(570) 11.1. ఏది శ్రోత్రేంద్రియమునకు శ్రోత్రమో (చెవియో), మనస్సుకు మనస్సో, వాగింద్రియమునకు వాక్కో, ప్రాణమునకు ప్రాణమో అది ఆత్మ. అవును గదా! *(నానాలింగ వాక్యము)*

---

*(603) 12.2. అంతః ప్రజ్ఞ కాని వానిని, బహిఃప్రజ్ఞకానివానిని, అంతర్బాహ్యములందుండు నుభయ ప్రజ్ఞ కాని వానిని, ప్రజ్ఞాన ఘనము కాని వానిని, ప్రజ్ఞ కాని వానిని, అప్రజ్ఞ కాని వానిని, దృశ్యము కాని వానిని, వ్యవహరించ దగని వానిని, గ్రహించ దగని వానిని, లక్షణము కాని వానిని, చింత్యము గాని వానిని నిర్దేశించశక్యము గానివానిని ఏకాత్మ జ్ఞానసారుని, ద్వైతప్రపంచమును శమింపజేయు వానిని, శాంతస్వరూపుని, మంగళ స్వరూపుని, ద్వైతముగాని వానిని, జాగ్రత్స్వప్న సుషుప్తులకు విలక్షణమైన వానిని, తలచుచున్నారో ఆ తురీయుడు (చతుర్థుడు) ఆత్మ. ఆ యాత్మ తెలిసికొనదగినవాడు. *(పుంలింగ వాక్యము)*

---

*(633) 13.2. బ్రహ్మ స్వరూపిణియైన సంవిత్తు, భావాభావ సంబంధములైన షోడశ కళల నుండి విముక్తి అయినది, జ్ఞాన స్వరూపిణి, జాగ్రత్స్వప్న సుషుప్తులను మూడుపురములందు సత్యజ్ఞానానంద ప్రవాహ స్వరూపముననున్నదియునైన శ్రీ మహాత్రిపుర సుందరి బాహ్యాంతరముల ప్రవేశించి, తనంత దాను అద్వితీయమై ప్రకాశించుచున్నది. *(స్త్రీలింగ వాక్యము)*

---

*(657) 14.14. శబ్దముగానిది, స్పర్శముగానిది, రూపముగానిది, నాశము గానిది, అట్లు రసము గానిది, నిత్యమైనది, గంధవంతము గానిది ఏదియో అది బ్రహ్మము. *(నపుంసకలింగ వాక్యము)*

---

*(683) 15.1. ఆకాశమెట్టిదనిన నామరూపములను నిర్వహించునదియగును. ఆ నామరూపములను ఏది అంతరమగునట్లు చేయునో అది బ్రహ్మము, అది అమృతము, నాశములేనిది, అది ఆత్మ. *(ఆత్మ స్వరూప వాక్యము)*

---

*(726) 16.4. ఆత్మయే క్రిందుగానున్నది, ఆత్మయే మీదుగానున్నది, ఆత్మయే వెనుకగానున్నది, ఆత్మయే ముందుగానున్నది, ఆత్మయే అపసవ్యముగానున్నది, ఆత్మయే సవ్యముగానున్నది. ఈ జగమంతయు ఆత్మయే.

*(727) 16.5. ఈ జగము సర్వము ఆత్మయే, ఈ జగము సర్వము నాశనరహితమైన పరమాత్మయే, ఈ జగము సర్వము పరబ్రహ్మమే. *(సర్వ స్వరూప వాక్యము)*

---

*(764) 17.2. ఈ ప్రత్యగాత్మ బ్రహ్మమే.

*(765) 17.3. బ్రహ్మము సత్యమైనది, జ్ఞానమైనది, అనంతమైనది. *(బ్రహ్మ స్వరూప వాక్యము)*

**17. బ్రహ్మ స్వరూప వాక్య ప్రకరణము**

*(766) 17.4. ప్రజ్ఞా ప్రతిష్ఠా ప్రజ్ఞానం బ్రహ్మ (8.ఐతరేయ-3-3)

*(767) 17.5. తదేతద్బ్రహ్మ అపూర్వ మనపర మనంతర మబాహ్య మయమాత్మా బ్రహ్మ సర్వానుభూః (బృహదారణ్యక-అ 4, బ్రా 5)

*(768) 17.6. విజ్ఞానమానందం బ్రహ్మ (బృహదారణ్యక-అ5.బ్రా 9-28)

---

**18. అవశిష్ట స్వరూప వాక్య ప్రకరణము**

*(856) 18.1. సర్వవిశేషం నేతినేతీతి విహాయ యదవశిష్యతే తదద్వయం బ్రహ్మ (53.అద్వయతారక-2)

---

**19. ఫల వాక్యములు**

*(893) 19.2. బ్రహ్మవిదాప్నోతి పరం (7.తైత్తిరీయ.2-1-1)

---

**20. విదేహముక్తి వాక్యములు**

*(1007) 20.76. ఓంకారవాచ్యహీనాత్మా సర్వవాచ్యవివర్జితః (37.తేజోబిందు-4.78)

*(1008) 20.77. అవస్థాత్రయహీనాత్మా వైదేహీముక్త ఏవ సః

---

*(766) 17.4. ప్రజ్ఞ (నిర్వికల్పమైన చిన్మాత్రమగు వృత్తి ప్రజ్ఞయనియు ప్రజ్ఞానమనియు చెప్పబడును.) సర్వమునకు స్థానమైనది (ఆధారమైనది), జ్ఞానమైనది, బ్రహ్మము. ప్రజ్ఞానము బ్రహ్మము.

*(767) 17.5. ఇది ఆ బ్రహ్మమే పూర్వములేనిదియు (పూర్వమనగా కారణము, తనకు కారణము లేనిది) పరము లేనిది (పరమనగా తన తరువాత గలిగినది, తన వలననైన కార్యరూపమయిన జగత్తులేనిది) అంతరములేనిది, బాహ్యప్రదేశము లేనిది (పరిపూర్ణము గావున బాహ్యాంతరములు లేనిదియు), సమస్త బ్రహ్మవిదులకు అనుభవ స్వరూపమైన ఈ ప్రత్యగాత్మ పరబ్రహ్మమే *(బ్రహ్మ స్వరూప వాక్యము)*

*(768) 17.6. బ్రహ్మము అనుభవ స్వరూపమైనది, ఆనంద స్వరూపమైనది. *(బ్రహ్మ స్వరూప వాక్యము)*

---

*(856) 18.1. సమస్త దృశ్యపదార్థమును నేతినేతియని (ఇది కాదిదికాదని నేతినేతి వాక్యములచే) విడిచి (విడువగా) ఏది శేషించుచున్నదో అది అద్వితీయమైన బ్రహ్మము. *(అవశిష్ట స్వరూప వాక్యము)*

---

*(893) 19.2. బ్రహ్మవిదుడు పరమపదమును పొందుచున్నాడు. *(ఫల వాక్యము)*

---

*(1007) 20.76. విదేహముక్తుడగు అతడు ఓంకారవాచ్యుడు కాదు, సమస్త శబ్దవాచ్యత్వమును లేనివాడు.

*(1008) 20.77. అవస్థాత్రయములైన జాగ్రత్స్వప్న సుషుప్తులు లేనివాడు. *(విదేహముక్తి వాక్యము)*

---

# 108 ఉపనిషత్తులు

అధ్యాత్మ విద్యకు మూలములైన నాలుగు వేదముల చివర 1180 ఉపనిషత్తులు వున్నట్లు చెప్పబడినది. ఆ 1180 ఉపనిషత్తులలోని 108 ఉపనిషత్తులు ముక్తికోపనిషత్తులో శ్రీరామచంద్రుదు మహాభక్తుడు, జ్ఞానియైన ఆంజనేయస్వామికి చెప్పినట్లు పేర్కొనబడినది. ఆ ఉపనిషత్తులు ఈ విధము :

1. ఈశావాస్యోపనిషత్తు
2. కేనోపనిషత్తు
3. కఠోపనిషత్తు
4. ప్రశ్నోపనిషత్తు
5. ముండకోపనిషత్తు

6. మాండూక్యోపనిషత్తు — జీవన్ముక్తికి ఒక ఉపనిషత్తు

7. తైత్తిరీయోపనిషత్తు
8. ఐతరేయోపనిషత్తు
9. ఛాందోగ్యోపనిషత్తు
10. బృహదారణ్యకోపనిషత్తు — మొదటి 10 ఉపనిషత్తులు

11. బ్రహ్మోపనిషత్తు — పూర్ణ జ్ఞాన సిద్ధి
12. కైవల్యోపనిషత్తు
13. జాబాలోపనిషత్తు
14. శ్వేతాశ్వతరోపనిషత్తు
15. హంసోపనిషత్తు
16. ఆరుణికోపనిషత్తు
17. గర్భోపనిషత్తు
18. నారాయణోపనిషత్తు
19. పరమహంసోపనిషత్తు
20. అమృతబిందూపనిషత్తు
21. అమృతనాదోపనిషత్తు
22. అథర్వశిరోపనిషత్తు
23. అథర్వశిఖోపనిషత్తు
24. మైత్రాయణ్యోపనిషత్తు
25. కౌశీతకీ ఉపనిషత్తు
26. బృహజ్జాబాలోపనిషత్తు

27(1). నృసింహపూర్వతాపిన్యుపనిషత్తు

27(2). నృసింహోత్తరతాపిన్యుపనిషత్తు

28. కాలాగ్నిరుద్రోపనిషత్తు
29. మైత్రేయోపనిషత్తు
30. సుబాలోపనిషత్తు
31. క్షురికోపనిషత్తు
32. మంత్రికోపనిషత్తు — మొదటి 32 ఉపనిషత్తులు

33. సర్వసారోపనిషత్తు — సర్వబంధ విముక్తి
34. నిరాలంబోపనిషత్తు
35. శుకరహస్యోపనిషత్తు
36. వజ్రసూచికోపనిషత్తు
37. తేజోబిందూపనిషత్తు
38. నాదబిందూపనిషత్తు
39. ధ్యానబిందూపనిషత్తు
40. బ్రహ్మవిద్యోపనిషత్తు
41. యోగతత్త్వోపనిషత్తు
42. ఆత్మబోధోపనిషత్తు
43. నారదపరివ్రాజకోపనిషత్తు
44. త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్తు
45. సీతోపనిషత్తు
46. యోగచూడామణ్యుపనిషత్తు
47. నిర్వాణోపనిషత్తు
48. మండల బ్రాహ్మణోపనిషత్తు
49. దక్షిణామూర్త్యుపనిషత్తు
50. శరభోపనిషత్తు
51. స్కందోపనిషత్తు
52. మహానారాయణోపనిషత్తు
53. అద్వయతారకోపనిషత్తు
54. రామరహస్యోపనిషత్తు

55 (1). రామపూర్వతాపిన్యుపనిషత్తు
55 (2). రామోత్తరతాపిన్యుపనిషత్తు
56. వాసుదేవోపనిషత్తు
57. ముద్గలోపనిషత్తు
58. శాండిల్యోపనిషత్తు
59. పైంగలోపనిషత్తు
60. బిక్షుకోపనిషత్తు
61. మహోపనిషత్తు
62. శారీరికోపనిషత్తు
63. యోగశిఖోపనిషత్తు
64. తురీయాతీతోపనిషత్తు
65. సన్న్యాసోపనిషత్తు
66. పరమహంసపరివ్రాజకోపనిషత్తు
67. అక్షమాలికోపనిషత్తు
68. అవ్యక్తోపనిషత్తు
69. ఏకాక్షరోపనిషత్తు
70. అన్నపూర్ణోపనిషత్తు
71. సూర్యోపనిషత్తు
72. అక్ష్యుపనిషత్తు
73. అధ్యాత్మోపనిషత్తు
74. కుండికోపనిషత్తు
75. సావిత్ర్యుపనిషత్తు
76. ఆత్మోపనిషత్తు
77. పాశుపతబ్రాహ్మణోపనిషత్తు
78. పరబ్రహ్మోపనిషత్తు
79. అవధూతోపనిషత్తు
80. త్రిపురతాపిన్యుపనిషత్తు
81. శ్రీదేవ్యుపనిషత్తు
82. త్రిపురోపనిషత్తు
83. కఠరుద్రోపనిషత్తు
84. భావనోపనిషత్తు
85. రుద్రహృదయోపనిషత్తు
86. యోగకుండల్యుపనిషత్తు
87. భస్మజాబాలోపనిషత్తు
88. రుద్రాక్షజాబాలోపనిషత్తు
89. గణపత్యుపనిషత్తు
90. దర్శనోపనిషత్తు
91. తారసారోపనిషత్తు
92. మహావాక్యోపనిషత్తు
93. పంచబ్రహ్మోపనిషత్తు
94. ప్రాణాగ్నిహోత్రోపనిషత్తు
95(1). గోపాల పూర్వతాపిన్యుపనిషత్తు
95(2). గోపాలోత్తరతాపిన్యుపనిషత్తు
96. కృష్ణోపనిషత్తు
97. యాజ్ఞవల్క్యోపనిషత్తు
98. వరాహోపనిషత్తు
99. శాట్యాయనీయోపనిషత్తు
100. హయగ్రీవోపనిషత్తు
101. దత్తాత్రేయోపనిషత్తు
102. గారుడోపనిషత్తు
103. కలిసంతారణోపనిషత్తు
104. జాబాల్యుపనిషత్తు
105. సౌభాగ్యలక్ష్మ్యుపనిషత్తు
106. సరస్వతీరహస్యోపనిషత్తు
107. బహ్వృచోపనిషత్తు
108. ముక్తికోపనిషత్తు

108 ఉపనిషత్తులు
విదేహముక్తి

# 108 ఉపనిషత్తులలో వెలుగుచున్న మహావాక్య నక్షత్రమాల

| క్ర.స. | ఉపనిషత్ వాక్యము | ఉపనిషత్తు | రత్నావళి వాక్యసంఖ్యలు |
|---|---|---|---|
| 1. | ఈశావాస్యమిదం సర్వం | (ఈశావాస్యోపనిషత్తు-1) | --- |
| 2. | మనస్తత్ర లయం యాతి తద్విష్ణోః పరమం పదం | (నాదబిందూపనిషత్తు-47) | --- |
| 3. | ఆత్మావా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ | (ఐతరేయోపనిషత్తు-I.3) | --- |
| 4. | సర్వం ఖలిద్వం బ్రహ్మ | (ఛాందోగ్యోపనిషత్తు-III.4.1) | **1-1** |
| 5. | ఏకోదేవస్సర్వ భూతేషు గూఢః | (కైవల్య ఉపనిషత్తు-11) | **15-12** |
| 6. | మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః | (అమృతబిందూపనిషత్తు-2) | **2-10** |
| 7. | ఓమిత్యేకాక్షరం బ్రహ్మ, ఓమిత్యేతేన రేచయేత్ | (అమృతనాదోపనిషత్తు-21) | --- |
| 8. | చిత్తమేవహి సంసారం | (మైత్రాయణ్యోపనిషత్తు-11) | **1-23** |
| 9. | యస్మిన్సర్వమిదం ప్రోతం బ్రహ్మ స్థావర జంగమం | (మంత్రికోపనిషత్తు-17) | --- |
| 10. | బ్రహ్మైవాహం సర్వవేదాంత వేద్యం | (సర్వసారోపనిషత్తు-19) | **9-17** |
| 11. | ప్రజ్ఞానం బ్రహ్మ | *(ఐతరేయోపనిషత్తు-III.3)* | **6-10,11,12,13** |
| 12. | తత్త్వమసి | *(ఛాందోగ్యోపనిషత్తు-6.15.3)* | **6-18,19,20,21** |
| 13. | అహం బ్రహ్మాఽస్మి | *(బృహదారణ్యకోపనిషత్తు-III.3)* | **6-14,15,16,17** |
| 14. | అయమాత్మా బ్రహ్మ | *(మాండూక్యోపనిషత్తు-2)* | **6-22,23,24,25** |
| 15. | ఏకమేవాఽద్వితీయం, సన్నామరూప వివర్జితమ్ | (శుకరహస్యోపనిషత్తు-22) | **6-18** |
| 16. | ఓమిత్యేకాక్షరం బ్రహ్మధ్యేయం సర్వముముక్షుభిః | (ధ్యానబిందూపనిషత్తు-I.9) | --- |
| 17. | సోఽహం చిన్మాత్రమేవేతి చిన్తనం ధ్యానముచ్యతే | (త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్తు-20) | --- |
| 18. | యావత్‌దృష్టిః భ్రువోర్మధ్యే తావత్కాలం భయం కుతః | (యోగచూడామణ్యూపనిషత్తు-20) | --- |
| 19. | బ్రహ్మైవ తేన గన్తవ్యం బ్రహ్మకర్మ సమాధినా | (శరభోపనిషత్తు-7) | --- |
| 20. | ఏకమేవాద్వితీయం బ్రహ్మ | (పైంగలోపనిషత్తు-I.2) | --- |
| 21. | అహం సచ్చిత్పరానంద బ్రహ్మైవాఽస్మి | (మహోపనిషత్తు-3) | --- |
| 22. | స ఏష సర్వభూతా న్తరాత్మా | (అధ్యాత్మోపనిషత్తు-1) | --- |
| 23. | త్యాగేనై కే అమృతత్వమానశుః | (అవధూతోపనిషత్తు-2) | --- |
| 24. | బ్రహ్మవిదాప్నోతి పరం | (బ్రహ్మజాలోపనిషత్తు-4) | **19-2** |
| 25. | హరేరామ హరేరామ రామరామ హరేహరే ।<br>హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే ॥ | (కలిసంతారణ ఉపనిషత్తు-2) | --- |
| 26. | అస్తిభాతిప్రియం రూపం నామచేత్యంశ పంచకమ్ | (సరస్వతీ రహస్యోపనిషత్తు-8) | --- |
| 27. | అశబ్ధమస్పర్శమరూపమవ్యయం తథాఽరసం నిత్యమగంధ వచ్చయత్ | (ముక్తికోపనిషత్తు-16) | **18-35, 14-14** |

# ఉపనిషత్తులు - బ్రహ్మస్వరూప వాక్య సంఖ్యలు

| | | |
|---|---|---|
| 1. | తేజోబిందు ఉపనిషత్తు | 18 |
| 2. | మహానారాయణ ఉపనిషత్తు | 14 |
| 3. | అన్నపూర్ణ ఉపనిషత్తు | 8 |
| 4. | కఠరుద్ర ఉపనిషత్తు | 4 |
| 5. | ఆత్మ ఉపనిషత్తు | 3 |
| 6. | పైంగల ఉపనిషత్తు | 3 |
| 7. | యోగశిఖ ఉపనిషత్తు | 3 |
| 8. | వరాహ ఉపనిషత్తు | 3 |
| 9. | బృహదారణ్యక ఉపనిషత్తు | 2 |
| 10. | మాండూక్య ఉపనిషత్తు | 2 |
| 11. | నృసింహ ఉత్తరతాపిన్యుపనిషత్తు | 2 |
| 12. | ముండక ఉపనిషత్తు | 2 |
| 13. | అధ్యాత్మ ఉపనిషత్తు | 2 |
| 14. | శాండిల్య ఉపనిషత్తు | 2 |
| 15. | రామరహస్య ఉపనిషత్తు | 2 |
| 16. | తైత్తిరీయ ఉపనిషత్తు | 1 |
| 17. | ఐతరేయ ఉపనిషత్తు | 1 |
| 18. | మహా ఉపనిషత్తు | 1 |
| 19. | నారాయణ ఉపనిషత్తు | 1 |
| 20. | నిరాలంబ ఉపనిషత్తు | 1 |
| 20. | యోగచూడామణి ఉపనిషత్తు | 1 |
| 22. | మండల బ్రాహ్మణ ఉపనిషత్తు | 1 |
| 23. | బహ్వృచ ఉపనిషత్తు | 1 |
| 24. | సూర్య ఉపనిషత్తు | 1 |
| 25. | తారసార ఉపనిషత్తు | 1 |
| 26. | త్రిపురతాపిని ఉపనిషత్తు | 1 |
| 27. | అమృతబిందు ఉపనిషత్తు | 1 |
| 28. | శుకరహస్య ఉపనిషత్తు | 1 |
| 29. | బ్రహ్మవిద్య ఉపనిషత్తు | 1 |
| 30. | పాశుపత బ్రాహ్మణ ఉపనిషత్తు | 1 |
| 31. | వాసుదేవ ఉపనిషత్తు | 1 |
| 32. | దర్శన ఉపనిషత్తు | 1 |
| 33. | రుద్ర హృదయ ఉపనిషత్తు | 1 |
| 34. | అనామిక ఉపనిషత్తు | 5 |
| | మొత్తం | 93 వాక్యములు |

(బ్రహ్మ స్వరూప వాక్యముల వివరములకై ఇరువదియవ (20) ప్రకరణమైన బ్రహ్మ స్వరూపవాక్య ప్రకరణముగా చూడగలరు.

## శ్రీ మహావాక్య రత్నావళిలో మహావాక్యములు కల ఉపనిషత్తులు

| క్ర.స. | ఉపనిషత్తు | ఉ.స. | క్ర.స. | ఉపనిషత్తు | ఉ.స. |
|---|---|---|---|---|---|
| (1) | ఈశావాస్య | 1 | (27) | నిరాలంబ | 34 |
| (2) | కేన | 2 | (28) | శుకరహస్య | 35 |
| (3) | కఠ | 3 | (29) | వజ్రసూచిక | 36 |
| (4) | ప్రశ్న | 4 | (30) | తేజోబిందు | 37 |
| (5) | ముండక | 5 | (31) | నాదబిందు | 38 |
| (6) | మాండూక్య | 6 | (32) | ధ్యానబిందు | 39 |
| (7) | తైత్తిరీయ | 7 | (33) | బ్రహ్మవిద్య | 40 |
| (8) | ఐతరేయ | 8 | (34) | యోగతత్త్వ | 41 |
| (9) | ఛాందోగ్య | 9 | (35) | ఆత్మబోధ | 42 |
| (10) | బృహదారణ్యక | 10 | (36) | నారదపరివ్రాజక | 43 |
| (11) | బ్రహ్మ | 11 | (37) | త్రిశిఖీ బ్రాహ్మణ | 44 |
| (12) | కైవల్య | 12 | (38) | యోగచూడామణి | 46 |
| (13) | శ్వేతాశ్వతర | 14 | (39) | మండలబ్రాహ్మణ | 48 |
| (14) | హంస | 15 | (40) | మహానారాయణ | 52 |
| (15) | ఆరుణిక | 16 | (41) | అద్వయతారక | 53 |
| (16) | నారాయణ | 18 | (42) | రామరహస్య | 54 |
| (17) | పరమహంస | 19 | (43) | రామతాపినీ | 55 |
| (18) | అమృతబిందు | 20 | (44) | వాసుదేవ | 56 |
| (19) | అమృతనాద | 21 | (45) | ముద్గల | 57 |
| (20) | అథర్వశిఖ | 23 | (46) | శాండిల్య | 58 |
| (21) | మైత్రాయణి | 24 | (47) | పైంగల | 59 |
| (22) | కౌషీతకీ బ్రాహ్మణ | 25 | (48) | మహా | 61 |
| (23) | నృసంహతాపినీ | 27 | (49) | యోగశిఖ | 63 |
| (24) | మైత్రేయ | 29 | (50) | తురీయాతీత | 64 |
| (25) | సుబాల | 30 | (51) | సన్న్యాస | 65 |
| (26) | సర్వసార | 33 | (52) | పరమహంస పరి | 66 |

| క్రస. | ఉపనిషత్తు | ఉ.స. | క్రస. | ఉపనిషత్తు | ఉ.స. |
|---|---|---|---|---|---|
| (53) | అన్నపూర్ణ | 70 | (65) | భస్మజాబాల | 87 |
| (54) | సూర్య | 71 | (66) | దర్శన | 90 |
| (55) | అక్షి | 72 | (67) | తారసార | 91 |
| (56) | అధ్యాత్మ | 73 | (68) | మహావాక్య | 92 |
| (57) | కుండిక | 74 | (69) | యాజ్ఞవల్క్య | 97 |
| (58) | ఆత్మ | 76 | (70) | వరాహ | 98 |
| (59) | పాశుపత బ్రాహ్మణ | 77 | (71) | శాట్యాయనీయ | 99 |
| (60) | అవధూత | 79 | (72) | సౌభాగ్యలక్ష్మి | 105 |
| (61) | త్రిపురతాపినీ | 80 | (73) | సరస్వతీరహస్య | 106 |
| (62) | కఠ రుద్ర | 83 | (74) | బహ్వృచ | 107 |
| (63) | రుద్రహృదయ | 85 | (75) | ముక్తిక | 108 |
| (64) | యోగకుండలీ | 86 | | | |

## శ్రీ మహావాక్య రత్నావళిలో మహావాక్యములు లేని ఉపనిషత్తులు

| క్ర.స. | ఉపనిషత్తు | ఉ.స. | క్ర.స. | ఉపనిషత్తు | ఉ.స. |
|---|---|---|---|---|---|
| (1) | జాబాల | 13 | (18) | సావిత్రి | 75 |
| (2) | గర్భ | 17 | (19) | పరబ్రహ్మ | 78 |
| (3) | అథర్వశిర | 22 | (20) | శ్రీదేవీ | 81 |
| (4) | బృహజ్జాబాల | 26 | (21) | త్రిపుర | 82 |
| (5) | కాలాగ్ని రుద్ర | 28 | (22) | భావన | 84 |
| (6) | క్షురిక | 31 | (23) | రుద్రాక్షజాబాల | 88 |
| (7) | మంత్రిక | 32 | (24) | గణపతి | 89 |
| (8) | సీత | 45 | (25) | పంచబ్రహ్మ | 93 |
| (9) | నిర్వాణ | 47 | (26) | ప్రాణాగ్ని హోత్ర | 94 |
| (10) | దక్షిణామూర్తి | 49 | (27) | గోపాలతాపిని | 95 |
| (11) | శరభ | 50 | (28) | కృష్ణ | 96 |
| (12) | స్కంద | 51 | (29) | హయగ్రీవ | 100 |
| (13) | భిక్షుక | 60 | (30) | దత్తాత్రేయ | 101 |
| (14) | శారీరక | 62 | (31) | గారుడ | 102 |
| (15) | అక్షమాలిక | 67 | (32) | కలి సంతరణ | 103 |
| (16) | అవ్యక్త | 68 | (33) | జాబాలి | 104 |
| (17) | ఏకాక్షర | 69 | | | |

## 108 ఉపనిషత్తుల సారసారము

ముక్తికోపనిషత్తులో 108 ఉపనిషత్తులు గుర్తించబడినవి. శ్రీ మహావాక్య రత్నావళిలోని 1008 వాక్యములు ఈ ఉపనిషత్తుల నుండి గ్రహించబడినవి. అయితే ఆ వాక్యములు 75 ఉపనిషత్తుల నుండి మాత్రమే గ్రహించబడినవి. 33 ఉపనిషత్తుల వాక్యములు ఇందులో లేవు. గ్రహించబడలేదు.

మొత్తము 108 ఉపనిషత్తుల సందేశ సారము తెలిసి తరించటానికి ప్రతి ఉపనిషత్తు నుండి ఒక వాక్యము మీ కొరకు ప్రస్తుతి చేయబడుచున్నది.

ఈ వాక్యములు ఆయా ఉపనిషత్తుల సారముగా గ్రహించవలెను. 108 చైతన్య సారములను ఆస్వాదించి ఆనందించటానికి స్వాగతము.

# అష్టోత్తర శత ఉపనిషత్తుల సార వాక్యములు

***1. ఈశావాస్యోపనిషత్తు-16** **స్వానుభూతి (402) 9.1**

**1.** యోసావసౌ పురుష స్సోఽహమస్మి

*గమనిక : ఈ ఉపనిషత్తులు/వాక్య సంఖ్యలు ప్రార్థనా గాన ప్రచార సంఘము వారి ఉపనిషత్ కల్పతరువు ప్రకారము వున్నాయి. కొన్ని చోట్ల ఇవి శ్లోక సంఖ్యలు కాక, పేరా (Paragraph) సంఖ్యలు కావచ్చును.

---

**2. కేన-1.2** **నానాలింగ స్వరూప (570) 11.1**

**2.** శ్రోత్రస్య శోత్రం మనసో మనో యద్వాచోహ వాచం స ఉ ప్రాణస్య ప్రాణః

---

**3. కఠ-1.3** **విధి (15/16) 1.15/16**

**3.1** యచ్ఛే ద్వాఙ్మనసి ప్రాజ్ఞస్తద్యచ్ఛేద్జ్ఞాన ఆత్మని

**3.2** జ్ఞానమాత్మని మహతి నియచ్ఛేత్తద్యచ్ఛేచ్ఛాన్త ఆత్మని

---

**4. ప్రశ్న-VI.5** **పుంలింగ స్వరూప (602) 12.1**

**4.1** స ఏషోఽకళోమృతః

---

**5. ముండక-III.1.3** **ఫల (904/905) 19.13/14**

**5.1** యదాపశ్యః పశ్యతి రుక్మవర్ణం కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిం

**5.2** తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరంజనః పరమం సామ్యమభ్యుపైతి

---

**6. మాండూక్య-2** **బ్రహ్మ స్వరూప (763) 17.1/(764) 17.2**

**6.1** సర్వంహ్యేతద్బ్రహ్మ

**6.2** అయమాత్మా బ్రహ్మ

*(అయమాత్మా బ్రహ్మ అనునది మూల మహావాక్యము)*

---

**7. తైత్తిరీయ-II.5** **జీవబ్రహ్మైక (206) 6.1/(207) 6.2/(208) 6.3**

**7.1** సయ శ్చాయం పురుషే

**7.2** యశ్చాసావా దిత్యేతే

**7.3** స ఏకః

# అష్టోత్తర శత ఉపనిషత్తుల సార వాక్యములు

1. ఈశావాస్యోపనిషత్తు

తా॥ ఈ పురుషుడు (కూటస్థుడు-ప్రత్యగాత్మ) ఎవడో వీడును, వాడును (పరమాత్మ) నేను (జీవుడు) అగుచున్నాను.

---

2. కేనోపనిషత్తు

తా॥ ఏది చెవికి చెవియో, మనస్సుకు మనస్సో, వాక్కుకు వాక్కుయో, ప్రాణమునకు ప్రాణమో అది ఆత్మ. అవును గదా !

---

3. కఠోపనిషత్తు

తా॥ బ్రహ్మాత్మైక్యమున కలిగిన చిత్తైకాగ్రత ప్రజ్ఞ అనబడును. ఆ ప్రజ్ఞకలవాడైన ప్రాజ్ఞుడు వాగింద్రియములను మనస్సునందు నియమించవలెను. ఆ మనస్సును బుద్ధియందును, ఆ బుద్ధిని గొప్పదియైన ప్రత్యగాత్మ యందు నియమించవలెను. ఆ ప్రత్యగాత్మను శాంతాత్మయైన పరబ్రహ్మమునందు నియమించవలెను.

---

4. ప్రశ్నోపనిషత్తు

తా॥ ఆ యీ ఆత్మ షోడశ కళలు (పంచ కర్మేంద్రియములు, పంచ జ్ఞానేంద్రియములు, పంచ ప్రాణములు, మనస్సు) వదలిపోయి అమృతుడు అవుతాడు.

---

5. ముండకోపనిషత్తు

తా॥ ఎపుడు ద్రష్ట దర్శించుచుండు
హిరణ్యవర్ణుని కర్తనీశ్వరుడైనవాని
పురుషుని బ్రహ్మమూలమైన వాని
అపుడు ఆ విద్వాసుండు దాను
పుణ్యాపాపములను విదిలించివేసి
పరమ నిరంజన సామ్య బ్రహ్మమ్ము యగును.

---

*6. మాండూక్యోపనిషత్తు

తా॥ అంత యది సర్వము బ్రహ్మము నిశ్చయమ్ము.

తా॥ ఈ ఆత్మ యది బ్రహ్మము నిశ్చయమ్ము.

(ఈ ఒక్క ఉపనిషత్తు యొక్క అవగతము, ఆచరణ, అభ్యాసము, అనుభూతి వలన జీవన్ముక్తి కలుగును.)

---

7. తైత్తిరీయోపనిషత్తు

తా॥ ఈ పురుషుని యందున్నవాడు ఎవడో,

తా॥ సూర్యుని యందున్నవాడు ఎవడో,

తా॥ వాడు ఒకటియే !

8. ఐతరేయ-II.5 జగన్మిథ్య 4-1

8.1. నాన్యత్కించన మిషత్

**8.2. ప్రజ్ఞా ప్రతిష్ఠా ప్రజ్ఞానం బ్రహ్మ బ్రహ్మ స్వరూప (76) 17.4

(ప్రజ్ఞానం బ్రహ్మ అనునది మూల మహావాక్యము)

---

9. ఛాంధోగ్య-6-9 నుండి 15 వరకు ఉపదేశ (152) 5.1

***9.1. స య ఏషోణిమైతదాత్మ్య మిదంసర్వం తత్సత్యం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో

(తత్త్వమసి అనునది మూల మహావాక్యము)

---

10. బృహదారణ్యక-3.4.10 జీవబ్రహ్మైక్య (211) 6.6

10.1. అహం బ్రహ్మాస్మి

(అహం బ్రహ్మాస్మి అనునది మూల మహావాక్యము)

** (ఈ మొదటి పది ఉపనిషత్తుల యొక్క అవగతము, ఆచరణ, అభ్యాసము, అనుభూతి వలన పూర్ణజ్ఞాన సిద్ధి కలుగును.)

---

11. బ్రహ్మ-11 ఆత్మ (694) 15.12

11.1. ఏకోదేవ స్సర్వభూతేషు గూఢ స్సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా

---

12. కైవల్య-20 స్వానుభూతి (414) 9.13/(415) 9.14

12.1. మయ్యేవ సకలం జాతం మయి సర్వం ప్రతిష్ఠితం

12.2. మయి సర్వం లయం యాతితద్బ్రహ్మాద్వయమస్మ్యహం

---

*13.* *జాబాల-4* మహావాక్యము లేదు

*13.1.* *యదహరేవవిరజేత్తరహరేవ ప్రవ్రజేత్*

*(*ఈ వాక్యము మహావాక్యరత్నావళిలో లేదు. ఇది బ్రహ్మసూత్రము (444) కి సంబంధించినది)*

---

14. శ్వేతాశ్వతర-1.10 విదేహముక్తి (946) 20.15

14.1. తస్యాభిధ్యానా ద్యోజనా త్తత్త్వభావాత్ భూయశ్చాంతే విశ్వమాయా నివృత్తిః

---

15. హంస-21 విదేహముక్తి (608) 12.7./(609) 12.8

15.1. తస్మా న్మనోవిలీనే మనసిగతే సంకల్పే వికల్పే దగ్ధే పుణ్యపాపే సదాశివః

15.2. శక్త్యాత్మిక సర్వత్రావస్థిత స్స్వయంజ్యోతి శ్శుద్ధో నిత్యో నిరంజన శ్శాంతతమః ప్రకాశయతి

8. ఐతరేయోపనిషత్తు

తా॥ బ్రహ్మము కన్న ఇతరమైనది ఏమియును లేదు.

తా॥ ప్రజ్ఞా స్వరూపమున ప్రజ్ఞానమే సమస్తమునకు ఆధారమైనది. ప్రజ్ఞానము బ్రహ్మము.

---

9. ఛాందోగ్యోపనిషత్తు

తా॥ ఎవరు ఈ అణుస్వరూపుడో, వాడే సద్రూపమైన బ్రహ్మము. ఈ ప్రపంచమంతయును ఈ ఆత్మ స్వరూపమే. ఆ బ్రహ్మము సత్యము. ఆ బ్రహ్మమే ప్రత్యగాత్మ.
శ్వేతకేతూ ! ఆ బ్రహ్మము నీవు అగుచున్నావు.

---

10. బృహదారణ్యకోపనిషత్తు

తా॥ *నేను బ్రహ్మము అగుచున్నాను.*
***(దీనితో మొదటి పది ఉపనిషత్తుల సారము సంపన్నము).*

---

11. బ్రహ్మ ఉపనిషత్తు

తా॥ ఒక్కడును, దేవుడును, సమస్త భూతములందు గూఢముగనున్నవాడును సర్వవ్యాపకుడు సర్వభూతములకు అంతర్యామియైన అంతరాత్మ.

---

12. కైవల్య ఉపనిషత్తు

తా॥ నాదు నుండియే సకలము సంభవించె
నాదు యందునె సర్వము ప్రతిష్ఠితమ్ము
నాదు యందునె సర్వము లయము యగును
ఆ బ్రహ్మము అద్వయమ్మై ఉన్నాను నేను.

---

*13. జాబాల ఉపనిషత్తు*

*తా॥ ఎవరైనను ఎపుడు బలీయమైన వైరాగ్యమునందునో అపుడే సన్యాసమును స్వీకరించదగును.*

---

14. శ్వేతాశ్వతర ఉపనిషత్తు

తా॥ పరమాత్మ ధ్యానము వలనను, జీవపరమాత్మల సంయోజనము వలనను, నిరంతర తత్త్వభావన వలనను విశ్వయాయా నివృత్తి కలుగును.

---

15. హంస ఉపనిషత్తు

తా॥ ఆత్మజ్ఞానమున మనస్సు నశించగ దానియందు పొందియున్న సంకల్ప వికల్పములు, పుణ్యపాపములు దగ్ధమగుచుండగా సదాశివ స్వరూపుడును, శక్తి స్వరూపుడును, అంతటను ఉన్నవాడును, స్వయము జ్యోతియైనవాడు, నిర్మలుడును, నిత్యుడును, నిరంజనుడును (అంటులేనివాడు) అత్యంత శాంతి స్వరూపుడునునగు ఆత్మ వెలుగుచుండును.

16. ఆరుణిక-3.4 బంధమోక్ష (154) 5.3

16.1. బ్రహ్మచర్య మహింసాంచ సత్యం చాపరిగ్రహం
యత్నేన హేరక్షత హేరక్షత హేరక్షతేతి

---

17. గర్భ-36/39 మహావాక్యములు లేవు.

17.1. అశుభక్షయ కర్తారం పురుషార్థ ప్రదాయినం యదియోన్యాం ప్రముంచామి ప్రపద్యే జగదీశ్వరమ్
*మాతృకుక్షా నిబద్ధోస్మి ముచ్చేద్యద్య బంధనైః వాసుదేవం ప్రతోష్యామి భగవంతమనన్య ధీ

---

18. నారాయణ-2 సర్వ స్వరూప (729) 16.7

18.1. నారాయణ ఏ వేదం సర్వం, యద్భూతం యచ్చభవ్యం,
నిష్కలంకో నిరంజనో నిర్వికల్పో నిరాఖ్యాత శ్శుద్ధో దేవ ఏకోనారాయణ.

---

19. పరమహంస-10 విధి (10) 1.10

19.1. ఆకాశాంబరో ననమస్కారో నస్వాహాకారో నస్వధాకారో ననిందాస్తుతి ర్యాదృచ్ఛికో భవేత్

---

20. అమృతబిందు-2/3 బంధమోక్ష (76) 2.10/(77) 2.11

20.1. మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః

20.2. బంధాయ విషయాసక్తం ముక్త్యై నిర్విషయం స్మృతం

---

21. అమృతనాద-25/21 నపుంసకలింగ (661) 14.18/(662) 14.19

21.1. అఘోష మవ్యంజన మస్వరంచ అతాలుకంఠోష్ఠ మనాసికంచయత్

21.2. అరూపజాత ముభయోష్మవర్జితం యదక్షరం నక్షరతే కథంచిత్

21.3. ఓమిత్యేకాక్షరం బ్రహ్మ. (అమృతనాద-21)

---

22. అధర్వశిర-5-18 మహావాక్యములు లేవు

22.1 వాలాగ్రమాత్రం హృదయస్య మధ్యే
విశ్వం దేవం జాతవేదం వరేణ్యమ్
తమాత్మాస్థం యేనుపశ్యంతి ధీరాః
తేషాం శాంతిశ్శాశ్వతీ నేతరేషామ్

**16.** ఆరుణిక ఉపనిషత్తు

తా॥ బ్రహ్మ చర్యమును, అహింసను, సత్యమును, అపరిగ్రహమును యత్నముచేత రక్షించవలెను, రక్షించవలెను, రక్షించవలెను.

---

**17.** గర్భ ఉపనిషత్తు

తా॥ ఈ యోని ద్వారమునుండి నేను బయటకు వచ్చినచో, అశుభమును తొలగించువాడును, పురుషార్థములనొసగు వాడుననగు జగదీశ్వరుని శరణుజొచ్చెదను. ఇపుడు నేను మాతృ గర్భములో బంధింపబడి యున్నాను. ఈ బంధము నుండి ముక్తుడనైనచో వాసుదేవ భగవంతుని అనన్యచిత్తముతో కొలచి ఆస్వామిని సంతోషపరిచెదను.

---

**18.** నారాయణోపనిషత్తు

తా॥ ఈ సర్వము అంతయును నారాయణుడే,
భూత భవిష్యద్ వర్తమానములు అన్నియును నారాయణుడే.
నారాయణుడు నిష్కలంకుడు, నిరంజనుడు,
నిర్వికల్పుడు మాటలలో చెప్పవీలుబడనివాడు,
శుద్ధుడు, దేవుడు ఒకడే నారాయణుడు.

---

**19.** పరమ హంస ఉపనిషత్తు

తా॥ జ్ఞాని దిగంబరుడును, నమస్కారములు–స్వాహాకారములు–స్వధాకారములు–నిందాస్తుతులు లేని వాడును యదృచ్ఛాపరుడును కావలయును.

---

**20.** అమృతబిందు ఉపనిషత్తు

తా॥ మనసె మూలమూ, మనిషికెప్పుడూ - మనసు వల్లనే, బంధమోక్షముల్

తా॥ విషయాసక్తితో, బంధమెప్పుడూ - నిర్విషయ మనముతో, మోక్షమందునూ.

---

**21.** అమృతనాద ఉపనిషత్తు

తా॥ ఖ, ఛ మొదలైన ఘోషాక్షరములు కానిది, క కారాది వ్యంజనములు కానిది, అకారాది స్వరములు కానిది, తాలువులు కానిది, కంఠ్యములు, ఓష్ఠములు కానిది, శ,ష,సలైన సంయుక్తాక్షరములు కానిది, క్షరము కాని అక్షరము ఓంకారము-బ్రహ్మము. ఓంకారము సర్వాక్షర విలక్షణమైన అక్షరమైన ఏకాక్షరము, పరబ్రహ్మము.

---

**22.** అధర్వశిర ఉపనిషత్తు

తా॥ వెంట్రుక కొనవంటి సూక్ష్మపరిమాణము కలవాడును, హృదయములో వసించువాడును, విశ్వదేవుడును, వేదమునకు జనన స్థానమును, శ్రేష్ఠమైనవాడును, ఆత్మస్థితుడును (అంత రంగమున వున్నవాడును) అగు ఆ పరమాత్మను చూచిన ధీరులకు శాశ్వత శాంతి కలుగును, ఇతరులకు కాదు.

**23.** అధర్వశిఖ-**17** బ్రహ్మస్వరూప **(771) 17.9**

**23.1.** స్వయం ప్రకాశం స్వయం బ్రహ్మ

---

**24.** మైత్రాయణి-**2.4** పుంలింగ **(610) 12.9**

**24.1.** ఏష, శుద్ధః పూతః శూన్య శ్శాంతోఽ ప్రాణోఽ నీశాత్మా సంతోఽ క్షయ్యః
స్థిర శ్శాశ్వతోఽ జ స్స్వతంత్ర స్సేమహిమ్ని తిష్ఠతి

---

**25.** కౌశీతకీబ్రాహ్మణ-**I.4** ఫల **(897) 19.6**

**25.1.** స ఏష విసుకృతో విదుష్కృతో బ్రహ్మవిద్వాన్ బ్రహ్మైవ వాభిప్రైతి

---

***26.*** బృహజ్జాబాల-***1.26*** మహావాక్యములు లేవు.

***26.1.*** యత్పురుషో మనసాఽ భిగచ్ఛతి
తద్వాచా వదతి, తత్కర్మణాకరోతి

---

**27.** నృసింహోత్తరతాపిని-**8.2** జగన్మిత్య **(123) 4.5/(124) 4.6**

**27.1.** నాత్ర కాచన భిదాస్తి

**27.1.** నై వతత్ర కాచన భిదాస్త

---

***28.*** కాలాగ్నిరుద్ర-***3/4*** మహావాక్యములు లేవు

***28.1.*** యాస్య ప్రథమారేఖా సాగార్హపత్యశ్చకారో
రజోభూర్లోక ఆత్మాక్రియాశక్తిరృగ్వేద
ప్రాతస్సవనం మహేశ్వరో దేవతా

***28.2.*** యాస్య ద్వితీయరేఖా సాదక్షిణాగ్నిరుకార
స్సత్వ మంతరిక్ష మంతరాత్మేచ్ఛాశక్తి
ర్యజుర్వేదో మాధ్యందినం సవనం సదాశివో దేవతేతి

***28.3.*** యాస్య తృతీయరేఖా సాఽ హవనీయా
మకారస్తమోద్యౌర్లోకః పరమాత్మా
జ్ఞానశక్తి స్సామవేద స్తృతీయ సవనం మహాదేవో దేవతా

**23.** అథర్వశిఖ ఉపనిషత్తు

తా॥ ఇతర ప్రకాశము నపేక్షించక తనంత తాను వెలుగుచుండునది బ్రహ్మము.

---

**24.** మైత్రాయణి ఉపనిషత్తు

తా॥ ఈ యాత్మ శుద్ధుడు, పవిత్రుడు, శూన్యుడు, శాంతుడు, ప్రాణము కానివాడు, స్వతంత్రుడు, అనంతుడు, అక్షయుడు, స్థిరుడు, శాశ్వతుడు, సర్వేశ్వరుడు అగుచు తన మహిమ యందే ఉండుచున్నాడు.

---

**25.** కైశీతకీబ్రాహ్మణ ఉపనిషత్తు

తా॥ ఆ ఈ బ్రహ్మజ్ఞాని పుణ్యపాపములు లేనివాడై బ్రహ్మమునే పొందుచున్నాడు.

---

***26.*** బృహజ్జాబాల ఉపనిషత్తు

*తా॥ ప్రతి పురుషుడు మనస్సుతో దేనిననుకొనునో దానినే వాక్కుతో పలుకును, దానితో కర్మలు చేయును. కోరిక ముందుగా కలుగును. అది మనస్సున కలుగును. (ఆ విధముగా అమృతబిందు ఉపనిషత్తుతో చెప్పబడినట్లు మనస్సే బంధమునకు మోక్షమునకు కారణము. అందుకే మనస్సుకు కోరికలు లేకుండ నిర్విషయము, శుద్ధము చేయవలయును.)*

---

**27.** నృసింహోత్తరతాపిని ఉపనిషత్తు

తా॥ ఇక్కడ, నామరూపాత్మకమైన జగత్తు తనయందు కల్పింపబడగా నా జగత్తున ప్రత్యగాత్మ స్వరూపుడైన తనయందు భేదము ఒకించుక గూడ లేదు.
(అన్ని క్షేత్రముల వెలిగించు ఆత్మ యొక్కటే)

తా॥ అక్కడను, నామరూపాత్మమైన జగత్తు తోపకముందున్న బ్రహ్మము నందు, కొంచెము కూడ భేదము లేనేలేదు.
(అన్ని జగముల కలిగించు, వెలిగించు, తరిగించు, కరిగించుకొను బ్రహ్మము ఒక్కటే)

---

***28.*** కాలాగ్నిరుద్ర ఉపనిషత్తు

*తా॥ త్రిపుంద్ర భస్మరేఖలలో మొదటిరేఖ గార్హపత్యము, ఆకాశము, బ్రహ్మ, భూలోకము, ఆత్మ, క్రియాశక్తి, ఋగ్వేదము, ప్రాతస్సవనము, మహేశ్వరుడు దేవత.*

*తా॥ రెండవ రేఖ దక్షిణాగ్ని, ఉకారము, సత్వగుణము, అంతరిక్షము, అంతరాత్మ, ఇచ్ఛాశక్తి, యజుర్వేదము, మాధ్యందిన సవనము, సదాశివుడు దేవత.*

*తా॥ మూడవ రేఖ ఆహవనీయము, మకారము, తమోగుణము, ద్యులోకము, పరమాత్మా, జ్ఞానశక్తి, సామవేదము, తృతీయ సవనము, మహాదేవుడు దేవత.*
*[(.) మధ్య రేఖ పైన నడుమనున్న బిందువు, యజ్ఞాగ్ని, బిందువు, గుణాతీతము, బ్రహ్మలోకము (కైలాసము), సర్వాత్మ, పరబ్రహ్మ, సర్వశక్తి, అథర్వవేదము, సవనాతీతము, పరబ్రహ్మ దేవత - నారాయణవాక్యము.]*

**29. మైత్రేయ-1.15** **స్వానుభూతి (420) 9.19**

**29.1.** నిత్యశ్శుద్ధో బుద్ధ ముక్తస్వభావ
సత్యః సూక్ష్మః సవిభుశ్చాద్వితీయః
ఆనందాబ్ధిర్యః పరః సోహమస్మి
ప్రత్యగ్ధాతుర్నాత్ర సుశీతిరస్తి

**29.2.** దేహోదేవాలయప్రోక్తః సజీవ కేవలః శివః
త్యజేదజ్ఞాన నిర్మాల్యం సోஉహం భావేన పూజయేత్

---

**30. సుబాల-13-1** **విధి 1-4**

**30.1.** మహత్పదం జ్ఞాత్వా వృక్షమూలే వసేత్

---

***31. క్షురిక-23*** మహావాక్యము లేదు

***31.1.*** *యథా నిర్మాణ కాలేతు దీపో దగ్వా లయం వ్రజేత్*
*తథా సర్వాణి కర్మాణి యోగీ దగ్వా లయం వ్రజేత్*

---

***32. మంత్రిక-17*** మహావాక్యము లేదు

***32.1.*** *యస్మింత్సర్వమిదం ప్రోతం బ్రహ్మస్థావర జంగవమ్*
*తస్మిన్నేవలయం యాతి స్రవంత్యస్సాగరే తథా*

**ఈశావాస్య ఉపనిషత్తు నుండి మంత్రిక ఉపనిషత్తు వరకు గల **32** ఉపనిషత్తుల సారమును, తత్వమును తెలిసికొని ఆ పరబ్రహ్మమును తెలిసికొను యతడు ఇపుడే, ముక్తికోపనిషత్తులో చెప్పబడినట్లు, బ్రహ్మజ్ఞానమునందుచున్నాడు. సర్వబంధ విముక్తి కలుగును.*

---

**33. సర్వసార-2** **బంధమోక్ష (67) 2.1/(68) 2.2**

**33.1.** దేహాదీనాత్మత్వే నాభిమన్యతే సోஉభిమాన ఆత్మనో బంధః

**33.2.** తన్నివృత్తి ర్మోక్షః

---

**34. నిరాలంబ-8** **బంధమోక్ష (74) 2.8**

**34.1.** సంకల్పమాత్రసంభవో బంధః

---

**35. శుకరహస్య-2.1/2.2** **జీవబ్రహ్మైక్య (215) 6.10/(216) 6.11/(217) 6.12/(218) 6.13**

**35.1.** యేనేక్షతే శృణోతీదం జిఘ్రతి వ్యాకరోతిచ

**29.** మైత్రేయ ఉపనిషత్తు

తా॥ నిత్యము, శుద్ధము, బుద్ధము, ముక్తము, సత్యము, సూక్ష్మము, విభువు, అద్విఈయానంద స్వరూపమగు ఏ పరమాత్మ గలదో, ఆ పరబ్రహ్మమే ప్రత్యగ్భోధ స్వరూపుడగు నేనే.

తా॥ దేహము దేవాలయమని చెప్పబడినది. జీవుడు కేవలము శివుడే అయి వున్నాడు. అజ్ఞానమను నిర్మాల్యమును తొలగించి ఆ పరమాత్మయే నేను అని పూజించవలెను.

---

**30.** సుబాల ఉపనిషత్తు

తా॥ మహాత్ములగు బ్రహ్మజ్ఞానులచే పొందబడే పదమును తెలిసికొని వృక్షమూలమున నివసించవలెను.

---

***31.*** *క్షురికోపనిషత్తు*

*తా॥ జ్వలించుచున్న దీపము వెలిగి వెలిగి తాను ఆరిపోవునపుడు తనను ఆశ్రయించి వున్న నూనెను, వత్తిని కాల్చివేసి ఏవిధముగా తన మూలమునందే లయమగునో, అదేవిధముగా సాధకుడు తనను ఆవరించిన సర్వకర్మములను దగ్ధముచేసి స్వాత్మలో లయము పొందు చున్నాడు.*

---

***32.*** *మంత్రిక ఉపనిషత్తు*

*తా॥ స్థావరజంగమాత్మకమైన ఈ సర్వ ప్రపంచము ఎవరియందు అల్లబడినదో, గ్రుచ్చబడినదో, ఆ పరమాత్మ యందే, నదులన్నియు సముద్రములో లయమగునట్లు, కలిసి కరిగిపోవుచున్నవి.*

---

**33.** సర్వసార ఉపనిషత్తు

తా॥ దేహము మొదలైన వానిని తానేయని తలచబడుచున్నదో, ఆదేహాభిమానము తనకు బంధము.

తా॥ ఆ యభిమానము పోవుట మోక్షము.

---

**34.** నిరాలంబ ఉపనిషత్తు

తా॥ కేవలము సంకల్పము యొక్క ఉదయము బంధము.

---

**35.** శుకరహస్య ఉపనిషత్తు

తా॥ దేని వలన జీవి చూచుచుండు వినుచుండు ఆఘ్రాణించు మాటలాడు.

35.2. స్వాద్వస్వాదూ విజానాతి తత్ప్రజ్ఞాన ముదీరితం

35.3. చతుర్ముఖేంద్ర దేవేషు మనుష్యాశ్వ గవాదిషు

35.4. చైతన్యమేకం బ్రహ్మేతః ప్రజ్ఞానం బ్రహ్మమయ్యపి

---

36. వజ్రసూచిక-11 విధి (5) 1.5

36.1. సచ్చిదానంద మాత్మన మద్వితీయం బ్రహ్మ భావయేత్

---

37. తేజోబిందు-1.46/1.47/6.35 అవిద్యాన్నింద (108)3.12, జీవన్ముక్తి (296)8.14, (297)8.15/బ్రహ్మ (849)17.87/(850)17.88,

37.1. కుశలా బ్రహ్మ వార్తాయాం వృత్తి హీనాస్సురాగిణః
తేప్యజ్ఞానతయా నూనం పునారాయాంతి యాంతిచ

37.2. నిమిషార్థం నతిష్ఠంతి వృత్తిం బ్రహ్మమయీం వినా
యథాతిష్టంతి బ్రహ్మాద్యాస్సనకాద్యాశ్శుకాదయ

37.3. ఇదం బ్రహ్మ పరంబ్రహ్మ సత్యంబ్రహ్మ ప్రభుర్విసః
కాలో బ్రహ్మ కలాబ్రహ్మ సుఖం బ్రహ్మ స్వయం ప్రభం

---

38. నాదబిందు-(48) ఆత్మ (695) 15.13

38.1. నిశ్శబ్దం పరమం బ్రహ్మ పరమాత్మా సమీయతే
నాదో యావన్మనస్తావ న్నాదాంతే మనోన్మనీ

---

39. ధ్యాన బిందు-8/12/13 ఆత్మ (696) 15.14, అవిద్యాన్నింద (105) 3.7/3.8

39.1. వృక్షంతు సకలం విద్యాచ్ఛాయాతస్యై వనిష్కళా
సకలే నిష్కళే భావే సర్వత్రాత్మా వ్యవస్థితః

39.2. అకారః సీత వర్ణస్స్యాద్రజోగుణ ఉదీరతః
ఉకార స్సాత్విక శ్శుక్లో మకారః కృష్ణ తామసః

స్వాద్యమస్వాద్యమని తెలియుచుండు, అదియె ప్రజ్ఞానమని చెప్పబడియె.
సృష్టికర్త యందు దేవతలయందు, మనుష్యులు అశ్వములు గోవులందు
ఏ ఒక చైతన్యముండు నదియే బ్రహ్మ. అంత, నాయందున్న ప్రజ్ఞానము కూడ బ్రహ్మ.

---

**36.** వజ్రసూచికోపనిషత్తు

తా॥ సత్యమైనది, జ్ఞానమైనది, ఆనందమైనదియును ఐన ఆత్మను తనకంటె రెండవది లేనిదైన బ్రహ్మముగా తెలియవలెను, భావించవలెను. (అట్టి జ్ఞాని బ్రాహ్మణుడు).

---

**37.** తేజోబిందు ఉపనిషత్తు

తా॥ బ్రహ్మ వార్తల యందు కుశలుండుయైన
ఆచార హీనుండు రాగి యైన వాడు
అజ్ఞానమునందు మునిగి పోయి
మరల మరల వచ్చి పోవు చుండు

తా॥ జ్ఞానులు నిమిషార్థమైన కూడ వుండబోరు
బ్రహ్మమయమైన దృష్టిలేక
యెట్లు వుంద్రు బ్రహ్మాదులైన వారు
సనకాదులు శుకాదులైన వారు

తా॥ ఇదియు బ్రహ్మ పరము బ్రహ్మ
సత్యమ్ము బ్రహ్మ ప్రభువు యతడు
కాలము బ్రహ్మ కళలు బ్రహ్మ
సుఖము బ్రహ్మ స్వయం జ్యోతి.

---

**38.** నాదబిందు ఉపనిషత్తు

తా॥ నిశ్శబ్దము పరమము బ్రహ్మమనియు
పరమాత్మ యది చెప్పబడును
నాదముండు వరకు మనసుయుండు
నాదాంతమున మనోన్మనీయమగును *(మనోన్మనీ=మనస్సు లయమై కరిగిపోవుట)*

---

**39.** ధ్యానబిందు ఉపనిషత్తు

తా॥ వృక్షమ్ము సకల విద్యారూపమ్ము చూడ, దాని ఛాయ నిష్కల తురీయమ్ము గూడ
సకల నిష్కళల భావమ్ములందు, సర్వత్ర ఆత్మ వ్యవస్థితమ్ము ఎపుడు
(కనిపించే వృక్షము సకల విద్యల యొక్క మొదలు, మధ్య చివరల రూపమైన ఓంకారము యొక్క రూపము అయితే, దానిక్రిందనే వెంటనే వున్న నీడ-పైకి కనిపించని నిరూపమైన బిందువు.)

తా॥ అకారమ్ము పీతవర్ణము రజో గుణము చూడ,
ఉకారము సాత్వికమ్ము తెలుపు మకారమ్ము నలుపు

39.3. అష్టాంగంచ చతుష్పాదం త్రిస్థానం పంచదైవతం
ఓంకారం యో నజానాతి బ్రాహ్మణో నభవేత్తు సః

---

40. బ్రహ్మవిద్య-13 బ్రహ్మ (808) 17.46

40.1. యస్మి న్సంలీయతే శబ్ద స్తత్పరబ్రహ్మ గీయతే

---

41. యోగతత్త్వ-8/142 నపుంసక లింగ (667) 14.24

41.1. నిష్కలం నిర్మలం శాంతం సర్వాతీతం నిరామయం

41.2. తదేవ జీవరూపేణ పుణ్యపాప ఫలైర్వృతమ్

41.3. నిషిద్ధైర్నవభిద్వారైర్నిర్జనేనిరుపద్రవే
నిశ్చితం త్వాత్మమాత్రేణావశిష్టం యోగసేవయా

---

42. ఆత్మబోధ-15 మనన (252)7.9,(253)7.10/(264)7.21,(265)7.22

42.1. ప్రాణాశ్చలంతు తద్ధర్మైః కామైర్వా హన్యతాం మనః

42.2. ఆనందబుద్ధిపూర్ణస్య మమదుఃఖం కథం భవేత్

42.3. చిద్రూపత్వా న్నమే జాడ్యం సత్యత్వాన్నానృతం మమ

42.4. ఆనందత్వా న్న మే దుఃఖ మజ్ఞానా ద్భాతి సత్యవత్

---

43. నారదపరివ్రాజక-3-7/8 జీవన్ముక్తి (298)8.16,(299)8.17

43.1. అధ్యాత్మరతి రాసీనో నిరపేక్షో నిరాశిషః

43.2. సర్వద్వంద్వై ర్వినిర్ముక్తో బ్రహ్మణ్యేవావతిష్ఠతే

---

44. త్రిశిఖిబ్రాహ్మణ-58,59,20 సమాధి (544)10.25, (545)10.26, (547)10.28

44.1. అహమేవ పరంబ్రహ్మ బ్రహ్మోహమితి సంస్థితిః

44.2. సమాధి స్సతు విజ్ఞేయ స్సర్వవృత్తి నిరోధకః

తా॥ విశ్వతైజస విరాడ్డిరణ్య గర్భాంతర్యామి కూటస్థ పరమాత్మలను ఎనిమిది లింగములును (అకార, ఉకార, మకార, అర్ధమాత్ర, నాద, బిందు, కళ, కళాతీతము, అ,ఉ,మ(.) అను నాలుగు పాదములును, జాగృత్స్వప్న సుషుప్తి మూడు స్థానములును బ్రహ్మ-విష్ణు-మహేశ్వర-రుద్ర-సదాశివులను పంచదైవతముల స్వరూపమైన ఓంకారమైన ప్రణవ ధ్యానము చేయనివాడు, దానిని తెలియనివాడు బ్రాహ్మణుడు కాదు.

---

**40.** బ్రహ్మవిద్య ఉపనిషత్తు

తా॥ దేనియందు శబ్దము బాగుగ లయించుచున్నదో అది పరబ్రహ్మమని చెప్పబడుచున్నది.

---

**41.** యోగతత్త్వ ఉపనిషత్తు

తా॥ షోడశ కళలులేనిది, నిర్మలమైనది, శాంతమైనది అన్ని దృశ్యములకు అతీతమైనది, నిరామయ మైనది అయిన బ్రహ్మమే పుణ్యపాపములతో గూడిన జీవరూపముగ నున్నది.

తా॥ నవ ద్వారములను బంధించి జనసంచారములేని ఉపద్రవము లేని, ఏకాంత ప్రదేశమున సాధన చేసి ఆత్మ (బ్రహ్మ) మాత్రముగా మిగిలి యుండవచ్చును. ఇది నిశ్చయము. ఇది ఉపనిషత్తు.

---

**42.** ఆత్మబోధ ఉపనిషత్తు

తా॥ ప్రాణములు తమ ధర్మములాచరించు గాక.
కామములు మనస్సును చలింపచేయు గాక.

తా॥ ఆనంద బుద్ధి పూర్ణుండనైన నాకు.
హాని, దుఃఖము ఎట్లు కలుగగలదు ?

తా॥ చైతన్య రూపమైనందువలన నాకు జాడ్యంబు లేదు.
సత్యరూపమైనందువలన అనృతంబు నాకు లేదు.

తా॥ ఆనందరూపమైనందు వలన దుఃఖంబిక నాకు లేదు
అజ్ఞానము వలన అవి ఉన్నట్లు కనిపించుచుండు.

---

**43.** నారదపరివ్రాజక ఉపనిషత్తు

తా॥ అధ్యాత్మారతిన ఆసీనుడైనవాడు
అపేక్షలు ఆశీస్సులు లేనివాడు

తా॥ సర్వద్వంద వినిర్ముక్తుడైనవాడు
బ్రహ్మమునందె తిష్ఠించియుండు

---

**44.** త్రిశిఖిబ్రాహ్మణ ఉపనిషత్తు

తా॥ నేనుయే బ్రహ్మమ్ము, బ్రహ్మమ్ము నేను
అను జ్ఞాన సంస్థితియందుడటమ్ము

44.3. ధ్యానస్య విస్మృతి స్సమ్య క్సమాధి రభిధీయతే

---

45. సీత-2 మహావాక్యములు లేవు.

45.1. మూల ప్రకృతి రూపత్వాత్సా సీతా ప్రకృతి స్స్మృతా
ప్రణవ ప్రకృతి రూపత్వాత్సా సీతా ప్రకృతి రుచ్యతే

---

46. యోగచూడామణి-5 జీవబ్రహ్మైక్య (233)6.28, (234)6.28, (235)6.30

46.1. సకారః ఖేచరీ ప్రోక్తః త్వంపదంచేతి నిశ్చితం

46.2. హకారః పరమేశ స్స్యాత్ తత్పదంచేతి నిశ్చితం

46.2. సకారో ధ్యాయతే జంతుర్హకారోహి భవేద్ధ్రువం

---

47. నిర్వాణ-1 మహావాక్యము లేదు.

47.1. పరమహంసస్సోహమ్
(పంచ కర్మేంద్రియములు, పంచ జ్ఞానేంద్రియములు, పంచ ప్రాణములు, అంతరంగము (16 కళలు)లకు ఆవలపైన ఆత్మ పరమహంసగా పరబ్రహ్మము అగును. ఆ పరమహంస నేనుయే.)

---

48. మండల బ్రాహ్మణ-1.2/2.2 బ్రహ్మ స్వరూప (778)17.16/ స్వానుభూతి (407)9.6

48.1. సచ్చిదానందతేజః కూటస్థరూపం తారకం బ్రహ్మ

48.2. శుద్ధాద్వైత బ్రహ్మోహం

---

49. దక్షిణామూర్తి-6 మహావాక్యములు లేవు.

49.1. మౌనముద్రా, సోఽహమితి యవదాస్థితిస్సానిష్ఠా
భవతి, తదభేదేన మన్వామ్రేడనం జ్ఞానసాధనం
చిత్తే తదేక భావనా పరకరః

తా॥ ఆ పరబ్రహ్మము, చిన్మాత్రుండు నేను అనెడి చింతన ధ్యానమనగబడియె ధ్యానము గూర్చి పూర్తి విస్మృతి అది యే సమ్యక్సమాధి అని చెప్పబడియె.

---

**45.** సీత ఉపనిషత్తు

తా॥ మూల ప్రకృతి రూపమ్ము వలన, ఆ సీత ప్రకృతిగ స్మరించబడియె. ఓంకార ప్రకృతి రూపమ్ము వలన, ఆ సీత ప్రకృతి అని అనగబడియె.

---

**46.** యోగచూడామణి ఉపనిషత్తు

తా॥ సకారము జీవుడు, "త్వం" పదవాచ్యుడు. హకారము "తత్" పదవాచ్యము. తదుభయులకు నైక్యము కలుగచేసిన పదము బిందువనియు, బుద్ధిఅనియును చెప్పబడును. ఇట్లు హంస మంత్రమును (హంస-సోऽహం) ప్రతి భూత హృదయము బోధించుచున్నది. సద్గురు కటాక్షమున దాని రహస్యమునెరిగి బ్రహ్మానుసంధానము చేయుచుండవలయును.

(ఉచ్ఛ్వాసమున-గాలి పీల్చునపుడు - "సో" అగును.

నిశ్వాసమున-గాలి వదులునపుడు - "హం" అగును.

అట్లు ప్రతి శ్వాస-నిశ్వాస హంస, సోహం - "మంత్రము" యగును).

తా॥ సకారవాచ్యుడైన జీవుడు ధ్యానించుచున్నాడు. ఆ హేతువు వలన హకారవాచ్యమైన బ్రహ్మము నిశ్చయముగనగుచున్నాడు. (భ్రమరీ కీటకన్యాయముచే ధ్యానము వలన జీవుడు బ్రహ్మము యగుచున్నాడు).

---

**47.** నిర్వాణ ఉపనిషత్తు

తా॥ ఆ పరమహంసను నేనే.

---

**48.** మండలబ్రాహ్మణ ఉపనిషత్తు

తా॥ బ్రహ్మము సత్యజ్ఞానానంద ప్రకాశమైన ప్రత్యగాత్మ స్వరూపము, సూర్యచంద్రాగ్ని మండల మధ్యమున హిరణ్మయమై నీవారశూకము (వరిగింజకొన) వంటి సూక్ష్మరూపముగ నున్న తేజస్సు.

తా॥ శుద్ధమైన, మాయా సంబంధములేని, అద్వితీయమైన బ్రహ్మమును నేను. (అహంకారము లేని జ్ఞానభక్తి శుద్ధాద్వైతము)

---

**49.** దక్షిణామూర్తి ఉపనిషత్తు

తా॥ మౌనమే ముద్ర. "ఆ బ్రహ్మమే నేను" అను స్థితియే నిష్ఠ.

"సోऽహం" మంత్ర జపమే సాధనము. చిత్తమును ఏకాగ్రముచేసి ఆత్మ నిలుపుటయే పరికరము.

50. శరభ-7 మహావాక్యములు లేవు.

50.1. బ్రహ్మార్పణం బ్రహ్మహవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహతమ్
బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మ కర్మ సమాధినా

---

51. స్కంద-5 మహావాక్యములు లేవు.

51.1. స ఏవ హి పరంబ్రహ్మ, తద్బ్రహ్మాఽహం నసంశయః
జీవశ్శివశ్శివో జీవ స్స జీవ కేవలః శివః

---

52. మహానారాయణ-4,5,6 బ్రహ్మ (788)17.26/స్త్రీలింగ (632)13.1/పుంలింగ (613)12.12

52.1. అద్వితీయపరమానంద నిత్య శుద్ధ బుద్ధ ముక్త
సత్యరూప వ్యాపకాభిన్నా పరిచ్ఛిన్నం బ్రహ్మ

52.2. అలౌకిక పరమానందలక్షణాఖండామిత తేజోరాశిః

52.3. అద్వైతపరమానందో విభుర్నిత్యో నిష్కలంకో
నిర్వికల్పో నిరంజనో నిరాఖ్యాత శ్శుద్ధో దేవ ఏకోనారాయణో నద్వితీయోస్తి క్వశ్చిత్

---

53. అద్వయతారక-2 అవశిష్ట (856) 18.1

53.1. జీవేశ్వరౌ మాయికామితి విజ్ఞాయ
సర్వవిశేషం నేతినేతీతి విహాయ
యదవశిష్యతే తదద్వయం బ్రహ్మ

---

54. రామరహస్య-1.3/1.3, 5.2/5.2 బ్రహ్మ (840)17.77, (841)17.78, (843)17.71, అవిద్యాన్నింద (238)6.33, జీవబ్రహ్మైక (239)6.34

54.1. రామఏవ పరం బ్రహ్మ రామఏవ పరం తపః

54.2. రామఏవ పరంతత్త్వం శ్రీరామో బ్రహ్మతారకం

54.3. బీజమాయా వినిర్ముక్తం పరంబ్రహ్మేతి కథ్యతే

54.4. నమఃస్తమర్థో విజ్ఞేయో రామః తత్ పద ముచ్యతే

54.5. అసి ఇతి అర్థే చతుర్థీ స్యాత్
ఏవం మంత్రేషు యోజయేత్

**50.** శరభ ఉపనిషత్తు

తా॥ అర్పణము బ్రహ్మము నర్పింతంబు నరయ బ్రహ్మ
యర్పణాగ్ని బ్రహ్మంబు నర్పణాహతము బ్రహ్మ
కర్మలన్ని బ్రహ్మమ్ము యనుచు బ్రహ్మార్పణము చేయ
మది పొందెడిది బ్రహ్మము సర్వము బ్రహ్మమయము. *(భ.గీ. IV-24లో ఇదే శ్లోకం కలదు.)*

---

**51.** స్కంద ఉపనిషత్తు

తా॥ అతడె ఆ పరబ్రహ్మ చూడ
ఆ బ్రహ్మము నేనె సంశయమ్ము లేదు
జీవుడు శివుడు, శివుడు జీవుండు గూడ
ఆ జీవుడు కేవలమ్ము శివుడు.

---

**52.** మహానారాయణ ఉపనిషత్తు

తా॥ బ్రహ్మము అద్వితీయమై, పరమానందమై, నిత్యమై, నిస్సంగమగుటచే పరిశుద్ధమై, అవిద్యాముక్తమై, కాలత్రయాతీత సత్యరూపమై, సర్వవ్యాపకమై, సజాతీయ విజాతీయ స్వగత బేధములు లేనిదై దేశకాల వస్తు పరిచ్ఛిన్నము గాని అనంతము.

తా॥ పరబ్రహ్మమైన సంవిత్తు విషయ సంబంధము కాని నిరతిశయ ప్రేమ స్వరూపమైనది. ఆమె అఖండ తేజోరూపమైనది. (ఆమె లలితా మహాత్రిపుర సుందరి).

తా॥ అద్వితీయమైన పరమానందమే స్వరూపముగా కలవాడు, వ్యాపకుడు, శాశ్వతుడు, నిర్మలుడు, సంకల్పము లేనివాడు, అంటులేనివాడు, ఇట్టివాడని చెప్పవీలు కానివాడు, పరిశుద్ధుడు అయినవాడు దేవుడు ఒక్కడే నారాయణుడు, రెండవ వాడు ఒక్కడును లేడు.

---

**53.** అద్వయతారక ఉపనిషత్తు

తా॥ జీవుడు, ఈశ్వరుడు మాయా సంబంధము కలవారని తెలుసుకొని,
సర్వవిషయములను నేతి, నేతి-లేదు, లేదు అని విడిచిపెట్టగా, ఏది శేషించుచున్నదో, మిగులు చున్నదో, అదియే అద్వయమైన రెండవది లేని పరబ్రహ్మము.

---

**54.** రామరహస్య ఉపనిషత్తు

తా॥ రాముడే పరబ్రహ్మము, రాముడే పరమ తపము

తా॥ రాముడే పరమ తత్త్వము, శ్రీరాముడు తారక బ్రహ్మము

తా॥ మూల ప్రకృతి నుండి విడువబడిన శుద్ధ చైతన్యము బ్రహ్మమని చెప్పబడుచున్నది.

తా॥ నమః అనునది "త్వమ్" అని తెలుసుకొనవలెను-రామః అనునది "తత్" పదమని అనబడినది.
అయ-అనునది చతుర్థ్యంతము "అసి" అని తెలుసుకోవాలి.
రామయనమః అంటే "తత్త్వమసి" అని తెలుసుకోవాలి.
(అదే విధముగ నమః అంటే "అహం" అని రామః అంటే "బ్రహ్మ" అని, అయ అనునది "అస్మి" అని తెలుసుకోవాలి.)

55. రామోత్తరతాపిని-7 స్వానుభూతి (410) 9.9

51.1. సదోజ్జ్వలోవిద్యా తత్కార్యహీనః స్వాత్మాబంధహర స్సర్వదా
ద్వైతరహిత ఆనందరూప స్సర్వాధిష్ఠానచిన్మాత్రో నిరస్తావిద్యా
తమోమోహేవాహం ఓం, తద్యత్పరంబ్రహ్మ రామచంద్ర చిదాత్మ
కస్సోహమోంత ద్రామభద్రపరంజ్యోతి స్సోఽహమోం

56. వాసుదేవ-6 బ్రహ్మ స్వరూప (834) 17.72

56.1. సద్రూప మద్వయం బ్రహ్మ ఆదిమధ్యాంతవర్జితం

57. ముద్గల-7 నపుంసక (652) 14.9

57.1. తద్బ్రహ్మతాపత్రయాతీతం షట్కోశవినిర్ముక్తం షడూర్మివర్జితం
పంచకోశాతీతం షడ్భావవికారశూన్యం ఏవమాది సర్వవిలక్షణం
నిర్గుణం నిరుపప్లవం జ్యోతిరాభ్యంతరం సర్వమాయాతీతం
ప్రత్యగేకరస మద్వితీయం

58. శాండిల్య-2-40 సమాధి (520)10.1, నపుంసక (654)14.11

58.1. జీవాత్మపరమాత్మైక్యావస్థా త్రిపుటిరహితా పరమానందస్వరూపా శుద్ధచైతన్యాత్మికా సమాధిః

58.2. యత్త త్సత్యం విజ్ఞాన మానందం నిష్క్రియం నిరంజనం సర్వగతం
సుసూక్ష్మం సర్వతోముఖ మనిర్దేశ్యం అమృతం నిష్కలం

ఈ విధముగ "రామాయ నమః" అనునది "తత్త్వమసి" మరియు "అహం బ్రహ్మోస్మి" అనే రెండూ మహావాక్యములు గల మహామంత్రము).

(ఈ విధముగ ఏ మంత్రములోనైనను నమః, నమో అనునది 'త్వం' అని, మంత్ర లక్ష్యము (పరమాత్మ) 'తత్' అని, అయ అనునది 'అసి' అని తెలుసుకోవాలి. అదే విధముగ అహంబ్రహ్మోస్మి).

(అన్నీ మంత్రములు "తత్త్వమసి" అని, "అహంబ్రహ్మోస్మి" అని బోధిస్తున్నాయి.).

---

**55.** రామోత్తరతాపిని ఉపనిషత్తు

తా॥ నేను ఎల్లప్పుడు ప్రకాశించువాడను, అవిద్యయును తాత్కార్యమైన సంసారమును లేనివాడను, ఆత్మను బంధ రూపముగ నుంచు అవిద్యను హరించువాడను, ఎప్పుడును ద్వైతము లేనివాడను, ఆనందరూపుడను, కొట్టబడిన అవిద్యామయమైన చీకటిగలవాడను కావున శుద్ధ బ్రహ్మమును. ఓం. ప్రకృతికి పరమైన బ్రహ్మము ఏదియో అది చిద్రూపుడైన రామచంద్రుడు, రామచంద్రుడే నేను. ఆ బ్రహ్మము పరంజ్యోతి స్వరూపుడైన రామభద్రుడు, ఆ రామభద్రుడు నేను.

---

**56.** వాసుదేవ ఉపనిషత్తు

తా॥ మూల ప్రకృతి నుండి విడువబడినది అని పరబ్రహ్మము చెప్పబడుచున్నది. బ్రహ్మము సద్రూపము, అద్వితీయమైనది, ఆదిమధ్యాంతములు లేనిది.

---

**57.** ముద్గల ఉపనిషత్తు

తా॥ ఆ బ్రహ్మము తాపత్రయమతిక్రమించినది (తాపత్రయములు లేనిది), స్థూలదేహాంశములైన యారుకోశములు లేనిది ఊర్ములారును లేనిది, పంచకోశములు నతిక్రమించినది (కానిది), ఆరుభావ వికారములు కలదిగాదు, త్రిగుణములు లేనిది, ఉపద్రవము లేనిది, అంతర్బాహ్యము లందుండు ప్రకాశ స్వరూపము, శుద్ధ సత్వ మలిన సత్వములను భేదములనుండు మాయ నతిక్రమించినది, ప్రత్యగభిన్న స్వరూపమైనది, తనకంటె రెండవది లేనిది.

---

**58.** శాండిల్య ఉపనిషత్తు

తా॥ జీవాత్మ పరమాత్మ లిర్వులకు నైక్యమగు నవస్థయు, ధ్యానము, ధ్యేయము, ధ్యాతయను త్రిపుటిలేనిదియు, ఉత్కృష్టానందమే స్వరూపముగా గలదియు, శద్ధుచైతన్య స్వరూపమైనదియు, సమాధియనబడును.

తా॥ సద్రూపమును, చిద్రూపమును, ఆనందరూపమును, క్రియలేనిదియు, నిర్దోషమైనదియు, సమస్తముననున్నదియు, శరీరములేమి సూక్ష్మమని వ్యవహరింపబడుచున్నదియు, అంతట ముఖములుగలదియు, చెప్పుటకు శక్యము కానిది, నాశరహితమైనదియు, షోడశకళలు లేనిదియు, ఏదియో అది బ్రహ్మము.

**59. పైంగల-I-2, 3-3** **అవశిష్ట (857)18.2, (938)20.7**

**59.1.** జీవభావ జగద్భావ బాధే ప్రత్యగభిన్నం బ్రహ్మైవావశిష్యతే

**59.2.** బ్రహ్మాండం తద్గతలోకాని కార్యరూపాంశ్చ కారణత్వం ప్రాపయిత్వా
తతస్సూక్ష్మాంగం కర్మేంద్రియాణి ప్రాణాంశ్చ జ్ఞానేంద్రియాణి అంతః
కరణచతుష్టయం చైకీకృత్య సర్వాణిభౌతికాని కారణేభూతపంచకే
సంయోజ్య భూమిం జలే జలం వహ్నౌ వహ్నిం వాయౌ వాయు
మాకాశే చాకాశ మహంకారే చాహంకార మహతి మహదవ్యక్తే
అవ్యక్తం పురుషే క్రమేణ విలీయతే విరాడ్హిరణ్యగర్భేశ్వరా
ఉపాధివిలయాత్పరమాత్మని లీయంతే

---

**60. భిక్షుక-(3)** **మహావాక్యములు లేవు.**

**60.1.** అథ జాతరూప ధరా నిర్ద్వందా నిష్పరిగ్రహా
శ్శుక్ల ధ్యానసరాయణా ఆత్మనిష్ఠాః ప్రాణ
సంధరకార్థం యథోక్తకాలే భైక్షమాచంత
శ్శూన్యాగార దేవ గృహ తృణకూట
వల్మీక వృక్షమాల కులాల శాలా
అగ్నిహోత్ర శాలా నదీపులిని గిరికందర
కోటర నిర్ఘర స్థందిలే తత్ర బ్రహ్మామార్గే
తత్ర బ్రహ్మామార్గే సమ్యంక్సంపన్నా శ్శుద్ధ
మానసాః పరమహంసా సన్యాసేన
దేహత్యాగం కుర్వంతి, తే పరమహంసా నామ ఇత్యుపనిషత్

---

**61. మహా-3-4, 3-4, 2-11, 2-11, 4-14** **విధి (33)1.33,(34)1.34, బ్రహ్మ ()17.62, అవశిష్ట ()18.7/()18.8**

**60.1.** చిత్తం కారణ మర్థానాం తస్మిన్సతి జగత్త్రయం

**60.2.** తస్మిన్ క్షీణే జగత్క్షీణం తచ్చికిత్స్యం ప్రయత్నతః

**60.3.** ప్రజ్ఞానమేవ తద్బ్రహ్మ సత్య ప్రజ్ఞానలక్షణం

**60.4.** తత స్తిమితగంభీరం నతేజో నతమస్తతం

**60.5.** అనాఖ్య మనభివ్యక్తం సత్కించి దవశిష్యతే

**59.** పైంగల ఉపనిషత్తు

తా॥ మేఘావరణ నశించగ నది వరకు నున్న సూర్యబింబము స్పష్టముగ ప్రకాశించు విధమున బ్రహ్మమున కల్పించబడిన కార్యమైన జగజ్జీవేశ్వరాది బేధము నశించుచుండగా బ్రహ్మము శేషించి ప్రకాశించుచుండును.

తా॥ పరబ్రహ్మము బ్రహ్మాండమును కార్యరూపములుగానున్న బ్రహ్మాండములోని లోకములను కారణస్వరూపమును పొందింపచేసి, తరువాత సూక్ష్మ శరీరాంగ సముదాయమైన కర్మేంద్రియములను, ప్రాణములను, జ్ఞానేంద్రియములను అంతఃకరణ చతుష్టయమును ఒక్కటిగా చేసి, సమస్తమైన భూత కార్యములను, భూమిని జలమందు, జలమును అగ్నియందును, అగ్నిని వాయువు నందును, వాయువును ఆకాశమందును, ఆకాశమును అహంకారమునందును, అహంకారమును మహతత్త్వమునందును, మహత్తును అవ్యక్తమందును వరుసగా లయింపచేయుచున్నది. అవ్యక్తము కూటస్థునియందు, కూటస్థుడు ప్రకృతియందు, ప్రకృతి సమస్తమునకు పరుడైన పురుషుని (పరమాత్మ) యందు ఐక్యమునందుచున్నవి.

---

**60.** భిక్షుక ఉపనిషత్తు

తా॥ పరమహంసలు జాతరూపధర్ములై, ద్వందములు లేనివారై ఏమియును పరిగ్రహించక ఆత్మ ధ్యాన పరాయణులై, ఆత్మనిష్ఠులై ప్రాణములు నిలుచుటకు భిక్షవృత్తి చేయుచు, శూన్యమైన యిల్లు, గుడి, గడ్డిపొదలు, పుట్ట, చెట్టు మొదలు, కుమ్మరి యిల్లు, అగ్నిహోత్రశాల, నదిలోని యిసుక తిన్నెలు, కొండ గుహలు, చెట్టు తోర్రలు, సెలయేరుల గట్లు మొదలైన చోట్ల నివసింతురు.

అచట బ్రహ్మనిష్ఠాతులై పరిశుద్ధమైన మనసు కలవారై, పరమహంసల ఆచరించు సన్యాసములో దేహమును త్యజింతురు. వారు పరమహంసలు. ఇది ఉపనిషత్తు.

---

**61.** మహోపనిషత్తు

తా॥ చిత్తము పదార్థములకు కారణము.

తా॥ ఆ చిత్తము వుండగా మూడు జగములు వుండును. ఆ చిత్తము క్షీణించగా జగములు క్షీణించును. ప్రయత్నముచే, సాధనచే, చిత్తమును సరిచేయవలెను.

తా॥ కారణరూపమైన మాయను, తత్కార్యమైన నీశ్వరుని యవిద్యను తత్కార్యమైన జీవుని నిషేధించగా వేరులేనిదియు, స్పష్టము కానిది, ఇంద్రియములకు విషదీకరించుటకు శక్యము గానిదియు, శూన్యముగాని యొక వస్తువు గోచరించుచున్నది. అదియే పరబ్రహ్మము.

తా॥ ఆ బ్రహ్మము సత్యరూపము చిద్రూపము, ప్రజ్ఞాన స్వరూపము అయినది.

62. శారీరక-33 మహావాక్యములు లేవు.

62.1. మనోబుద్ధి రహంకారఃఖని లాగ్ని జలానిభూః ఏతా
ప్రకృతయ త్వష్టా వికారాష్షోడ పాపరే, శ్రోత్రం
త్వక్చక్షుషీ జిహ్వాఘ్రాణంచైవ తు పంచవమ్
శారీరక పాయూపస్థా కరౌపాదౌ వాక్చైవ దశి మీమతా
శబ్దః స్పర్శశ్చ రూపంచా రసోగంధోస్తై దైవచ,
త్రయోవింశతి రేతాని ప్రకృతాని, చతుర్వింశతిరవ్యక్తం ప్రధానం, పురుషః పర ఇత్యుపనిషత్

---

63. యోగశిఖ-II-3, II-4 నపుంసక (674)14.31,(675)14.32

63.1. శుద్ధం సూక్ష్మం నిరాకారం నిర్వికారం నిరంజనం

63.2. అప్రమాణ మనిర్దేశ్యం అప్రమేయ మతీంద్రియం

---

64. తురీయాతీత :(అవధూత) మహావాక్యములు లేవు.

64.1. స్వాత్మా నిష్ఠానుకూలేన సర్వం విస్మృత్య తురీయాతీతావధూత వేక్షేణఉద్వైత
నిష్ఠాపరః ప్రణవాత్మకత్వేన దేహత్యాగం కరోతియస్సోవధూతస్సకృతకృత్యో
భవతి, ఇత్యుపనిషత్

---

65. సన్న్యాస -2-11 బంధమోక్ష (86) 2-20

65.1. కర్మణా బధ్యతే జంతు ర్విద్యయాచ విముచ్యతే

65.2. ప్రవృత్తిర్ద్వివిధా ప్రోక్తా మార్జారీచైవ వానరీ, జ్ఞానాభ్యాస వతాయోతుర్వానరీభాక్త మేవచ

---

66. పరమహంస పరివ్రాజక-12, 12 విధి (10)1-10, జీవన్ముక్తి (92) 8-10

66.1. బ్రహ్మైవాహస్మీతి త్యనవరతం బ్రహ్మప్రణవానుసంధానేన
కృత కృత్యో భవతి స పరమహంసపరివ్రాట్

---

67. అక్షమాలిక-1,2,3,4,5,6,7,8 మహావాక్యములు లేవు.

అక్షమాలిక ఉపనిషత్తు 51 అక్షర శక్తుల మహాశక్తిమంత్ర కూటము. 'అ' నుండి 'క్ష' వరకు 51 మంత్రములు పరాశక్తిని పరబ్రహ్మను ఆహ్వానము చేసి, అభిమంత్రించి, అభిస్థాపించి, అక్ష తలలో అక్షర పరబ్రహ్మమును, అక్షర పరాశక్తిని ప్రతిష్ఠామను చేస్తాయి. 51 శక్తులు ప్రతి అక్షర, అక్షయ శక్తి గల అక్షతలుగా అవతరిస్తాయి.

**62.** శారీరక ఉపనిషత్తు

తా॥ మనస్సు, బుద్ధి, అహంకారము, ఆకాశము, వాయువు, అగ్ని, జలము, భూమి అన్నవి. 8 ప్రకృతులు. చెవి, చర్మము, కన్ను, నాలుక, ముక్కు, గుదము, ఉపస్థ, చేతులు, కాళ్లు, వాక్కు, శబ్దము, స్పర్శ, రూపము, రసము, గంధము అను పదునేను. ముందు చెప్పబడిన 8 ప్రకృతులు మరియు ఈ 15 వికారములు కలిసి 23 తత్త్వములు. 23వ తత్త్వము అవ్యక్తమైన ప్రధానము. ఈ ప్రధానము కన్న పరమైనవాడు, శ్రేష్ఠుడు, పురుషుడు. ఇది ఉపనిషత్తు.

---

**63.** యోగశిఖ ఉపనిషత్తు

తా॥ శుద్ధమైనది, సూక్ష్మమైనది, ఆకారములేనిది, వికారము కానిది, నిర్ధోషము, అంటులేనిది, ప్రమాణము గోచముకానిది, నిర్దేశించబడనిది, ఇంద్రియాతీతమైనది ఆ పరబ్రహ్మము.

---

**64.** తురీయాతీత ఉపనిషత్తు

తా॥ స్వాత్మానిష్ఠానుకూలముగా సర్వమును విస్మరించి, తురీయాతీత అవధూతగా (వేషముతో, రూపముతో) అద్వైత నిష్ఠాపరుడై ప్రణవాత్మకముగా ఎవరు దేవత్యాగము చేయునో, అతడు అవధూత, అతడు కృతకృత్యుడు అగును. ఇట్లు ఉపనిషత్తు.

---

**65.** సన్న్యాస ఉపనిషత్తు

తా॥ కర్మ వలన జీవి బంధించబడును, విద్య వలన జీవి విముక్తినందు.

తా॥ ప్రవృత్తి యది రెండు విధములుండు, మార్జాలీ మరియు వానరీ యనుచు
వానరీ యనగ జ్ఞానాభ్యాస మదియ మార్జాలీ యనగ పరాభక్తి నదియ.

---

**66.** పరమహంస పరివ్రాజక ఉపనిషత్తు

తా॥ బ్రహ్మమే నేనని ఎల్లప్పుడు యోజించుటచే, ఎవరు చేయబడిన కార్యములు గలవాడు (ఇంకను చేయుటకు మిగలనివాడు) అగుచున్నాడో అతడు పరమహంస.

---

**67.** అక్షమాలిక ఉపనిషత్తు

ఇపుడు నిదర్శనంగా అ, ఓం, క్ష అక్షరాల అక్షర శక్తులను, అక్షతలను దర్శించుకొందాము

**67.1.** ఓం అంకార మృత్యుంజయ, సర్వవ్యాపక ప్రథమేతిష్ఠ అక్షే ప్రతితిష్ఠ

..................................................................

**67.2.** ఓం ఓంకార సర్వవాఙ్మయ, వశ్యకర, చతుర్ధశే అక్షే ప్రతితిష్ఠ

..................................................................

**67.3.** ఓం క్షంకార పరాపరత్వ జ్ఞాపక, పరజ్యోతిరూప శిఖామణే ప్రతితిష్ఠ

..................................................................

అథోవాచ (గుహ)

"ఓం నమస్తే భగవతి మంత్రమాతృకే, అక్షమాలికే, సర్వవశంకరి,

ఓం నమస్తే భగవతి మంత్రమాతృకే, అక్షమాలికే శేషస్తంభిని

ఓం నమస్తే భగవతి మంత్రమాతృకే అక్షమాలికే, ఉచ్చాటని ఓంన్నమస్తే"

---

**68.** అవ్యక్త-68.1 మహావాక్యములు లేవు.

**68.1.** పురాకిలేదం న కించనా సీద్ నద్యౌర్నాంతరిక్షం నపృథివీ కేవలజ్యోతిరూప
మనాద్యనంత మనణ్వ స్థూల రూపమరూపం రూపవద విజ్ఞేయం
జ్ఞానరూపమానంద మయమాసీద్, తదనృత్తద్ద్వేధాఽ భూత్ హరితమేకమ్
రక్త మ పరమ్, తత్రక్తం తత్పుంసో రూపమభూత్, యద్ధరితం తన్మాయాయాః
తౌసమాగచ్ఛతః తయోర్వీర్య మేవ మనందత్,
తదవర్ధత, తదండభూద్ధైయం, తత్పరిణవ మానయభూత్

---

**69.** ఏకాక్షర-1.1 మహావాక్యములు లేవు.

**69.1.** ఏకాక్షరే త్వక్షరే తాస్తి సోమేసుషహ్నే యాం దేహ ధ్రధీ స ఏకః
త్వం విశ్వభూర్భూతపతి, పురాణ పర్జన్య ఏకో భువనస్య గోప్తా
విశ్వేనిమగ్నః పదవీః కవీనాం త్వం జాతవేదో భువసన్య నాథః
అజాతమగ్రే న హిరణ్యరేతా యజ్ఞస్త్వమేకైక విభుః పురాణః

---

**70.** అన్నపూర్ణ-2.2/5.3 బ్రహ్మస్వరూప (162)17.35,(163)5.12,(844)17.82.,(845)17.83./
జీవన్ముక్తి (316)8.34,(317)8.35, స్వానుభూతి (417)9.16.

**70.1.** మాభవ గ్రాహ్యభావాత్మా గ్రాహకాత్మాచ మాభవ

**70.2.** భావనా మఖిలాం త్యక్త్వా యచ్ఛేషం తన్మయోభవ

తా॥ ఓం అంకారము, మృత్యుంజయము, సర్వ వ్యాపకము ప్రథమ అక్షత ప్రతితిష్టము.

తా॥ ఓం ఓంకారము, సర్వవాఙ్మయము, వశ్యకరము, చతుర్ధశ అక్షత ప్రతితిష్టము.

తా॥ ఓం క్షంకారము, పరాపరత్వ జ్ఞాపక, పరజ్యోతి రూపంబు శిఖామణి అక్షత ప్రతితిష్టము.

అంత, గురు గుహుడు ప్రజాపతికిట్లని చెప్పెను.
"ఓం నమస్తే భగవతి మంత్రమాతృకా, అక్షమాలికా సర్వవశంకరీ ఓం నమస్తే
భగవతి మంత్రమాతృకా, అక్షమాలికా శేషస్తంభిని ఓం నమస్తే
భగవతి మంత్రమాతృకా, అక్షమాలికా, ఉచ్చాటనీ ఓం నమస్తే"

---

**68** అవ్యక్త ఉపనిషత్తు

తా॥ పూర్వము ఇది అంతయు (సృష్టి) లేదు. స్వర్గము లేదు, అంతరిక్షము లేదు, పృథివి లేదు. కేవలము జ్యోతి రూపము, ఆది అంతములు లేనిది, అణువు కానిది, స్థూలము కానిది, రూపము కలది మరియు రూపము లేనిది, తెలియుటకు వీలుకానిది, జ్ఞాన రూపము, ఆనందమయము అయినది వుండెను. ఇతరములేనిది ఐన ఆ ఒకటి రెండయ్యెను. ఒకటి పచ్చనిది, రెండవది ఎర్రనిది. ఎర్రనిది పురుష రూపము, పచ్చనిది మాయారూపము. వారిద్దరు కలిసికొనిరి. వారి వీర్యము నిలచినది. అది వృద్ధిపొందినది. అది సువర్ణ అండము అయినది. అది పరిణితి చెందినది. *(ఆ విధముగా అవ్యక్తము వ్యక్తముగా నయ్యెను.)*

---

**69** ఏకాక్షర ఉపనిషత్తు

తా॥ ఏకము అక్షరుదునైన బ్రహ్మ. బ్రహ్మ అక్షరమైన దీనియందు సోమదేవతాకమైన సుషుమ్నానాడి యందు, ధృడముగా ఒక్కడు వున్నాడు. నీవు విశ్వమునకు స్థానమగు, భూతములకు ప్రభువు నీవు, పురాతనుడవు, పర్జన్యుడవు, భువనములకు రక్షకుడవు, ఏకమైనవాడవు. విశ్వమందు నిమగ్నుడవై, బుద్ధిమంతులకు మార్గభూతుడవు, అన్నియు తెలిసినవాడవు, లోకములకు ప్రభువు, జన్మరహితుడవు, మొదలువుండిన హిరణ్య రేతసుడు, యజ్ఞము నీవే. నీవే పురాతన ఏకైక ప్రభువు.

---

**70** అన్నపూర్ణ ఉపనిషత్తు

తా॥ గ్రహింపబడువాడవు కాకుము, గ్రహించువాడవును కాకుము, సమస్తమైన చింతను విడిచి ఏది మిగులునది యగునో ఆ రూపుడవు అగుము.

**70.3.** సుఖదుఃఖదశాధీరం సామ్యా న్న ప్రోద్ధరంతి యం
**70.4.** నిశ్వాసాఇవ శైలేంద్రం చిత్తం తస్య మృతం విదుః

**70.5.** చిదాత్మాస్మి నిరీశోసిమ పరాపరవివర్జితః

**70.6.** బ్రహ్మచి ద్బ్రహ్మభువనం బ్రహ్మభూతపరంపరా
**70.7.** బ్రహ్మోహం బ్రహ్మచిచ్ఛత్రు ర్బ్రహ్మ చిన్మాత్ర బాంధవాః
**70.8.** అనుభూతి మయా తస్మాద్ సారం బ్రహ్మేతి కథ్యతే

---

**71.** సూర్య-3 బ్రహ్మస్వరూప (797) 17.35
**71.1.** అసావాదిత్యో బ్రహ్మ
*(ఆదిత్యాయ విద్మహే సహస్ర కిరణాయ ధీమహీ తన్నో సూర్యః ప్రచోదయాత్)*

---

**72.** అక్షి-8 జీవన్ముక్తి (320)8.38,(321)8.39
**72.1.** నిర్గ్రంధి శ్శాంతసందేహో జీవన్ముక్తో విభావనః
**72.2.** అనిర్వాణోఽపి నిర్వాణ శ్చిత్రదీపివ స్థితః

---

**73.** అధ్యాత్మ-7/5/6 జీవబ్రహ్మైక్య (231)6.26,(232)6.27/సర్వస్వరూప (734)16.12,(735)16.13,/ బ్రహ్మస్వరూప (838)17.76,(839)17.77
**73.1.** మాయాఽవిద్యే విహాయైవాముపాధీ పరజీవయోః
**73.2.** అఖండం సచ్చిదానందం పరబ్రహ్మైవలక్ష్యతే

**73.3.** స్వయం బ్రహ్మ స్వయం విష్ణు స్స్వయంమింద్ర స్స్వయం శివః
**73.4.** స్వయంవిశ్వ మిదంసర్వం స్వస్మాదన్యం నకించన

**73.3.** స్వాత్మన్యారోపితాశేషాభాసవ నిరాసతః
**73.4.** స్వయమేవ పరంబ్రహ్మ పూర్ణమద్వయ మక్రియం

---

**74.** కుండిక-5 విధి (36)1.36,(37)1.37/స్వానుభూతి (426)9.25,(427)9.26,(428)9.27
**74.1.** గచ్ఛం స్తిష్ఠ న్నుపవిశం శ్చయానో వాన్యథాఽపి వా
**74.2.** యథేచ్ఛయా వసే ద్విద్వా నాత్మారామ స్సదామునిః

తా॥ సమస్తమున సమబుద్ధియుండుట వలన ఏ ధీరుని సుఖదుఃఖ సమయములు మేరుపర్వతమును నిశ్వాసవాయువులు వలె, హరింపజాలవో ఆ ధీరుని దీయొక్క చిత్తము చచ్చినదానిగ తెలయుదురు.

తా॥ చిద్రూడనైన ప్రత్యగాత్మనగుచున్నాను, ఈశ్వరుడు లేనివాడనగుచున్నాను, జీవాత్మ పరమాత్మ భేదములు లేనివాడును.

తా॥ బ్రహ్మమే జ్ఞానము, లోకము బ్రహ్మమే, భూతసముదాయము బ్రహ్మమే, నేను బ్రహ్మమే, చిత్తు, శత్రువు, బ్రహ్మమే, చిద్రూప బంధువులు.

తా॥ అనుభూతిమయమైన దాని నుండి సారమైనదే బ్రహ్మం అని చెప్పబడును.

---

**71.** సూర్య ఉపనిషత్తు

తా॥ ఈ సూర్యుడు బ్రహ్మమే.

---

**72.** అక్షి ఉపనిషత్తు

తా॥ అజ్ఞానము అను ముడి లేని వాడును, నశించిన సందేహములు గలవాడును, జీవన్ముక్తుడును, (జీవించియుండగా ముక్తిని పొందినవాడును), వృత్తులు లేనివాడును, నాశములేనివాడైనను, నాశము నొందినవాడునునై, చిత్రపటమునందలి దీపము వలె ఉన్నవాడగును.

---

**73.** అధ్యాత్మ ఉపనిషత్తు

తా॥ భాగ లక్షణా వృత్తిచే పరమాత్మ జీవాత్మలకు ఉపాధులైన మాయా విద్యలను విడిచి (విడువగ) ఖండముగాక పరిపూర్ణమైనదియు, సత్యజ్ఞానానంద స్వరూపమునైన పరబ్రహ్మమొక్కటియే కనబడుచున్నది.

తా॥ పరమాత్మ స్వరూపుడగు తానే బ్రహ్మము (చతుర్ముఖుడు), తానే విష్ణువు, తానే ఇంద్రుడు, తానే శివుడు, తానే ఈ సమస్తమయిన జగత్తును సర్వపరిపూర్ణుడగు తనకంటె ఇతరము కొంచమును లేదు.

తా॥ పరమాత్మయందు కల్పింపబడిన సమస్తమయిన మిథ్యారూపములయిన వస్తువుల యొక్క నిరాకరణము వలన ఈ బ్రహ్మమునందు మాయ లేదు. అవిద్యయును లేదు. ఈ బ్రహ్మము శాంత స్వరూపమైనది శ్రమయు లేనిది.

---

**74.** కుండిక ఉపనిషత్తు

తా॥ బ్రహ్మవేత్తయగు పురుషుడు నడుచుచున్నను, నిలుచున్నను, కూర్చున్నను, పడుకొని యున్న వాడయినను, మరియొక రీతిగానున్న వాడైనను, ఎల్లప్పుడు మునియై ఆత్మయందే రమించు వాడై చిత్తము వచ్చినటుల ఉంచవలయును.

**74.3.** నిష్క్రియో స్త్వవికారోస్మి నిర్గుణోస్మి నిరాకృతిః
**74.4.** నిర్వికల్పోస్మి నిత్యోస్మి నిరాలంబోస్మి నిర్ద్వయః

**74.5.** కేవలాఖండబోధోహం స్వానందోహం నిరంతరః

---

*75.* సావిత్రి-1/6/9 మహావాక్యములు లేవు.

*75.1.* కస్సవితా కాసావిత్రీ అగ్నిరేవ సవితా పృధివీ సావిత్రీ
సమత్రాగ్నిస్తత్పృధివీ యత్రవాపృధివీ తత్రాగ్ని తే ద్వేయోనస్తదేకం మిధునం

*75.2.* కస్సవితా కాసావిత్రీ ఆదిత్యఏవ సవితాద్యౌస్సావిత్రీ
సయత్రాదిత్యస్తద్ద్యౌర్యత్ర వాద్యౌ స్తదాదిత్యః తే ద్వేయోనస్తదేకం మిధునం

*75.3.* కస్సవితా కాసావిత్రీ పురుషఏవ సవితాస్త్రీ ఏవసావిత్రీ
సయత్ర పురుషస్తత్ స్త్రీ యత్రవాస్త్రీ స పురుషః తే ద్వేయోనస్తదేకం మిధునం

---

**76.** ఆత్మ-7/5/6/4 జీవబ్రహ్మైక్య (240)6.35,(241)6.36/జీవన్ముక్తి (322)8.40,(323)8.41,(324)8.42,
(325)8.43/బ్రహ్మస్వరూప (846)17.84,(847)17.85,(848)17.86

**76.1.** క్షీరంక్షీరే యథాక్షిప్తం తైలంతైలే జలంజలే
**76.2.** సంయుక్త మేకతాం యాతి తథాత్మన్యాత్మవిన్మునిః

**76.3.** నిర్ధనోఽపి సదాతుష్టో ప్యసహాయో మహాబలః
**76.4.** నిత్యతృప్తో ప్యభుంజానో ప్యసమ స్సమదర్శనః

**76.5.** కుర్వన్నపి నకుర్వాణ శ్చాభోక్తా ఫలభోగ్యపి
**76.6.** శరీర్యప్యశరీర్యేష పరిచ్ఛిన్నోపి సర్వగః

**76.7.** బ్రహ్మరూపతయా బ్రహ్మ కేవలం ప్రతిభాసతే,
**76.8.** జగద్రూపం తథాప్యేత ద్బ్రహ్మైవ ప్రతిభాసతే

**76.9.** విద్యావిద్యాదిభేదేన భావాభావాదిభేదతః
గురుశిష్యాదిభేదేన బ్రహ్మైవ ప్రతిభాసతే

తా॥ క్రియలేనివాడనగుచున్నాను, నిర్వికారుడనగుచున్నాను, నిర్గుణడనగుచున్నాను, నిర్గుణుడనగు చున్నాను, ఆకారములేనివాడును, నిర్వికల్పుడనగుచున్నాను (ఎడతెగకుండువాడనగుచున్నాను), నాశములేనివాడనగుచున్నాను, అద్వితీయుడను.

తా॥ నేను కేవలము నఖండమైన జ్ఞానమునే నేను పరమానంద స్వరూపుడను అంతరములేనివాడను.

---

75. సావిత్రి ఉపనిషత్తు

తా॥ సవిత ఎవరు ? సావిత్రి ఎవరు ?
వరుణుడే సవిత, ఉదకము సావిత్రి. ఎక్కడ వరుణుడో అక్కడ ఉదకము. అది యొక జంట.

తా॥ సవిత ఎవరు ? సావిత్రి ఎవరు ?
అదిత్యుడే సవిత, స్వర్గము సావిత్రి. ఎక్కడ ఆ స్వర్గమో అక్కడ ఆదిత్యుడు. అది యొక జంట.

తా॥ సవిత ఎవరు ? సావిత్రి ఎవరు ?
పురుషుడు సవిత, స్త్రీ సావిత్రి, ఎక్కడ పురుషుడో అక్కడ స్త్రీ అది యొక జంట.
స్త్రీ మరియు పురుషుడు కూడి ప్రజనము చేసెదరు. (ఎక్కడ సవిత మరియు సావిత్రి కలిసెదరో అక్కడ సహ-యోగదాన ప్రజనము కలుగును).
ఇట్లు సావిత్రిని తెలియువారు మృత్యువును జయించెదరు.

---

76. అధ్యాత్మ ఉపనిషత్తు

తా॥ పాలయందు ఉంచబడిన పాలును, తైలమందు ఉంచబడిన నూనెయు, జలమందు సంయుక్తమై కూడిన నీరును ఏకత్వమును ఏలాగ పొందునో, అట్లే ఆత్మజ్ఞానియైన మునియును ఆత్మ యందైక్యమును జెందును.

తా॥ ధనములేనివాడైనను ఎల్లప్పుడును తృప్తిగలవాడగును, జన సాహాయ్యము లేనివాడైనను మహాబలవంతుడగును, భోజనము చెయ్యనివాడయ్యును నిత్యతృప్తుడగును, ప్రపంచమునకు సముడగచు సమస్తమును సమదృష్టిచే చూచు వాడగును.

తా॥ ఈ జీవన్ముక్తుడు కర్మమును చేయుచున్నను (కర్మఫలమును గోరనివాడనుటచే) చేయనివాడును కర్మఫలమును అనుభవించుచున్నవాడైనప్పటికి (భోక్తాత్వాభిమానము లేమి) భుజింపనివాడును, శరీరముగలవాడైనను, (దేహాభిమానము లేమిచే) శరీరములేనివాడును, శరీరముచే ఏర్పర్చ బడినను ఆత్మ రూపముననంతట నుండువాడును జీవన్ముక్తుడు.

తా॥ బ్రహ్మమే బ్రహ్మరూపము చేతనే అద్వితీయమయి ప్రకాశించుచున్నది. అట్లే ఈ జగద్రూపమున ప్రకాశించుచున్నది.

తా॥ విద్యావిద్యాది భేదమునను విషయనిర్విషయ భేదము చేతను గురుశిష్యాది భేదమునను బ్రహ్మమే ప్రకాశించుచున్నది.

**77.** **పాశుపతబ్రాహ్మణ-8/10** జీవన్ముక్తి (329)8.47,(330)8.48,(331)8.49,(332)8.50/బ్రహ్మస్వరూప (816)17.54

**77.1.** జగజ్జీవాదిరూపేణ పశ్యన్నపి పరాత్మవిత్

**77.2.** నతత్పశ్యతి చిద్రూపం బ్రహ్మవస్త్వేవ పశ్యతి

**77.3.** అహమన్నం సదాన్నాద ఇతిహి బ్రహ్మవేదనం

**77.4.** బ్రహ్మవిద్గ్రసతి జ్ఞానాత్సర్వం బ్రహ్మాత్మనైవతత్

**77.5.** బ్రహ్మైవ విద్యతే సాక్షాత్ వస్తుతో వస్తుతోపి చ

---

*78.* *పరబ్రహ్మ-1* మహావాక్యములు లేవు.

*78.1.* *దేవేభ్యః ప్రాణేభ్యః పరం బ్రహ్మ పురేవిరజం*
*నిష్కళం శుభ్రమక్షరం విశోకం విభాతి*

---

**79.** **అవధూత-4/1** మనన (270)7.27,(271)7.28,(272)7.29,(273)7.30/
జీవన్ముక్తి (335)8.53, (336)8.54,(337)8.55,(338)8.56

**79.1.** దేవార్చన స్నానశౌచ భిక్షాదౌ వర్తతాంవపుః

**79.2.** తారం జపతు వాక్తద్వత్ పఠ త్వామ్నాయమస్తకం

**79.3.** విష్ణుం ధ్యాయతు ధీర్యద్వా బ్రహ్మానందే విలీయతాం

**79.4.** సాక్ష్యహం కించిదప్యత్ర నకుర్వే నాపికారయే

**79.5.** అక్షరత్వా ద్వరేణ్యత్వా ద్ధూత సంసారబంధనాత్

**79.6.** తత్త్వమస్యాదిలక్ష్యత్వా దవధూత ఇతీర్యతే

**79.7.** యో విలంఘ్యాశ్రమాన్వర్ణా నాత్మన్యేవ స్థితతం పుమాన్

**79.8.** అతివర్ణాశ్రమీ యోగీ అవధూతస్సకథ్యతే

**79.9.** న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనే అమృతత్వమానశుః

---

**80.** **త్రిపురతాపిని-4.4/5.2** నానాలింగ (577)11.8,(578)11.9/
బ్రహ్మస్వరూప (801)17.39, (802)17.40/ ఫల (912)19.21

**80.1.** అథ గాయత్రీ సావిత్రీ సరస్వతి అజపా, మాతృకా ప్రోక్తా తయా సర్వమిదం వ్యాప్తమ్
ఐం వాగీశ్వరీ విద్మహే క్లీం కామేశ్వరీ ధీమహీ, సౌః తన్నః శక్తి ప్రచోదయాత్,
ఇతి గాయత్రీ ప్రాతః, సావిత్రీ మధ్యందినే, సరస్వతీ సాయమితి.

**77. పాశుపతబ్రాహ్మణ ఉపనిషత్తు**

తా॥ ఆత్మజ్ఞాని అయిన జీవన్ముక్తుడు జగత్తు జీవుడునను భేదబుద్ధితో (ఇతరులనుకొనునట్లు) చూచుచున్నను అట్లు భేదబుద్ధిచే జూడదు, జ్ఞానస్వరూపమైన బ్రహ్మముచే చూచుచున్నాడు.

తా॥ ఎల్లప్పుడు నేనే భోజ్యమైన యన్నమనియు నేనే యన్నమును తిను భోక్తననియు ఇట్లు నిశ్చయించుట బ్రహ్మ జ్ఞానము నిశ్చయము.

తా॥ సమాధిని గాని, కర్మలను గాని చేయకపోవుగాక, చేయుగాక. బ్రహ్మవిదుడైన జీవన్ముక్తుడు బ్రహ్మాత్మబుద్ధిచే గలిగిన జ్ఞానమువల్లనే సమస్త భేదములను మింగుచున్నాడు.

తా॥ బ్రహ్మము ఒక్కటియేయైనది అద్వితీయమైనది. ఈ బ్రహ్మమునందు భేద ప్రకారము కొంచెమును లేదు. ప్రత్యక్షముగ సదసత్తుల చేతను బ్రహ్మమే ఉన్నది.

---

***78. పరబ్రహ్మ ఉపనిషత్తు***

*తా॥ పరబ్రహ్మ దేవతల వలన, ప్రాణముల వలన పురమున విరాజిల్లును, నిష్కళముగా, శుభముగా అక్షరముగా విశోకమై ప్రకాశించును.*

---

**79. అవధూత ఉపనిషత్తు**

తా॥ శరీరము దేవార్చనము, స్నానము, శౌచము, భిక్ష ఈ మొదలైనవానియందు వర్తింపనిమ్ము, వాగింద్రియము ఓంకారమును జపింపనిమ్ము అట్లే ఉపనిషత్తులను పఠింపనిమ్ము.

తా॥ బుద్ధి విష్ణువును ధ్యానించుగాక, లేక బ్రహ్మానందమున లయమవుగాక, ఈ చెప్పిన వ్యాపారాదికమున నేను సాక్షిని, కొంచమును చేయుచున్నవాడనుగాక చేయించువాడను కూడా కాదు.

తా॥ నాశములేని ప్రత్యగాత్మ స్వరూపమగుట వలనను, శ్రేష్ఠమైనవాడు అవుట వలనను, ఎగరగొట్ట బడిన సంసారబంధము గలిగియుండుట వల్లనున్నూ, తత్త్వమస్యాది వాక్యములకు లక్ష్యమైనవాడగుటవల్లనున్నూ, అవధూతయని చెప్పబడుచున్నాడు.

తా॥ ఏ పురుషుడు ఆశ్రమములను బ్రాహ్మణాది వర్ణములను దాటి ఆత్మయందే ఉన్నవాడగునో వర్ణాశ్రమముల నతిక్రమించిన యోగియైన వాడు అవధూతయని అనబడుచున్నాడు.

తా॥ కర్మల వలన, సంతానము వలన, అమృతత్త్వము కాదు త్యాగము వలననే ఏ ఒకడో అమృతత్త్వము నొందును.

---

**80. త్రిపురతాపిని ఉపనిషత్తు**

తా॥ ఇది గాయత్రీ, సావిత్రీ, సరస్వతీ యొక్క అజపా మాతృక చెప్పబడినది. దాని వలన ఈ సర్వము వ్యాప్తమైనది.

ఐం వాగీశ్వరీ గురించి తెలిసికొనదెము గాక. క్లీం కామేశ్వరి గురించి ధ్యానించెదము గాక. సౌ అందున ఆ శక్తి మమ్ములను ప్రేరణ చేయుగాక. గాయత్రి ప్రాతఃకాలమున, సావిత్రి మధ్యందినమున, సరస్వతి సాయంత్రము ధ్యేయము. (గాయత్రి-మనోశక్తి, సావిత్రి-కార్యశక్తి, సరస్వతి-విద్యాశక్తి).

**80.2.** ననిరోధో నచోత్పత్తి ర్నబద్ధో నచసాధకః
**80.3.** సముముక్షు ర్నవైముక్త ఇత్యేషా పరమార్థతా

**80.4.** తదేవ నిష్కలం బ్రహ్మ నిర్వికల్పం నిరంజనం

**80.5.** తద్బ్రహ్మ మామితి జ్ఞాత్వా బ్రహ్మ సంపద్యతే ధ్రువం

---

*81.* *శ్రీదేవి-1/5/6* మహావాక్యములు లేవు.

*81.1.* *హరిః ఓం సర్వేదేవా దేవీముపతస్థుః కాసిత్వం మహాదేవి,*
*సాబ్రవాదహం బ్రహ్మ స్వరూపిణీ,*
*మత్తః ప్రకృతి పురుషాత్మకం జగత్*
*శూన్యం చా శున్యంచ, అహమానందానానందాః, అహం విజ్ఞానా విజ్ఞానే,*
*అహం బ్రహ్మ బ్రహ్మణీ వేదితవ్యే ఇత్యాహాథర్వ శ్రుతిః*

*81.2.* *ప్రపద్యే శరణం దేవీం దుం దుర్గే దురితం హర,*

*81.3.* *తాం దుర్గాం దుర్గమాం దేవీం దురాచార విఘాతినీం,*
*నమామి భవ భీతోహం సంసారార్ణవ తారిణీం.*

---

*82.* *త్రిపురా-1* మహావాక్యములు లేవు.

*82.1.* *ఓం తిస్రః పురః త్రిపథా విశ్వచర్షణా అత్ర కథా అక్షరాస్సన్నివిష్టాః,*
*అధిష్ఠాయైనా అజరా పురాణీ మహత్తరా మహిమా దేవతానాం,*
*నవయోనిః నవచక్రాణి దీధిరే, నవైవ యోగా నవయోగీన్యశ్చ*
*నవానాఋక్రా అదినాథాస్యోనా, నవ బద్రా నవ ముద్రా*
*మహీనాం ఏ కా స ఆసీత్*

**80.** త్రిపురతాపిని ఉపనిషత్తు

తా॥ నాశము లేదు, పుట్టువు లేదు, సుఖదుఃఖాది ధర్మవంతుడు కాడు, శ్రవణ మనన నిధి ధ్యాసలు సేయువాడును కాడు, శమదమాది షట్కసంపన్నుడైన మోక్షేచ్ఛగలవాడును కాడు. ఇట్లు ఈ పరమార్థతా పారమార్థిక ముండును.

తా॥ ఆ బ్రహ్మమే షోడశ కళలులేనిది, వికల్పము లేనిది, దేనినంటనిది, సమస్త భూతములందు నేకాకృతిగనున్న చైతన్యము బ్రహ్మము ఆ కారణము వలన నాయందునున్న ప్రజ్ఞానము కూడా బ్రహ్మము.

తా॥ నేను ఆ బ్రహ్మమేయని ఎరిగి బ్రహ్మమును నిశ్చయముగ పొందుచున్నాను.

---

*81. శ్రీదేవి ఉపనిషత్తు*

*తా॥ దేవతలందరు దేవిని సమీపించి "ఓ దేవీ! నీవెవరు"? అని అడిగినారు.*

ఆమె ఇట్లు చెప్పెను "నేను బ్రహ్మ స్వరూపిణిని. నా వలన ప్రకృతి, పురుషాత్మకమైన శక్తి కలిగినది. నేను శూన్యము-అశూన్యమును, ఆనందము-ఆనందరాహిత్యము నేనే. నేనే విజ్ఞానము-అవిజ్ఞానము. తెలియదగిన బ్రహ్మ-బ్రహ్మాణి నేనే.

*తా॥ దుర్గాదేవీ ! శరణము ప్రసాదించుము. దుం దుర్గా దురితమును హరించుము.*

*తా॥ దుర్గను, దురాచార విఘాతినియైన దుర్గాదేవికి,*
*భవ భీతుడనై సంసారసాగరము దాటించు దుర్గకు ప్రణమిల్లుచున్నాను.*

---

*82. త్రిపురా ఉపనిషత్తు*

*తా॥ పురములు మూడు, మార్గములు మూడు విశ్వమునాక్రమించినవి.*
*ఇక్కడ ఈ అక్షరములు చేరియున్నవి.*
*దీనినధిష్ఠించి పురాతనమైన మహత్తరమైన*
*దేవతల యొక్క మహిమ వున్నది.*
*నవ యోనులు గలది, నవ చక్రములున్నవి,*
*నవ యోగములు, నవ యోగినులు,*
*నవచక్రములకు అధినాథలై*
*నవబధ్రలు, నవ ముద్రలు కలిగి సుఖకరములై వున్నారు.*
*ఆమె ఒకటిగానే వున్నది. ఆమె ప్రథమయై వున్నది.*

**83. కఠరుద్ర-5/7/8** బ్రహ్మస్వరూప (817)17.55,(820)17.58,(821)17.59,(822)17.60

**83.1.** తద్విద్యా విషయం బ్రహ్మ సత్యజ్ఞాన సుఖాద్వయం

**83.2.** యదిదం బ్రహ్మ పుచ్ఛాఖ్యాం సత్యజ్ఞాన ద్వయాత్మకం

**83.3.** సద్రూపం పరమం బ్రహ్మ త్రిపరిచ్ఛేద వర్జితం

**83.4.** తద్బ్రహ్మానంద మద్వంద్వం నిర్గుణం సత్యచిద్ఘనం

---

***84. భావన-1*** మహావాక్యములు లేవు.

***84.1.*** *ఆత్మాన మఖండ మండలాకార మవృత్య*
*సకల బ్రహ్మాండ మండలం స్వప్రకాశం ధ్యాయేత్,*
*శ్రీ గురు పరమ కారణ భూతా శక్తిః,*
*తేన నవరంధ్ర రూపో దేహః,*
*నవశక్తి రూపం శ్రీ చక్రం,*
*వారాహీ పితృ రూపా కురుకుల్లా భేరుండా మాతా,*
*పురుషార్థా స్సాగరాః*

---

**85. రుద్ర హృదయ-4** బ్రహ్మస్వరూప (823)17.61,(824)17.62

**85.1.** సర్వాదిష్ఠాన మద్వంద్వం పరబ్రహ్మ సనాతనం

**85.2.** ప్రజ్ఞానమేవ తద్బ్రహ్మ సత్య ప్రజ్ఞానలక్షణం

రుద్రో దివా ఉమా రాత్రి స్తస్మై తస్మై నమోనమః
రుద్రో వృక్ష ఉమా వల్లి స్తస్మై తస్మై నమోనమః
రుద్రో లింగ ఉమా పీఠం స్తస్మై తస్మై నమోనమః
రుద్రో వహ్ని ఉమా స్వహా స్తస్మై తస్మై నమోనమః
రుద్రో స్సూర్య ఉమా ఛాయా స్తస్మై తస్మై నమోనమః
రుద్రో నర ఉమా నారీ స్తస్మై తస్మై నమోనమః

---

**86. యోగకుండలీ-9** నపుంసక లింగ (657) 14.14

**86.1.** అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం తథారసం నిత్య మగంధవచ్చ యత్

---

**87. భస్మజాబాల-2.2/2.4** నపుంసక లింగ (655)14.12,(656)14.13/పుంలింగ (614)12.13

**87.1.** ఏక మద్వైతం నిష్కళం నిష్క్రియం శాంతం నిరతిశయ మనామయం
చతుర్థం బ్రహ్మ విష్ణు రుద్రాతీత మాశాస్యం

83. కఠరుద్ర ఉపనిషత్తు

తా॥ తత్పదలక్ష్యమైన బ్రహ్మము జ్ఞానవిషయమైనది. సత్యజ్ఞానానంద ద్వితీయ స్వరూపమైనది. శాంతమును శాంతమునకతీతమైనదియు అని ఆ పరబ్రహ్మము చెప్పబడుచున్నది.

తా॥ బ్రహ్మము సత్యస్వరూపమైనది, ఉత్కృష్టమైనది, దేశ కాల వస్తు పరిచ్ఛేదము లేనిది, ఆ బ్రహ్మము ఆనంద స్వరూపమైనది, సుఖదుఃఖాది ద్వంద్వములు లేనిది, గుణ రహితమైనది, సత్య జ్ఞాన ఘనమైనది.

---

*84.* భావన ఉపనిషత్తు

*తా॥ ఆత్మను అఖండ మండలాకారముగా,*
*సకల బ్రహ్మాండ మండలమును ఆవరించియున్నట్టిదిగా,*
*తన స్వప్రకాశ రూపముగా ధ్యానించవలెను.*
*శ్రీ గురు శక్తిసంపదలకు పరమ కారణ భూతుడు.*
*శ్రీ గురుదేవుని అనుగ్రహముతో*
*నవరంధ్ర రూపమగు శరీరము ప్రాప్తించినది.*

---

85. రుద్రహృదయ ఉపనిషత్తు

తా॥ సర్వమునకు నధిష్ఠానమైన పరబ్రహ్మము సుఖదుఃఖాది ద్వంద్వములేనిది అనాది సిద్ధమైనది ఆ బ్రహ్మము ప్రజ్ఞానమే సత్యప్రజ్ఞాన స్వరూపమైనది.

తా॥ రుద్రుడు పగలు ఉమ రాత్రి కావున వారికి నమో నమః
రుద్రుడు వృక్షము ఉమ వల్లి కావున వారికి నమో నమః
రుద్రుడు లింగము ఉమ పీఠం కావున వారికి నమో నమః
రుద్రుడు అగ్ని ఉమ స్వహా కావున వారికి నమో నమః
రుద్రుడు సూర్యుడు ఉమ ఛాయా కావున వారికి నమో నమః
రుద్రుడు నరుడు ఉమ నారీ కావున వారికి నమో నమః

---

86. యోగకుండలీ ఉపనిషత్తు

తా॥ శబ్దము గానిది, స్పర్శము గానిది, రూపము గానిది, నాశము గానిది, అట్లు రసము గానిది, నిత్యమైనది గంధవంతము గానిది, ఏదియో అది బ్రహ్మము

---

87. భస్మజాబాల ఉపనిషత్తు

తా॥ స్వగత సజాతీయ బేదము లేనిది, ద్వైతము గానిది, షోడశకళలు లేనిది, నైష్కర్మ్యముచే పొందతగినది, శాంతమైనది, తనకన్న నతిశయమైనది లేనిది, రోగము లేనిది, జాగ్రత్స్వప్న సుషుప్తులకు విలక్షణమైనది, త్రిమూర్త్యతీతమైనది, సర్వమును శాసించునది కోరదగినది.

**87.2.** అద్వయ మనాద్యంత మశేష వేదవేదాంతవేద్య మనిర్దేశ్య మనిరుక్త
మప్రచ్యవమాశాస్య మవ్యయం సర్వాధార మనాధార మనిరీక్ష్యం

**87.3.** అచక్షు ర్విశ్వతశ్చక్షు రకర్ణో విశ్వతఃకర్ణ అపాదో విశ్వతఃపాద
అపాణిర్విశ్వతఃపాణి రశిరా విశ్వతశ్శిరా విద్యామాత్రైక సంశ్రయో విద్యారూపః

---

*88.* *రుద్రాక్ష జాబాల-5/6* *మహావాక్యములు లేవు.*

*ఏకం వక్త్రం రుద్రాక్షం పరతత్త్వ స్వరూపకం*
*తద్ధారణాత్పరేతత్త్వే లీయతే విజితేంద్రియః*

*పంచ వక్త్రం తు రుద్రాక్షం పంచ బ్రహ్మ స్వరూపకం*
*పంచవక్త్రః స్వయం బ్రహ్మ పుంహత్యారు చవ్యపోహతి*

---

*89.* *గణపతి-1* *మహావాక్యములు లేవు.*

*ఓం. లం. నమస్తే గణపతయే త్వమేవ ప్రత్యక్షం తత్త్వమసి,*
*త్వమేవ కేవలంకర్తాసి, త్వమేవ కేవలం ధర్తాసి,*
*త్వమేవ కేవల ఖల్విదం బ్రహ్మోసి.*

---

**90.** దర్శన-10.1/10.1/9.1 మనన (248)7.5 ,(249)7.6/ఆత్మస్వరూప (699)15.17

**90.1** యథా ఫేనతరంగాది సముద్రా దుత్థితం పునః

**90.2** సముద్రే లీయతే తద్వ జ్జగస్మయ్యను లీయతే

**90.3** నిత్య స్సర్వగతో హ్యాత్మా కూటస్థో దోషవర్జితః

**90.4** ఋతం సత్య పరం బ్రహ్మ సర్వ సంసార భేషజం

---

**91.** తారసార-2 ఆత్మ స్వరూప (700)15.18/స్వానుభూతి (411)9.10

**91.1** తత్పరః పరమాత్మాచ శ్రీరామః పురుషోత్తమః

తా।। అద్వితీయము, ఆద్యంతములు లేనిది, సమస్త వేదాంతములచే తెలియబడునది, నిర్దేశింప శక్యము కానిది, నిశ్చయింప శక్యము గానిది, చ్యుతము కానిది, సర్వమును శాసించునది, నాశము లేనిది, సమస్తమునకాధారమైనది, తనకాధారము లేనిది చూడశక్యము గానిది ఆ పరబ్రహ్మము.

తా।। నేత్రములు లేనివాడు, అంతట గన్నులుగలవాడు, చెవులు లేనివాడు, అంతట చెవులుగలవాడు, పాదములు లేనివాడు, అంతట పాదములుగలవాడు, చేతులులేనివాడు అంతట చేతులు గలవాడు, నరములు లేనివాడు అంతటను నరములుగలవాడు, శిరస్సులేనివాడు-అంతట శిరస్సుగలవాడు, విద్యాకే ముఖ్యమైన ఆశ్రయమైనవాడు, జ్ఞాన స్వరూపుడు ఆ పరబ్రహ్మ.

---

**88.** రుద్రాక్షజాబాల ఉపనిషత్తు

తా।। ఒక ముఖము కల రుద్రాక్ష పరతత్త్వ స్వరూపము కలది.
దానిని ధరించిన విజితేంద్రియుడు పరతత్త్వమున లీనమగును.

తా।। పంచ ముఖములు కల రుద్రాక్ష పంచబ్రహ్మ స్వరూపము కలది.
దానిని ధరించిన వానిని పంచవక్త్రుడైన శివుడు పరమ పునీతునిగా కావించును.

---

***89.*** *గణపతి ఉపనిషత్తు*

*తా।। ఓం. లం. గణపతికి నమస్కారము.*
*నీవు ప్రత్యక్షము తత్త్వమువు, నీవే కేవలము కర్తవు. నీవే కేవలము ధర్తవు, నీవే కేవలము హర్తవు. ఈ సర్వ జగత్స్వరూప బ్రహ్మము నీవే.*

---

**90.** దర్శన ఉపనిషత్తు

తా।। ఏ ప్రకారము సముద్రము నుండి పుట్టిన నురుగు కెరటము మొదలైనవి మరల సముద్రమునందు లయించుచున్నవో అట్లే (నాయందు పుట్టిన) జగత్తు నాయందు లయించుచున్నది.

తా।। ఆత్మ నాశము లేనివాడు, అంతటనున్నవాడు, దోషమేమియు లేనివాడు.

తా।। ఆ బ్రహ్మమే ఋతము, సత్యము మరియు సర్వ సంసారమునకు ఔషదము.

---

**91.** తారసార ఉపనిషత్తు

తా।। పరమాత్మ, బ్రహ్మ విద్యయందు క్రీడించువాడు శ్రీరాముడు, పురుషుడైన హిరణ్యగర్భుని కన్న ఉత్తముడు.

**91.2** తత్పరః పరమపురుషః పురాణ పురుషోత్తమో నిత్యశుద్ధ బుద్ధ ముక్త సత్యపరమానందానంతాద్వయ పరిపూర్ణః పరమాత్మా బ్రహ్మైవాహం రామోస్మి

---

**92.** మహావాక్య-9.2/9.4/9.4 స్వానుభూతి (424)9.23, (425)9.24

**92.1.** ఆసావాదిత్య బ్రహ్మ

**92.2.** సోహమర్కః పరంజ్యోతి రర్కజ్యోతి రహంశివః

**92.3.** ఆత్మజ్యోతి రహంశుక్ర స్సర్వజ్యోతీ రసావహః

---

***93.*** *పంచబ్రహ్మ-2* మహావాక్యములు లేవు.

*యేన ప్రకాశతే విశ్వం యత్రైవ ప్రవిలీయతే*
*తద్బ్రహ్మ పరంశాంతం తద్బ్రహ్మాస్మి పరంపదమ్*

---

***94.*** *ప్రాణాగ్నిహోత్ర-3* మహావాక్యములు లేవు.

*అమృతమస్త్వమృతోపవస్తరణమసి*
*అమృత ప్రాణే జుహోమ్యమాశిష్యం తోఽసి,*
*ఓం ప్రాణాయస్వహా, ఓం అపానాయ స్వహా,*
*ఓం ఉదానాయ స్వహా, ఓం సమానాయ స్వహా*

---

***95.*** *గోపాలతాపిని-2/3* మహావాక్యములు లేవు.

*ఓం శ్రీకృష్ణాయ గోవిందాయ గోపీ జన వల్లభాయ,*
*ఓం తత్సద్భూర్భువస్సువ స్తస్మైవై నమోనమః*

తా॥ నేను ఎల్లప్పుడు ప్రకాశించువాడను అవిద్యయును తత్కార్యమైన సంసారమును లేనివాడను ఆత్మకు బంధరూపముగనుండు నవిద్యను హరించువాడను, ఎల్లప్పుడును ద్వైతములేనివాడను నిరతిశయ ప్రేమ స్వరూపుడను సర్వజగత్తునకు అధిష్ఠానరూపమైన చిద్రూపుడను కొట్టబడిన అవిద్యామయమైన మోహమను చీకటిగలవాడను కావున శుద్ధబ్రహ్మమును, అంగీకారార్థమును తెలియచేయును ప్రకృతికి పరమైన బ్రహ్మము ఏదియో అది చిద్రూపుడైన రామచంద్రుడు. రామచంద్రుడే నేను ఆ బ్రహ్మము పరంజ్యోతి స్వరూపుడైన చతురక్షరమంత్ర స్వరూపుడైన రామభద్రుడు. ఆ రామభద్రుడు నేను. తత్పదవాచ్యుడైన ఈశ్వరుడును శ్రేష్ఠుడును పరమ పురుషుడును పురాణపురుషులగు బ్రహ్మవిష్ణ్వాదులకన్న నుత్తముడును నాశములేని మాయా సంబంధములేని బోధస్వరూపమైన అవిద్యారహితమైన కాలత్రయాబాధితమైన అతిశయ ప్రేమస్వరూపమైన అంతములేని (దేశకాలవస్తు పరిచ్ఛేదములేని) అద్వితీయమైన అంతటా నిండియుండు స్వరూపముగలవాడును, పరమాత్ముడును పరబ్రహ్మమునునగు రాముడే నేనగు చున్నాను.

---

**92.** మహావాక్య ఉపనిషత్తు

తా॥ ఈ ప్రకాశించే సూర్యుడే ఆ బ్రహ్మ.

తా॥ స్థూల ప్రపంచమునకు జ్యోతిరూపముగ సూర్యుడైనట్టియు, సూర్యునకు జ్యోతి స్స్వరూప మైనట్టియు, ఆ పరమాత్మయే నేను, మంగళ స్వరూపుడను నేను, స్వచ్ఛమైన వాడను, బుద్ధికి జ్యోతియైనవాడను, సమస్తమునకు జ్యోతియైనవాడను, ఆనందానుభవము నిచ్చువాడను.

---

*93. పంచబ్రహ్మ ఉపనిషత్తు*

*తా॥ ఎవరి వలన జగత్తు ప్రకాశించుచున్నదో ఎవరియందు పూర్తిగ లీనమగుచున్నదో ఆ పరమ శాంతమైన బ్రహ్మము, ఆ పరమపదమైన బ్రహ్మము నేనేనయి వున్నాను. సద్యోజాతుడు, అఘోరుడు, వామదేవుడు, తత్పురుషుడు, ఈశానుడు అను పంచ బ్రహ్మోత్మకమైన పరబ్రహ్మము నేనని తెలియవలెను.*

---

*94. ప్రాణాగ్నిహోత్ర ఉపనిషత్తు*

*తా॥ ఓ ఉదకములారా! మీరు అమృత స్వరూపములు, అమృతమునకు ఆచ్ఛాదకమైన వారలు. కావున మిమ్ములను ప్రాణములందు అర్పించుచున్నాను. మీరు నాచే ఆస్వాదించబడితిరి. ఇట్లు స్వీకరించిన మిమ్ములను ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన వాయువులందు ఆహుతి యిచ్చుచున్నాను.*

---

*95. గోపాలతాపిని ఉపనిషత్తు*

*తా॥ ఓం శ్రీ కృష్ణునకు, గోవిందునకు, గోపీ జన వల్లభునకు, ఓం తద్, సద్, భూ, భువ, సువ స్వరూపునకు నమస్కారములు, నమస్కారములు.*

*96.* కృష్ణ-*2.2* మహావాక్యములు లేవు.
స ఏవ జగదంతర్యామీ, స ఏష సర్వాత్మకః,
స ఏవ ముముక్షుభిర్ధ్యేయః, స ఏవ మోక్షప్రదః

---

*97.* యాజ్ఞవల్క్య-*4/4* ఉపదేశ (194)5.43,(195)5.44
యత్ర సుప్తా జనానిత్యం ప్రబుద్ధస్తత్ర సంయమీ
ప్రబుద్ధాయత్రతే విద్వాన్ సుషుప్తిం యాతి

చిదహాస్తీతి చిన్మాత్ర మిదం చిన్మయమేవచ
విత్త్వం చిదహమేతేచ లోకాశ్చిదితి భావయ

---

98. వరాహ-4.3/2.5 ఉపదేశ (160)5.9,(161)5.10,(164)5.13,(165)5.14/
విదేహముక్తి (974)20.43,(974)20.44,(975)20.45,(974)20.46
98.1. అంతఃపూర్ణో బహిఃపూర్ణః పూర్ణకుంభ ఇవాంబుధౌ
98.2. అంతశ్శూన్యో బహిశ్శూన్య శ్శూన్యకుంభ ఇవాంబరే

98.3. ద్రష్టృదర్శన దృశ్యాని త్యక్త్వా వాసనయాసహ
98.4. దర్శన ప్రథమాభాస మాత్మానం కేవలం భజ

98.5. శాస్త్రేణ నశ్యే త్పరమార్థదృష్టిః కార్యక్షమం నశ్యతి చాపరోక్షాత్
98.6. ప్రారబ్ధనాశా త్ప్రతిభాసనాశః ఏవం త్రిధా నశ్యతి చాత్మమాయా

98.7. అహినిర్లయినీ సర్పనిర్మోకో జీవవర్జితః
98.8. వల్మీకే పతిత స్తిష్ఠేత్తం సర్పో నాభిమన్యతే

---

99. శాట్యాయనీయ-3/3/1/3 ఫల (901)19.10/విధి (1)1.57,(1)1.58,(1)1.59
99.1. తదైవ విద్వాంస ఇహైవామృతా భవంతి

99.2. దేవాగ్న్యగారే తరుమూలే గుహాయాం వసే దసంగోఽలక్షితశీలవృత్తః

99.3. నిరింధనజ్యోతిరివోపశాంతో నచోద్విజే దుద్విజేద్యత్రకుత్ర

***96.* కృష్ణ ఉపనిషత్తు**

*తా॥ అతడే (శ్రీకృష్ణుడే) జగదంతర్యామి, అతడే సర్వాత్మకుడు, అతడే ముముక్షువుల ధ్యేయము, అతడే మోక్ష ప్రదాత.*

---

***97.* యాజ్ఞవల్క్య ఉపనిషత్తు**

*తా॥ యెచట జనులు నిద్రింతురో అచట సంయమి ప్రబుద్ధుడై జాగరూకతగా వుండును. యెచట వారు మేల్కొని యుందురో దానిని ఆ యోగిరాట్టు, విద్వానుడు చీకటిగా చూచును. (ఇదియే సందేశము భగవద్గీతలో "యానిశాసర్వభూతానాం" (II-69)లో చూపబడినది.*

*తా॥ ఇక్కడ చిత్తున్నదనియును కేవల చిత్తేయనియును ఈ జగత్తు చిన్నయమేయనియును, నీవు చిత్తనియును నేనును, చిత్తేయనియును ఈ లోకములును చిత్తేయనియును భావింపుము.*

---

**98. వరాహ ఉపనిషత్తు**

తా॥ సముద్రమందు నిండుకుండవలె లోపల నిండియున్నది, పైని నిండియున్నది, ఆకాశమందు శూన్యఘటమువలె లోపల శూన్యమైనది, పైని నేమియును లేనిది, బ్రహ్మముయంతర్బాహ్యము లందు తానే నిండియున్నది. ఆ బ్రహ్మమంతర్బాహ్యములందు తనకన్న నితరమైన జగత్తును లేనిది.

తా॥ చూచువాడు, చూచుట, చూడబడునది, ఈ మూటిని వాసతోగూడా విడిచి జ్ఞానమునకు అభాసుడైన జీవుని కల్పించుటకు ప్రథమ చిద్రూపుడైన ప్రత్యగాత్మ రూపుడైన అద్వియ బ్రహ్మమును పొందము.

తా॥ శాస్త్రజ్ఞానమున (పరోక్ష జ్ఞానమున), జగత్తు సత్యమనుబుద్ధి నశించును. అభిమాన పూర్వకమైన వ్యవహారము, అనుభవ జ్ఞానమున, నశించుచున్నది. ప్రారబ్ధ కర్మనాశమున శరీరత్రయ జీవత్వము (మూడు దేహములు) వీని యొక్క నాశమగును. ఇట్లు మూడురీతులుగ తన మాయయును నశించుచున్నది.

తా॥ పాముండనట్టియు, జీవములేనిదియునగు పాముపొర పుట్టయందు పడినదై ఉండును. పాము ఆ నిర్మోకమును తలపదు.

---

**99. శాట్యాయనీయ ఉపనిషత్తు**

తా॥ ఆ బ్రహ్మమును శ్రవణమనన నిధిధ్యాసన పూర్వముగ ఎరిగి జ్ఞాని సంసారరూప మృత్యుముఖము నుండి విడువబడుచున్నాడు. అప్పుడు ఈ రీతిగ పండితులు ఈ దేహము నందే బ్రహ్మస్వరూపులగుచున్నారు.

తా॥ సంగములేనట్టి పరులకు తెలియబడని స్వభావము నడవడియుగల యోగి దేవాగ్ని గృహము లందును, వృక్షమూలమునందును గుహ యందును నివసింపవలయును.

తా॥ స్వాతిరిక్తమై తోచెడు జగత్తున నెక్కడనైనను భయ పడవలయును. కట్టెలు లేని యగ్నిజ్వాలవలె శాంతుడై భయపడరాదు.

**99.4.** శాంతోదాంత ఉపరత స్తితిక్షుర్యోఽనూచానో హ్యబిజ్ఞోఽసౌ సమానః

***100. హయగ్రీవ-2*** మహావాక్యములు లేవు.

*100.1.* ఓం శ్రీం హ్సౌ

ఓం నమో భగవతే హయగ్రీవాయ విష్ణవే

మహ్యం మేధాం ప్రజ్ఞాం ప్రయచ్ఛ స్వహా

ప్రజ్ఞానం బ్రహ్మ, అహం బ్రహ్మాస్మి, తత్త్వమసి, అయమత్మాంతర్యామ్యమృతః

***101. దత్తాత్రేయ-2.1*** మహావాక్యములు లేవు.

ఓం ఓన్నమో భగవతే దత్తాత్రేయాయ

స్మరణమాత్ర సంతుష్టాయ, మహాభయ నివారణాయ,

మహాజ్ఞాన ప్రదాయాయ, చిదానందాత్మనే

బాలోన్మత్త పిశాచ వేశాయ, మహా యోగినే

అవధూతాయ, అనసూయానంద వర్ధనాయ

అత్రి పుత్రాయ, సర్వకామ ఫలప్రదాయ నమః

ఓం.

***102. గారుడ-2*** మహావాక్యములు లేవు.

స్వస్తికో దక్షిణం పాదం, వామపాదంతు కుంచితమ్

స్తాంజలీకృత దోర్యుగ్మంగరుడం హరివల్లభమ్

ఓం ఈం ఓన్నమో భగవతే శ్రీ మహాగరుడాయ

పక్షీంద్రాయ విష్ణు వల్లభాయ త్రైలోక్య పరిపూజితాయ

***103. కలి సంతరణ-2*** మహావాక్యములు లేవు.

హరేరామ హరేరామ రామరామ హరేహరే *(మానుష రూపంలో దైవము)*

హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే *(దైవ రూపంలో మనీషి)*

*(ఇతి షోడషకం నామ్నాం కలికల్మష నాశనమ్)*

తా॥ అంతరింద్రియనిగ్రహము గల వాడును, బాహ్యేంద్రియ నిగ్రహము గల వాడును, యథావిధిగ కర్మసన్యాసమును చేసిన వాడును, శీత తప వాత క్లేశములకు నప్రతీకార పూర్వకముగ చింతింపక యోర్చు వాడును, వేద శాస్త్రములను సంపూర్ణముగ దెలిసిన వాడును, ఎవ్వడో ఈ పురుషుడు సర్వత్ర సముడై సర్వజ్ఞుడగును, నిశ్చయము.

---

*100. హయగ్రీవ ఉపనిషత్తు*

*తా॥ ఓం. భగవంతుడైన విష్ణు స్వరూపుడైన హయగ్రీవునకు నమస్కారము.*

నాకు మేధను, ప్రజ్ఞను ప్రసాదించుము. ప్రజ్ఞానము బ్రహ్మము, నేను బ్రహ్మమును అయివున్నాను. అది నీవు అయివున్నావు. ఈ ఆత్మయే అంతర్యామి, అమృతము అయిన బ్రహ్మము.

---

*101. దత్తాత్రేయ ఉపనిషత్తు*

*తా॥ ఓం. భగవంతుడైన దత్తాత్రేయునకు నమస్కారము. స్మరణ మాత్రముచే సంతుష్ఠడగుచుండు వాడు. మహాజ్ఞానమును ప్రసాదించువాడు, చిదానందాత్మయై వుండుచుండువాడు, బాలోన్మత పిశాచ వేశముతో నుండు వాడు మహాయోగి, అవధూతయైన వాడు అనసూయానంద వర్ధనుడై వాడు, అత్రిపుత్రుడు, సర్వకామ ఫలప్రదుడైన వాడు శ్రీ దత్తాత్రేయునకు నమస్కారములు ఓం.*

---

*102. గారుడ ఉపనిషత్తు*

*తా॥ దక్షిణ పాదము స్వస్తికముగా నుండి ఎడమ పాదము కొంచెము వంగి, నమస్కరించుచున్న రెండు చేతులు కల హరివల్లభుడైన శ్రీ గరుడుని ధ్యానింతుము.*

*తా॥ ఓం. ఈం. భగవంతుడైన, పక్షీంద్రుడైన, విష్ణు ప్రియుడైన త్రైలోక్య పరిపూజితుడైన శ్రీ మహా గరుడునకు నమస్కారము.*

---

*103. కలి సంతరణ ఉపనిషత్తు*

*తా॥ హరేరామ హరేరామ రామరామ హరేహరే*
*హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే*

*104.* *జాబాలి-2* మహావాక్యములు లేవు.

*అథహైవం భగవంతం జాబాలం పైప్పలాదిః పప్రచ్ఛ,*
*భగవన్మేబ్రూహి పరమతత్త్వ రహస్యం,*
*కిం తత్త్వం, కోజీవః, కఃపశు, క ఈశానః*
*కో మోక్షపాయ ఇతి, స తం హో వాచ.*
*పశుపతి రహంకారావిష్ట స్సంసారీ జీవస్స ఏవ పశుః,*
*సర్వజ్ఞ పంచకృత్య సంపన్న స్సర్వేశ్వర ఈశః పశుపతి*
*కే పశవ ఇతి పునస్సతమువాచ,*
*జీవాః పశవ ఉక్తాః తత్పతిత్వాత్ పశుపతిః (ఈశః)*

---

**105.** సౌభాగ్యలక్ష్మి-6/4/6 సమాధి (556)10-37,(557)10-38,(558)10-39,(559)10-40,

105.1. శ్రీర్లక్ష్మీ వరదా, విష్ణుపత్నీ, వసుప్రదా హిరణ్యరూపా
స్వర్ణమాలినీ రజతస్రజా స్వర్ణప్రజభా స్వర్ణ ప్రాకార
పద్మవాసినీ పద్మహస్తా పద్మప్రియా ముక్తాలంకారా
చంద్రా సూర్యా బిల్వప్రియా ఈశ్వరీ భుక్తిర్ముక్తిర్విభూతి ర్బుద్ధి స్సమృద్ధి,
కృష్టిః పుష్టిర్ధనదాధనేశ్వరీ శ్రద్ధా బోగినీ భోగ రా సావిత్రీ ధాత్రీ విధాత్రీ
(నమస్తే)

105.2. నిర్వికల్పం పరం తత్త్వం సదాభూత్వాపరం భవేత్
అహంభావం పరిత్యజ్య జగద్భావ మనీశ్వరం

105.3. యత్సమత్వం తయో ర్యత్ర జీవాత్మపరమాత్మనోః

105.4. సమస్త నష్ట సంకల్పః సమాధి రభిధీయతే

105.5. ప్రభాశూన్యం మనశ్శూన్యం బుద్ధిశూన్యం నిరామయం

105.6. సర్వశూన్యం నిరాభాసం సమాధి రభిధీయతే

---

**106.** సరస్వతిరహస్య-2/2/4/6/8/8 సమాధి **(556)10-45**

నీహార హార ఘనసార సుధాకరాభాం,
రహస్య కల్యాణదాం కనకచంపక దామభూషామ్
ఉత్తుంగ పీనకుచ కుంభమనోహరాంగీం,
వాణీం నమామి మనసా వచసాం విభూత్యై

***104.* జాబాలి ఉపనిషత్తు**

*తా॥ అంత భగవంతుడైన జాబాలి మహర్షిని పైప్పలాది మహర్షులు అడిగిరి*
*భగవంతా ! పరమతత్త్వ రహస్యమును బోధించుము. ఏది తత్త్వము ? ఎవడు జీవుడు ? పశువు ఎవరు ? ఈశానుడెవరు ? మోక్షోపాయము ఏది ?*
*ఆయన ఇట్లు చెప్పెను ! పశుపతియైన ఈశ్వరుడు అహంకారముతోనున్నప్పుడు జీవుడగును. సర్వజ్ఞుడును, సృష్టి స్థితి సంహారము తిరోభావము అను పంచకార్యశీలి, సర్వేశ్వరుడు అగు ఈశ్వరుడే పశుపతి. జీవులందరు పశువులు. వారికి పతి పశుపతి. త్రిపుండ్రధారణ తత్త్వము తెలిసి ఆచరించి జ్ఞానమందిన మోక్షము కలుగును. (త్రిపుండ్రధారణ తత్త్వమునకు **(28)** కాలాగ్ని రుద్ర ఉపనిషత్తు, పేజి **334** చూడవలెను).*

---

**105.సౌభాగ్యలక్ష్మి ఉపనిషత్తు**

తా॥ శ్రీ, లక్ష్మి, వరదా, విష్ణుపత్నీ, వసుప్రదా, హిరణ్యరూపా, స్వర్ణమాలినీ, రజతస్రజా, స్వర్ణ ప్రభా, స్వర్ణప్రాకారా, పద్మవాసినీ, పద్మహస్తా, పద్మప్రియా ముక్తాలంకారా చంద్రా, సూర్యా, బిల్వప్రియా, ఈశ్వరీ, భుక్తి, ముక్తి, విభూతి, బుద్ధి, సంవృద్ధి, కృష్టి, పుష్టి, ధనదా, ధనేశ్వరీ, శ్రద్ధ, భోగినీ, భోగదా, సావిత్రీ, దాత్రీ, విధాత్రీ :
ఇవి ప్రణవముతో మొదలిడి నమః అని ముగిసే సౌభాగ్యలక్ష్మి మంత్రములు. వీటి వలన సౌభాగ్యలక్ష్మి దేవి యొక్క సర్వతోముఖ అనుగ్రహము కలుగును.

తా॥ అహంబావము వదిలి నిరూపమమైన జగద్భావము కలిగి నిర్వికల్ప స్థితుడైన విద్వాని మరల విచారించదు.

తా॥ ఎక్కడ ఆ జీవాత్మ పరమాత్మలకు ఏ సమత్వము కలుగుచున్నదో,
సమస్త సంకల్పములు నశించిన యా సమత్వము 'సమాధి' యని చెప్పబడుచున్నది.

తా॥ జాగ్రదవస్థ లేనిదియును, స్వప్నావస్థ లేనిదియును, సుషుప్తావస్థ లేనిదియును, భోగహీన మైనదియును, సమస్త వృత్తులును లేనిదియును, మిథ్యాత్వము కానిదియునగు స్థితి 'సమాధి'యని చెప్పబడుచున్నది.

---

**106.సరస్వతీరహస్య ఉపనిషత్తు**

తా॥ మంచు బిందువుల ముత్యాలహారములో చంద్రుని వలె వెలుగు చుండు, కల్యాణము నను గ్రహించు ఉత్తుంగమైన పాలిండ్లతో, కనక చంపక పుష్పదామముతో భూషించబడు, మనోహరమైన స్వరూపము గల వాణీదేవికి, శ్రీమాతకు, మనస్సుతో, వాగ్విభూతి ప్రసాదించుటకు, నమస్కరించుచున్నాను.

ఓం ప్రణోదేవీ సరస్వతీ వాజేభిర్వాజీనీవతీ
ధీనా మవిత్ర్యయతు-భరద్వాజ ఋషిః

సౌః మహోఅర్ణ స్సరస్వతీ ప్రచేతయతి కేతునా
ధియో విశ్వా విరాజితి - మధుచ్ఛందా ఋషిః

ఐం అంబితమే నదీతమే దేవితమే సరస్వతి,
అప్రశస్తా ఇవన్మసి ప్రశస్తిమంబనస్కృధి-గృత్సమద ఋషిః
అస్తిభాతి ప్రియం రూపం నామచేత్యంశ పంచకమ్,
ఆది త్రయం బ్రహ్మ రూపం, జగద్రూపం తత్ ద్వయమ్
ఉపేక్ష్య నామరూపద్వే సచ్చిదానంద తత్పరా
సమాధిం సర్వదాకుర్యాద్ హృదయే వాధవా బహిః
స్వానుభూతిరసావేశా ద్దృశ్యశబ్దా వుపేక్ష్యతు
నిర్వికల్ప సమాధిస్స్యాన్నివాతస్థిత దీపవత్

---

**107. బహ్వృచ-2/2** స్త్రీలింగ **(633)13.2,(634)13.3**/బ్రహ్మస్వరూప **(782)17.20**/ అవిశిష్ట **(886)18.31, (887)18.32**

**107.1.** *భావాభావ కలావినిర్ముక్తా చిద్విద్యా బ్రహ్మసంవిత్తిః,*
*సచ్చిదానందలహరీ మహాత్రిపురసుందరీ బహిరంతరనుప్రవిశ్య స్వయమేకైవ విభాతి*

**107.3.** అఖండార్థం పరంబ్రహ్మ

**107.4.** పంచరూపపిత్యాగా దర్వరూపప్రహాణతః
**107.5.** అధిష్ఠానం పరంతత్త్వ మేకం సచ్ఛిష్యతే మహత్

---

**108. ముక్తిక-2.15/2.11/2.6/2.12/2.1** బంధమోక్ష (89)2.23/ఉపదేశ (204)5.53,(204)5.54/జీవన్ముక్తి (327)8.45,(328)8.46, (337)8.55/సమాధి (560)10.41,(561)10.42,(562)10.43,(563)10.44/ముక్తిక (939) 20.8.

**108.1.** బంధోహి వాసనాబంధో మోక్షస్స్యా ద్వాసనాక్షయః
**108.2.** విలాప్య వికృతిం కృత్స్నాం సంభవ వ్యత్యయక్రమాత్
**108.3.** పరిశిష్టంచ చిన్మాత్రం చిదానందం విచిన్తయ

**108.4.** నైష్కర్మ్యేణ నతస్యార్థ స్తస్యార్థోస్తి నకర్మభిః
**108.5.** నసమాధాన జాప్యాభ్యాం అస్యనిర్వాసనం మనః

తా॥ అన్నములచే అన్నము కల సరస్వతీదేవి బుద్ధులకు రక్షకురాలు మమ్ము రక్షించుగాక.

తా॥ తేజస్వరూపముతో ఉదక రూపములైన పతాకములచే ప్రేరణచేసి సమస్త విశ్వబుద్ధులను ప్రకాశింపచేయు సరస్వతీదేవికి ప్రణామములు.

తా॥ తల్లివి నీవు నదీమ తల్లివి నీవు దేవివి నీవు సరస్వతీ,
మా అప్రశస్తమును పోగొట్టి ప్రశస్తమును ప్రసాదించవమ్మ

తా॥ పరమాత్మ, ప్రకాశము, ప్రేమ, రూపము, నామము అనేవి చైతన్యము యొక్క ఐదు అంశలు. మొదటి మూడు బ్రహ్మరూపము, తర్వాతి రెండు జగద్రూపము.
నామ, రూపములను ఉపేక్షించి సత్-చిత్-ఆనందరూపములైన పరమాత్మ, ప్రకాశము, ప్రేమల యందు తత్పర ధ్యానముతో హృదయములోకాని, బాహ్యమందు కాని సమాధి నందవలెను.

తా॥ బ్రహ్మానుభూతిశయము వలన దృశ్యానువిద్ధ, శబ్దానువిద్ధ స్వరూపమైన సవికల్ప సమాధి నపేక్షింపక,
వాయు ప్రసారములేని స్థలమందున్న చాంచల్యములేక తిన్నగ వెలుగు దీపము వలె అహంకార రహిత దేహ మనోబుద్ధి చిత్తములు స్థిరముగానున్న స్థితి నిర్వికల్ప సమాధి అగును.

---

**107.** బహ్వృచ ఉపనిషత్తు

తా॥ బ్రహ్మ స్వరూపిణియైన సంవిత్తు, భావాభావ సంబంధములైన షోడశ కళలులేనిది, జ్ఞాన స్వరూపిణి, సత్యజ్ఞానానంద ప్రవాహ స్వరూపిణి, శ్రీ లలితా మహా త్రిపురసుందరీ జాగ్రత్స్వప్న సుషుప్తులను మూడు పురములందు బాహ్యాంతరముల ప్రవేశించి తనంతదాను అద్వితీయమై ప్రకాశించుచున్నది.

తా॥ బ్రహ్మము అంతరములు లేక పరిపూర్ణమైనందున నఖండమైనది, శ్రేష్ఠమైనది, ప్రకృతికి నతీతమై నందున పరమని శ్రేష్ఠమని చెప్పబడుచున్నది.

తా॥ బ్రహ్మ, విష్ణు, మహేశ్వర, రుద్ర, సదాశివ రూపములను పరిత్యజించుట వలనను, అర్వరూప నాశము వలనను, జగత్తున కాధారమగు గొప్పదియగు సద్వస్తువు శేషించుచున్నది.

---

## 108. ముక్తిక ఉపనిషత్తు

తా॥ వాసనాబంధమే బంధము నిశ్చయమ్ము, వాసనలు క్షీణించుటయే మోక్షమ్ము అగును.

తా॥ సమస్త జగద్వికారములను ఉత్పత్తి లయక్రమమున కలిపి మిగిలినది జ్ఞాన మాత్రమును జ్ఞానానంద స్వరూపమునగు బ్రహ్మమును చింతింపుము.

తా॥ కర్మ చేయకపోవుట చేతను కర్మల చేతనైనను ప్రయోజనము లేదు.

తా॥ ఈ జీవన్ముక్తునకు మనస్సు వాసనలు లేనిది గావున సమాధాన జాప్యముల చేతను ప్రయోజనము లేదు.

108.6. బ్రహ్మాకారమనోవృత్తి ప్రవాహోహంకృతిం వినా
108.7. సంప్రజ్ఞాత సమాధిస్స్యా ద్ధ్యానాభ్యాస ప్రకర్షతః
108.8. ప్రశాంతవృత్తికం చిత్తం పరమానందదీపకం
108.9. అసంప్రజ్ఞాతనామాయం సమాధి ర్యోగినాం ప్రియః
108.10.ప్రారబ్ధక్షయవశాద్దేహత్రయభంగం ప్రాపోృపాధి
వినిర్ముక్త ఘటాకాశవత్పరిపూర్ణతా విదేహముక్తిః

**(మొత్తం 108 ఉపనిషత్తుల అవగతము, ఆచరణ, అభ్యాసము, అనుభూతి వలన విదేహముక్తి కలుగును.)**

---

తా॥ ధ్యానాభ్యాసాతిశయమున అహంకారములేని బ్రహ్మాకారముగ బరిణమించిన మనోవృత్తి ప్రవాహమే సంప్రజ్ఞాత సమాధియగును.

తా॥ వృత్తి శూన్యమైనదియు బ్రహ్మానందమునుద్దీపింపజేయునదియునగు చిత్తము అసంప్రజ్ఞాతమను పేరు గలది. ఈ యసంప్రజ్ఞాత సమాధి యోగులకు ప్రియమైనది.

తా॥ ఉపాధియైన ఘటము నశింప దాని నుండి విడువబడిన ఘటాకాశము వలె ప్రారబ్ధ నాశమున స్థూల, సూక్ష్మ, కారణ శరీరముల యొక్క భంగమును పొంది పరిపూర్ణత్వముతో విదేహముక్తి యగును.

---

## ఆత్మ తత్త్వము - భగవద్గీత (సాంఖ్యయోగము-శ్లో॥ 13 నుండి 30 వరకు)

1. దేహికి దేహంబున నెట్లు కల్గు
బాల్య యౌవ్వన ప్రౌఢ వృద్ధాప్య తనము
అట్లె దేహాంతర ప్రాప్తియును కల్గు
మరి వీరలుండరని ధీర శోకమేల

2. శీతోష్ణ సుఖదుఃఖముల రీతిన్
అనిత్యముల్ భార్యముల్ భారత
వచ్చుచు పోవుచు నవి యుండును
శబ్ద స్పర్శాది విషయ సంయోగముల్

3. ఇహ లోక విషయములు భాదించవెవ్వాని
సుఖ దుఃఖములందు నెవ్వాడు సమవర్తి
అతడు ముక్తికి యర్హుండు పురుషవర్య
పురుషులందు యుత్తమ పురుషుడగుచు

4. సత్యమైన దానికి లేమీలేదు
సత్యము గానిచో యునికి లేదు
సత్యాసత్యముల యంతరార్థంబు
తత్వదర్శులకు సరి గోచరంబు

5. ఇది యంత వ్యాపించి యుండునేది
యవినాశమది యని తెలిసి కొనుము
యట్టిదానికి నాశము చేయ గల్గు
వాడెవ్వడు లేడెవ్వడర్హుండు గాదు

6. అంతము పొందు దేహంబు నిశ్చయంబు
అనంతముగ నుండు దేహధారి నిశ్చయంబు
నిశ్చయంబుల గూర్చి దుఃఖంబు తగదు తగదు
దుఃఖంబును వీడి యుద్ధము చేయదగును

7. అది హంత యని యను కొనును యెవడు
అది హతము యని యను కొనును యెవడు
ఇద్దరు వారును తెలియువారు కారు
అది చంపదు మరి చంప బడదు

8. అది యెపుడును జన్మించదు మరణించ బోదు
మొదలు యుండక మరల యుండునట్టిదిని కాదు
అజము నిత్యము శాశ్వతము పురాణమ్ము
శరీరము చంపబడిన నది చంపబడదు

9. జనన మరణములు లేవటంచు
కన నిత్యము నిజమవ్యయంబంచు
దాని యర్థము సరిగ దెలియు వాడు
దేని జంపు మరి దా చంపునెట్లు

10. జీర్ణ వస్త్రముల విడిచి నరుడు
పరములు క్రొత్తవి గ్రహించు రీతి
జీర్ణ శరీరములను వదలి వేసి
వేరు దేహములు పొందు దేహి

11. దానిని శస్త్రములు ఛిందించలేవు
దాని నగ్నిశిఖలు మండి కాల్చలేవు
దాని జలము చేరియు తడుప లేదు
వీచి వాయువు గూడ యెండించ లేదు

12. ఛేదించ బడదు గాల్చబడదు
తడుప బడదు ఎండించ బడదు
సర్వగతమై స్థాణువై చేరి యుండు
అచలంబు యది అతి సనాతనంబు

13. వ్యక్తముగాదది చింతించ నలవి కాదు
వికారములు నది నెంతయు నొందబోదు
విశదీకరముగ వినుము తెలియు నీవు
దుఃఖంబు తగదు నర్హంబు గాదు గాదు

14. ఒక వేళ నీవు దానిని యట్లు గాక
నిత్య జాతంబు నిత్యమృతంబనుచు
నీ మనసులో నింతయు దలిచితేని
యప్పుడును దుఃఖంబు నర్హంబు గాదు

15. జన్మించువాడు మరణించు ధృవము
మృతించిన వానికి జన్మంబు ధృవము
అపుడు నీయపరిహార్యంబు గనుము
దుఃఖంబు జేయ నర్హంబు గాదు వినుము

16. అవ్యక్తములు భూతములు ఆది యందు
అవి వ్యక్తములు మధ్యన దేహ రూప మందు
అవ్యక్తములు దేహము నిధనమైన పిదప
అవసరము లేదు పరిదేవన అట్టివాని యందు

17. ఆశ్చర్యవదని కొండొకండు జూచుచుండు
ఆశ్చర్యవదని నింకొకడు చెప్పుచుండు
ఆశ్చర్యవదని వేరొకడు వినుచుండు
నిశ్చయంబుగ దానినెవడు దెలియకుండు

18. అది దేహి నిత్యమై అవధ్యమై
సర్వ దేహముల వెల్గుచుండు
సర్వభూతముల గురించి నీవు
ఇపుడు దుఃఖింప నర్హంబు గాదు

(శ్రీ మదాంధ్ర భగవద్గీత-పద్యములు 13 నుండి 30 వరకు-పేజీలు 23 నుండి 24 వరకు)

# మాండూక్యోపనిషత్

**నారాయణ**

ఓం

భద్రమ్ము కర్ణముల వినుచుండెదముగాక ఓ దివ్యులార!
భద్రమ్ము చక్షువుల చూచుచుండెదముగాక ఓ పూజ్యులార!
స్థిరమైన యంగముల మరియు తనువు వలన మేము
పూర్తి ఆయువును దేవహితమైన దాని చెందెదము గాక

బరోడా

8-3-1986



# అ ఉ మ ·

1. ఓమ్ యది యేది అక్షరము సర్వమదియ
అర్థానిగూర్చి ఉపవ్యాఖ్యాన మొకటి తెలియ
భూతము భవము భవిష్యము యన్ని గూడ
ఓమ్‌కారమే అంతయును ఎంచిచూడ
అవిగాక ఆ త్రికాలముల ఆవలవిగూడ
ఓమ్‌కారమే యెంతయును అరసిచూడ

2. **అ**ంత అది సర్వము బ్రహ్మము నిశ్చయమ్ము
**ఉ**ండి యెందును ఆత్మయది బ్రహ్మ నిశ్చయమ్ము
**మ**రి యట్టి యాత్మకు పాళ్ళు నాలుగు నిజము

3. బహిఃప్రజ్ఞ కలుగు జాగృత స్థానమున నుండు
సప్తాంగములు పందొమ్మిది ముఖములుండు
స్థూలభుక్కు ప్రథమ పాదము వైశ్వానరుండు

4. అంతః ప్రజ్ఞ కలుగు స్వప్న స్థానమున నుండు
సప్తాంగములు పందొమ్మిది ముఖములుండు
ప్రవిభక్త భుక్కు ద్వితీయ పాదము తైజసుండు

5. ఎందు సుప్తుడు స్వప్నములను చూడకుండు
అదియె సుషుప్తి కామముల కాంక్షించకుండు
ఏకీభూత ప్రజ్ఞాన ఘనము అగుచునుండు
ఆనందము ఉండు సుషుప్త స్థానమున నుండు
ఆనంద భుక్కు ప్రజ్ఞ తృతీయ చేతోముఖుండు

6. ఇది సర్వేశ్వరంబు ఇది సర్వజ్ఞంబు
ఇది అంతర్యామి ఇది సర్వ మూలంబు
ఇది సర్వభూత ప్రభవాప్యాయ స్థానంబు

7. **అ**ంతఃప్రజ్ఞ గాదది బహిఃప్రజ్ఞ గాదు
**ఉ**భయముల ప్రజ్ఞయది దాను గాదు
**మ**రి ప్రజ్ఞాన ఘనమది యంత గాదు
గాదు ప్రజ్ఞ మరి యప్రజ్ఞ గూడ గాదు

అది చూడబడదు చింతించబడదు
అద్దాని గూర్చి చెప్ప అంత యలవిగాదు
అది పూర్తిగ యంత దా తెలియబడదు
అలక్షణమ్మది వ్యవహరించబడదు

**దాను ఏకాత్మ ప్రత్యయసారమ్ము**
**మరియు ప్రపంచోపశమమ్ము**
**శాంతము శివము యద్వైతమ్ము**
**చతుర్థమని మాన్య మాత్మజ్ఞేయమ్ము**

8. **అ**ట్టి ఆత్మయె అక్షరము ఓమ్‌కారమనగబడియె
**ఉ**ండు అక్షరమునకు పాళ్లుగ మాత్రలవియె
**మ**రి మాత్రలపాళ్లు **అ**కారము **ఉ**కారము **మ**కారమివియె

9. **అ**తడు జాగృతస్థానుండు వైశ్వానరుండు
**అ**కారమ్ము ప్రథమ మాత్రయై యుండు
**ఆ**ప్తి ఆదిమత్వమ్ము వలన నతడు
**అ**ట్లు దానిని దాను తెలియు నెవడు
**అ**తడు సర్వకామముల పొందుచుండు
**అ**న్నింట దాను ఆది యగుచునుండు

10. **ఉ**ండి స్వప్న స్థానమున తైజసుండు
**ఉ**కారమ్ము ద్వితీయ మాత్రయై యుండు
**ఉ**త్కర్ష ఉభయత్వమ్ము వల్ల నతడు
**ఉ**న్నదాని యిట్లు దా తెలియు నెవడు
**ఉ**త్కర్ష జ్ఞాన సంతతిని చేయుచుండు
**ఉ**త్తముల బ్రహ్మవిదుల పొందుచుండు

11. **మ**రి సుషుప్త స్థానుడు ప్రజ్ఞ యతడు
**మ**కారమ్ము తృతీయ మాత్రయై యుండు
**మి**తి మరియు ముగింపు వల్ల నతడు
**మ**రి దీనిని ఇట్లు దా తెలియు నెవడు
**మా**నంబు దీనియంతను చేయుచుండు
**ము**గియు చోటు కామముల కగుచునుండు

12. మాత్ర లేనిది యది చతుర్థ మగుచునుండు
అవ్యవహార్యంబు ప్రపంచోపశమమ్మై యుండు
శివము అద్వైతమై యది దాను నుండు
ఓమ్‌కారమే యట్లు యాత్మ యగుచునుండు
దీనిని ఇట్లు దాను తెలియుచుండు నెవడు
ఆత్మ ద్వార ఆత్మలో సంవేశించుచుండు

ఇది మాండూక్యోపనిషత్
సమాప్తము
ఓం తత్‌సత్

## బ్రహ్మ స్వరూపము

**(763) 17.1.** సర్వంహ్యేతద్బ్రహ్మ
**(మాండూక్య-2)**

**తా.** ఈ జగమంతయు బ్రహ్మము నిశ్చయము.

**(764) 17.2. అయమాత్మా బ్రహ్మ**
**(మాండూక్య-2)**

**తా.** ఈ ప్రత్యగాత్మ బ్రహ్మమే.

***(603) 12.2.*** ***నాంతః ప్రజ్ఞం నబహిః ప్రజ్ఞం నోభయతః ప్రజ్ఞం నప్రజ్ఞానఘనం నప్రజ్ఞం నాప్రజ్ఞాం అదృశ్య మవ్యవహార్య మగ్రాహ్య మలక్షణ మచింత్య మవ్యపదేశ్య మైకాత్మ ప్రత్యయసారం ప్రపంచోపశమం శాంతం శివమద్వైతం చతుర్థం మన్యన్తే స ఆత్మ స విజ్ఞేయః***
**(మాండూక్య-7)**

**తా.** అంతః ప్రజ్ఞ కాని వానిని, బహిః ప్రజ్ఞకాని వానిని అంతర్బాహ్యము లందుండు నుభయ ప్రజ్ఞ కాని వానిని ప్రజ్ఞాన ఘనము కాని వానిని వ్యవహరించదగనివానిని, గ్రహించదగని వానిని, లక్షణముకాని వానిని చింత్యముగాని వానిని, నిర్దేశించశక్యము గాని వానిని, ఏకాత్మ జ్ఞాన సారుని ద్వైత ప్రపంచమును శమింపజేయువానిని శాంత స్వరూపుని మంగళస్వరూపుని ద్వైతముగాని వానిని జాగ్రత్స్వప్న సుషుప్తులకు విలక్షణమైన వానిని తలచుచున్నారో ఆ తురీయుడు (చతుర్థుడు) ఆత్మ ఆ యాత్మ తెలిసికొనదగినవాడు.

# మహావాక్య రత్న ప్రభావళి

## 6. జీవబ్రహ్మైక్యవాక్య ప్రకరణము

**(206) 6.1.** సయశ్చాయం పురుషే

**(207) 6.2.** యశ్చాసావాదిత్యేతే

**(208) 6.3.** స ఏకః

**(కృ.య; 7-తైత్తిరీయ-ఆనందవల్లి)**

**టీ.** పురుషే-**పురుషునియందు;** సోఽయం-**ఉన్నవాడు;** యశ్చ-**ఎవడో;** ఆదిత్యే-**సూర్యుని యందున్నవాడు;** యశ్చ-**ఎవడో;** సః-**వాడు;** ఏకః-**ఒకడే.**

**తా॥** పురుషునియందు నీవారశూకమువలె నగ్ని శిఖగా నుండు పరమాత్మయే సూర్యమండలమున తేజోరాశిగనున్నది. ఉపాధినిబట్టి వేఱువేఱు రూపములుగానున్నను, నొక్కటియేగాని భిన్నములు కావు.

**(209) 6.4.** సత్య మాత్మా బ్రహ్మైవ బ్రహ్మాత్మైవాత్ర నవిచికిత్స్యం

**(అధర్వణ; నృసింహోత్తరతాపిని-91 ఖ)**

**టీ.** ఆత్మా-**ప్రత్యగాత్మ స్వరూపము;** బ్రహ్మైవ-**బ్రహ్మమే;** సత్యం-**నిక్కము;** బ్రహ్మ-**బ్రహ్మము.** ఆత్మైవ-**ప్రత్యగాత్మయే;** అత్ర-**ఇక్కడ;** నవిచికిత్స్యం-**సందేహింపగూడదు.**

**తా॥** ఘటాకాశ మహాకాశములవలె ప్రత్యగాత్మయును, బ్రహ్మము నొక్కటియే గాని వేఱుగావు. సందేహింపబనిలేదు.

**(210) 6.5.** త్వం బ్రహ్మాసి

**(అధర్వణ; 52-మహానారాయణ-అ 6)**

**టీ.** త్వం-**నీవు;** బ్రహ్మ-**బ్రహ్మము;** అసి-**అగుచున్నావు.**

**తా॥** స్పష్టము.

**(211) 6.6.** అహం బ్రహ్మాస్మి

**(శు.య; 10-బృహదారణ్యక-అ 3; అధర్వణ; 52-మహానారాయణ-అ 6)**

**టీ.** అహం-**నేను;** బ్రహ్మ-**బ్రహ్మము;** అస్మి-**అగుచున్నాను.**

**తా॥** స్పష్టము

**(212) 6.7.** ఆవయో రంతరం న విద్యతే త్వమేవాహ మహమేవ త్వం

**(అధర్వణ; 52-మహానారాయణ-అ 6)**

టీ. ఆవయోః-**మన యిద్దరికిని;** అంతరం-**భేదము;** నవిద్యతే-**లేదు;** త్వమేవ-**నీవే;** అహం-**నేను;** అహమేవ-**నేనే;** త్వం-**నీవు.**

తా॥ ఉపాధిభేదములచేతను నేను నీవువాడను భేదములాత్మకు గలుగుచున్నవి. ఉపాధులు విడిచిన నంతయును బ్రహ్మమే.

**(213) 6.8. గతాః కలాః పంచదశ ప్రతిష్ఠా దేవాశ్చ సర్వే ప్రతిదేవతాసు**

**(214) 6.9. కర్మాణి విజ్ఞానమయశ్చ ఆత్మా పరే వ్యయే సర్వ ఏకీభవన్తి**

**(అథర్వ; 5-ముండక-ముం 3-ఖం 1)**

టీ. పంచదశకలాః-**పదునేనుకళలును;** గతాః-**పోయినవి;** ప్రతిష్ఠాః-**కళలకధిష్ఠానమైన స్వరూపము గల;** దేవాశ్చ-**దేవతలును;** సర్వే-**అందఱును;** ప్రతి దేవతాసు-**ప్రతిదేవతలందును;** గతాః-**పొందినవారైరి;** కర్మాణి-కర్మములును; విజ్ఞానమయశ్చ-జీవుడును; ఆత్మ-**ఆత్మయును;** సర్వే-**అందఱును;** అవ్యయే-**నాశములేని;** పరే-**పరమాత్మయందు;** ఏకీభవన్తి-**ఐక్యమగు చున్నారు.**

తా॥ జ్ఞానేంద్రియములును కర్మేంద్రియములును పంచప్రాణములు అనునవి పదునేను కళలు (అంతరింద్రియములు అను అంతఃకరణ చతుష్టయము కలిసినివి పదునారు కళలు.) బ్రహ్మవేత్తయైన పురుషునకీ కళలునశించును; దేహమందలి యింద్రియాధిష్ఠాన దేవతలా దేవతలందు గలియుదురు. శ్రోత్రమునకు దిక్కు అధిదేవత; ఆ దిక్కులందు కలియును. నేత్రేంద్రియాధి దేవతయైన సూర్యుడు సూర్యునియందు గలియును. ఇట్లే అన్నియు నూహింపవలయును. కర్మములు జీవుడు సర్వమును పరమాత్మయందైక్యమగును.

***(215) 6.10. యేనేక్షతే శృణోతీదం జిఘ్రతి వ్యాకరోతిచ**

**(216) 6.11. స్వాద్వస్వాదూ విజానాతి తత్ప్రజ్ఞాన ముదీరితం**

**(కృ.య; 35-శుక రహస్య)**

టీ. ప్రజ్ఞానం బ్రహ్మయను మహావాక్యమునందలి ప్రజ్ఞానమను శబ్దమునకు ఈ వాక్యముచే నర్థము చెప్పబడుచున్నది. ఇది ఋగ్వేదమందలి ఐతరేయోపనిషత్తులో చివరనున్నది. యేన-**నేత్రేంద్రియముల ద్వారా వ్యాపించిన యంతఃకరణవృత్తులతో గూడిన యే చైతన్యము చేత;** ఈక్షతే-**రూపమును చూచుచున్నాడో;** ఇదం-ఈ **శబ్దమును శృణోతి-**శ్రవణేంద్రియము ద్వారా **వ్యాపించిన యంతఃకరణ వృత్తులతో గూడిన యే చైతన్యముచేత వినుచున్నాడో;** జిఘ్రతి-వాసన **చూచుచున్నాడో;** స్వాద్వస్వాదూ-**మధురరసమును మధురేతరరసమును (రుచిని అరుచిని);** విజానాతి-**ఎఱుగుచున్నాడో;** వ్యాకరోతిచ-**వాగింద్రియముచే వ్యవహరించుచున్నాడో;** తత్-**ఆ చైతన్యము;** ప్రజ్ఞానం-**ప్రజ్ఞానమని;** ఉదీరితం-**చెప్పబడు చున్నది.**

***(వాక్యములు (215) 6.10 నుండి వాక్యములు (230) 6.25 వరకు గల వాక్యములు 4 మహామహా వాక్యముల గురించి తెలుపుచున్నది. దీని గురించి మహావాక్య చతుష్ఠము పేజీ (233) కూడా చూడగలరు.)**

**తా॥** సంవిద్రూపమైన చైతన్యమే యంతఃకరణ వృత్తులతోగూడి బాహ్యేంద్రియములద్వారా వ్యాపించి యాయావిషయముల దెలిసికొనుచున్నది. ఆ తెలివియే ప్రజ్ఞానమనబడును.

**(217) 6.12. చతుర్ముఖేంద్ర దేవేషు మనుష్యాశ్వ గవాదిషు**
**(218) 6.13. చైతన్యమేకం బ్రహ్మాతః ప్రజ్ఞానం బ్రహ్మమయ్యపి**
**(కృ.య; 35–శుక రహస్య)**

**టీ.** చతుర్ముఖేంద్రదేవేషు–**చతుర్ముఖేంద్రాది దేవతలందును;** మనుష్యాశ్వగవాదిషు–**మనుష్యులందును; గోహయాది సర్వజంతువులందును నున్న;** చైతన్యం–**చైతన్యము;** ఏకం–**ఒక్కటి;** బ్రహ్మ–**అదియే బ్రహ్మము;** అతః–**ఆకారణమున;** మయ్యపి–**నాయందును గల;** ప్రజ్ఞానం–**ప్రజ్ఞానము;** బ్రహ్మ–**బ్రహ్మమగును.**

**తా॥** సమస్త భూతములందున్న యాచైతన్యమే బ్రహ్మము. ఆ కారణమున ప్రజ్ఞానమని చెప్పబడును. నాయందున్న చైతన్యము బ్రహ్మమే యగును. కాని వేఱు గాదు.

**(219) 6.14. పరిపూర్ణః పరాత్మాస్మిన్ దేహే విద్యాధికారిణి**
**(220) 6.15. బుద్ధే స్సాక్షితయా స్థిత్వా స్ఫుర నహ మితీర్యతే**
**(కృ.య; 35–శుక రహస్య)**

**టీ.** 'అహం బ్రహ్మాస్మి' యను మహావాక్యమందలి 'అహం' శబ్దమున కర్థము చెప్పబడుచున్నది. ఈ మహావాక్యము శుక్ల యజుర్వేదమందలి బృహదారణ్యకమున నున్నది. పరిపూర్ణః–**అంతటను నిండియున్న;** పరాత్మా–**పరబ్రహ్మము;** విద్యాధికారిణి–**జ్ఞాన సంపాదనమునకు దగిన;** అస్మిన్దేహే–**ఈ దేహమందు;** బుద్ధే–**ఈదేహమందు;** బుద్ధేః–**బుద్ధికి;** సాక్షితయా–**సాక్షిభావముచేత;** స్థిత్వా–**ఉండి;** స్ఫురన్–**ప్రకాశించుచు;** అహమితి–**నేనని;** ఈర్యతే–**చెప్పబడుచున్నది.**

**తా॥** అంతటను నిండియున్న బ్రహ్మమే యీ దేహమందు బుద్ధి వృత్తులకు సాక్షియై వాని నెఱుగుచు, బ్రకాశించుచుండి, నేనను పదముచే చెప్పబడుచున్నది. నేననగా నాబ్రహ్మమే కాని దేహాదులు కావని యెఱుగవలయును.

**(221) 6.16. స్వతఃపూర్ణః పరాత్మాత్ర బ్రహ్మశబ్దేన వర్ణితః**
**(222) 6.17. అస్మీత్యైక పరామర్శ స్తేన బ్రహ్మ భవామ్యహం**
**(కృ.య; 35–శుక రహస్య)**

**టీ.** 'అహం బ్రహ్మాస్మి' యను మహావాక్యమందలి బ్రహ్మశబ్దమునకును, అస్మి యను శబ్దమునకును ఈ మహావాక్యముచే నర్థము చెప్పబడుచున్నది స్వతః–**స్వాభావికముగ** పూర్ణః–**అంతటను నిండియున్న;** పరాత్మా–**పరబ్రహ్మము;** అత్ర–**ఈ వాక్యమందు;**

బ్రహ్మశబ్దేన-**'బ్రహ్మ'యను పదముచే;** వర్ణితః-**చెప్పబడెను;** అస్మీతి-'అగుచున్నా అను పదము; ఐక్యపరామర్శః-**ఏకత్వము దెలుపునదియగును;** తేన-**ఆహేతువుచే;** అహం-**నేను;** బ్రహ్మ-**బ్రహ్మము;** భవామి-**అగుచున్నాను.**

**తా.** ఒక దేహమందుండుటచే నా బ్రహ్మము నేనని చెప్పబడుచున్నది. బ్రహ్మమనగా స్వాభావికముగ సర్వపరిపూర్ణమైనది. ఆ హేతువుచే నేనే బ్రహ్మము.

**(223) 6.18. ఏకమే వాద్వితీయం సన్నామరూప వివర్జితం**

**(224) 6.19. సృష్టేఃపురాధునాప్యస్య తాదృక్త్వం తదితీర్యతే**

**(కృ.య; 35-శుక రహస్య)**

**టీ.** 'తత్త్వమసి' యను మహావాక్యమందలి 'తత్' అను పదమున కర్థము చెప్పబడుచున్నది. ఈ మహావాక్యము సామవేదమందలి ఛాందోగ్యమందున్నది. సృష్టే-**సృష్టికి;** పురా-**పూర్వమందు;** నామరూప వివర్జితం-**నామరూపము లేనిదియు;** ఏకమేవ-**ఒక్కటియే యైనదియు;** అద్వితీయం-**తనకంటెను రెండవది లేనిదియునగు;** సత్-**ఏసద్వస్తువుకలదో;** అస్య-**ఈ సద్వస్తువునకు;** అధునాపి -**ఇప్పుడును (సృష్టియైన తరువాత);** తాదృక్త్వం-**అట్టి ధర్మమును;** తదితి-'తత్' అను పదముచే; ఈర్యతే-**చెప్పబడుచున్నది.**

**తా॥** నామరూపములు సజాతీయ విజాతీయ స్వగత భేదములులేని యేసద్వస్తువు సృష్టికి ముందున్నదో, యా సద్వస్తువే నామరూపములును, భేదత్రయముగలిగిన సృష్టియైన తరువాత గూడ 'తత్' అను పదముచే చెప్పబడుచున్నది.

**(225) 6.20. శ్రోతు ర్దేహేంద్రియాతీతం వస్త్వత్ర త్వంపదేరితం**

**(226) 6.21. ఏకతాగ్రాహ్యతేసీతి తదైక్య మనుభూయతాం**

**(కృ.య; 35-శుక రహస్య)**

**టీ.** 'తత్త్వమసి'యను మహావాక్యమందలి 'త్వం' పదమునకును 'అసి' యను పదమునకును అర్థము చెప్పబడుచున్నది. శ్రోతుః-**వినువానియొక్క (ముముక్షువైన శిష్యుని యొక్క);** దేహేంద్రియాతీతం- **దేహేంద్రియముల కతీతమైనవానికి సాక్షిగా నుండు చైతన్యమను;** వస్తు-**వస్తువు;** త్వంపద-**త్వం అనుపదముచే;** ఈరితం-**చెప్పబడుచున్నది;** ఏకతా-**ఐక్యము;** అత్ర-**ఈ వాక్యమందు;** అసీతి-**'అసి'యను పదముచే;** గ్రాహ్యతే-**గ్రహింపబడుచున్నది;** తదైక్యం-**ఆయైక్యము;** అను భూయతాం-**అనుభవింపబడుగాక.**

**తా॥** సృష్టికి పూర్వమందున్న సద్వస్తువే తనయందు గల్పింబడిన యుపాధులందు బ్రవేశించి (త్వం) అను పదముచే జెప్పబడుచున్నది. భాగలక్షణచే నుపాధుల బరిత్యజింపగా బ్రహ్మమొక్కటియే గావున (తత్త్వమసి)యని చెప్పబడెను. ఇది యుపదేశ వాక్యము.

**(227) 6.22. స్వప్రకాశం పరోక్షత్వ మయ మిత్యుక్తితో మతం**
**(228) 6.23. అహంకారాది దేహాన్తా త్ప్రత్యగాత్మేతి గీయతే**
**(కృ.య; 35–శుక రహస్య)**

**టీ.** 'అయమాత్మాబ్రహ్మ' యను మహావాక్యమందలి 'అయమాత్మా' యను పదముల కర్థము చెప్పబడుచున్నది. ఈ మహావాక్యమథర్వణ వేదమందలి మాండూక్యముననున్నది. అయమితి–**'అయం' అను;** ఉక్తితః–**మాట వలన;** స్వప్రకాశపరోక్షత్వం–**స్వప్రకాశమును, ప్రత్యక్షమును;** మతం–**అంగీకరింపబడును;** అహంకారాదిదేహాన్తాత్–**అహంకారమాదియును దేహమంతముగా గల ప్రపంచములో నుండుట వలన;** ఆత్మేతి–**'ప్రత్యగాత్మ'యని,** గీయతే–**చెప్పబడుచున్నది.**

**తా॥** బ్రహ్మమే యహంకారాది దేహాన్తమైన ప్రపంచములో నుండుటచే 'ప్రత్యగాత్మ'యనియు 'నాత్మ'యనియు చెప్పబడును. 'అయ'మను విశేషణము స్వప్రకాశమును, ప్రత్యక్షత్వమును తెలియజేయుచున్నది. మనకెదుట స్పష్టముగ గనపడు వస్తువు నీ వస్తువని చెప్పుదుము గాక.

**(229) 6.24. దృశ్యమానస్య సర్వస్య జగత స్తత్త్వ మీర్యతే**
**(230) 6.25. బ్రహ్మశబ్దేన తద్బ్రహ్మ స్వప్రకాశాత్మరూపకం**
**(కృ.య; 35–శుక రహస్య)**

